3 . 02. 2026
VELTHURU TELUGU DAILY
# వెలుతురు
మంగళవారం | రంగారెడ్డి , నల్లగొండ
సంపుటి :07 సంచిక : 239 , పేజీలు : 12 వెల:రూ.5/-
SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH
తెలుగు దిన పత్రిక
www.velthuru.com
velthuru Newspaper

## మేడారం జాతర విజయవంతం

- ఊహించిన దానికన్నా పెరిగిన భక్తుల రాక
- మంత్రి సీతక్క వెల్లడి



ములుగు,ఫిబ్రవరి2 వెలుతురు :

మేడారం సమక్క - సారక్క అమ్మవార్ల మహాజాతర విజయవంతం అయిందని తెలంగాణ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ(సీతక్క) పేర్కొన్నారు. జాతరకు అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ.. భక్తులకు చిన్న చిన్న అసౌకర్యాలు కలిగినందుకు చింతిస్తున్నామన్నారు. వీవీఐపీల తాకిడి వల్లే ట్రాఫిక్ జామ్ అయిందని చెప్పుకొచ్చారు. సమ్మక్క - సారలమ్మ అమ్మవార్లతో తమకు భావోద్వేగ బంధం ఉందని మంత్రి సీతక్క ప్రస్తావించారు.

### అడ్డంగా సంపాదించి..అధికార దుర్వినియోగం చేసి
# వేలకోట్లు కూడాబెడితే ప్రశ్నించవద్దా




- బిఆర్ఎస్ నేతల తీరుపై మండిపడ్డ సిఎం రేవంత్
- రావినారాయణరెడ్డి లాంటి నేతలు అరుదని కితాబు






హైదరాబాద్,ఫిబ్రవరి2 వెలుతురు:

తెలంగాణలో పదవులన్నీ కేసీఆర్ కుటుంబం అనుభవించి, అక్రమంగా సంపాదించిందని సిఎం రేంవత్ రెడ్డి అన్నారు. వందల ఎకరాల ఫామ్‌హౌస్‌లు, వేల కోట్ల వ్యాపారాలు మీకెలా వచ్చాయి..? బీఆర్ఎస్ నేతలు చేయాల్సి న తప్పులన్నీ చేశారు. నేరాలు చేస్తాం.. ప్రశ్నించవద్దని మీరెలా అంటారు? అక్రమ మార్గాలు ఎంచుకున్నప్పుడు ప్రజాస్వామ్యబద్ధంగా విచారణ తప్పదని సీఎం స్పష్టం చేశారు. రావినారాయణ రెడ్డి స్మారక కార్యక్రమంలో సిఎం మాట్లాడారు. రావి నారాయణరెడ్డి స్ఫూర్తితో తాము పనిచేస్తున్నామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.
అమరవీరుల స్మారక ట్రస్టు ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రావి నారాయణరెడ్డి పురస్కారాన్ని జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి సీఎం ప్రదానం చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. నిజాం పాలకులకు వ్యతిరేకంగా రావి నారాయణరెడ్డి పోరాటం చేశారు.



# రెండేళ్లలోనే మార్పుచూపించి ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకున్నాం


- సంక్షేమానికి కేరాఫ్ కాంగ్రెస్ పాలన
- సంక్షోభంలో రాష్ట్రాన్ని రెండేళ్లలో సంక్షేమ రాష్ట్రంగా తీర్చిదిద్దాం
- అభివృద్ధి సంక్షేమ కార్యాక్రమాలను వేగవంతంగా ప్రజల్లోకి చేర్చండి
- ఆధునీకరించిన ఐ&పిఆర్ వెబ్‌సైట్‌ను మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 02:

ఏ మార్పు కావాలని తెలంగాణ ప్రజలు ప్రజాప్రభుత్వంపై విశ్వాసం ఉంచారో రెండేళ్లలోనే ఆ మార్పు స్పష్టంగా చూపించి ప్రజల విశ్వాసాన్ని నమ్మకాన్ని నిలబెట్టుకున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. తమ ప్రభుత్వం అధికారం చేపట్టేనాటికి అన్ని రంగాలలోనూ మరీ ముఖ్యంగా ఆర్థికరంగంలో పెను సంక్షోభమని ఈ పరిస్థితుల్లో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి నాయకత్వంలో ఒక్కోమెట్టు పేర్చుకుంటూ సంక్షోభం నుంచి గట్టెక్కుతూ అభివృద్ధి, సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వం తీసుకుంటున్న ప్రతి నిర్ణయం ప్రజల జీవితాలలో స్పష్టమైన మార్పునకు నాంది పలుకుతున్నాయని అన్నారు. వ్యవసాయం, విద్య, వైద్యం, గృహ నిర్మాణం, సన్నబియ్యం, రేషన్ కార్డులు, ఉపాధి కల్పన వరకు అన్ని రంగాల్లో ప్రభుత్వం చేపట్టిన సంస్కరణలు తెలంగాణను దేశానికి ఆదర్శంగా

## సిట్ చీఫ్ సజ్జన్నార్ వ్యాఖ్యలు సరికాదు

- చట్టవిరుద్ధ ఫోన్ ట్యాపింగ్ అని ఎలా ప్రకటిస్తారు
- ఇది పోలీస్ మాన్యువల్‌కు వ్యతిరేకం అని తెలియదా
- కెసిఆర్ విచారణ తరవాత ప్రకటనపై హరీష్ రావు అభ్యంతరం



హైదరాబాద్,ఫిబ్రవరి2 వెలుతురు:

చట్టవిరుద్ధ ఫోన్ ట్యాపింగ్ కేసులో కెసిఆర్ విచారణ ముగిసిందని నగర పోలీస్ కమిషనర్, సిట్ ఇన్‌ఛార్జ్ సజ్జనార్ చేసిన ప్రకటనపై మాజీ మంత్రి హరీశ్‌రావు సీరియస్

## ఫోన్ ట్యాపింగ్ దుశ్చర్యలు బయటపడాల్సిందే

- దోషులు ఎవరో తేల్చాల్సి ఉంది
- ఎవరిపైనా కక్షసాధింపు చర్యలు లేవు
- మంత్రి శ్రీధర్ బాబు స్పష్టీకరణ



హైదరాబాద్,ఫిబ్రవరి2 వెలుతురు:

ఫోన్ ట్యాపింగ్ కేసుపై తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు సోమవారం హైదరాబాద్‌లో మీడియాతో ఆయన మాట్లాడుతూ.. చట్టం తన పని తాను చేస్తుందని స్పష్టం చేశారు. భార్యాభర్తల

# మున్సిపల్ ఎన్నికలు అయిపోగానే ఇంటి పన్ను పెంపుకు కాంగ్రెస్ ప్లాన్

- 6 గ్యారంటీలను అమలు చేయని కాంగ్రెస్ కు ఎందుకు ఓటేయాలి?
- రెండేళ్లలో మున్సిపాలిటీలు, కరీంనగర్ కార్పొరేషన్ కు నయాపైసా ఇయ్యలే
- బీఆర్ఎస్ కు ఓటేస్తే డ్రైనేజీలో పడ్డట్లే
- కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో లేని బీఆర్ఎస్ పైసలు ఎక్కడి నుండి తెస్తుంది
- పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అవినీతి, కబ్జాలతో దోచుకుతిన్నరు
- పొరపాటున బీఆర్ఎస్ గెలిస్తే... కమీషన్ల కోసం కేంద్ర నిధులను దారి మళ్లిస్తుంది
- కరీంనగర్ లో జరిగిన అభివృద్ధి అంతా కేంద్ర నిధులతోనే
- నేను పైసలు తీసుకొస్తే... బీఆర్ఎస్ నేతలు సిగ్గు లేకుండా కొబ్బరికాయ కొట్టి మావేనని చెప్పుకున్నారు
- కరీంనగర్ కార్పొరేషన్ మేయర్ పీఠాన్ని బీజేపీకి అప్పగిస్తే మరిన్ని నిధులు తెచ్చే బాధ్యత నాది
- కరీంనగర్ కోసం నేను తెచ్చిన నిధుల వివరాలివిగో....
- గంగుల....మూట ముల్లె సర్దుకుని కరీంనగర్ వదిలి వెళ్లిపో...
- కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ హాట్ కామెంట్స్...



కరీంనగర్ వెలుతురు ఫిబ్రవరి 02:

మున్సిపల్ ఎన్నికలు అయిపోయిన వెంటనే ఇంటి పన్ను పెంచి ప్రజల నడ్డి విరిచేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమైందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చెప్పారు. ఈ మేరకు ప్రతిపాదనలు కూడా సిద్ధమైందని అన్నారు. 6 గ్యారంటీలతోపాటు మేనిఫెస్టో పేరుతో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయని కాంగ్రెస్ కు ఎందుకు ఓటేయాలని ప్రశ్నించారు. రెండేళ్లలో మున్సిపాలిటీలు, కరీంనగర్ కార్పొరేషన్ కు నయాపైసా ఇయ్యకుండా ఏ ముఖం పెట్టుకుని ఓట్లు అడగడానికి వస్తున్నారని ప్రశ్నించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అవినీతి, అరాచకాలు, కబ్జాలతో ప్రజలను అరిగోస పెట్టిన బీఆర్ఎస్ నేతలకు ఎందుకు ఓటేయాలని నిలదీశారు. అటు కేంద్రంలో, ఇటు రాష్ట్రంలో అధికారంలో లేని బీఆర్ఎస్ పార్టీ కరీంనగర్ కార్పొరేషన్ అభివృద్ధి కోసం నిధులు ఎక్కడి నుండి తెస్తుందని ప్రశ్నించారు. పొరపాటున బీఆర్ఎస్ కు ఓటేస్తే డ్రైనేజీలో పడ్డట్లేనని చెప్పారు. పొరపాటున బీఆర్ఎస్ గెలిస్తే... కమీషన్ల కోసం కేంద్ర నిధులను దారి మళ్లిస్తుందని అన్నారు. కరీంనగర్ లో జరిగిన అభివృద్ధి అంతా కేంద్ర నిధులతోనే స్పష్టం చేశారు. తాను కేంద్రం నుండి నిధులు తీసుకొస్తే. బీఆర్ఎస్ నేతలు సిగ్గు లేకుండా కొబ్బరికాయ కొట్టి ఆ నిధులు తామే తెచ్చామని చెప్పుకుంటున్నారని విమర్శించారు. కరీంనగర్ కార్పొరేషన్ మేయర్ పీఠాన్ని బీజేపీకి అప్పగిస్తే మరిన్ని నిధులు తెచ్చి కరీంనగర్ ను అన్ని విధాలా అభివృద్ధి చేసే బాధ్యత తాను తీసుకుంటానని హామీ ఇచ్చారు. కరీంనగర్ కు బండి సంజయ్ నయాపైసా తీసుకువచ్చినట్లు రుజువు చేస్తే ...

కరీంనగర్ వదిలి వెళ్లిపోతానన్న మాజీ మంత్రి గంగుల కమలాకర్ చేసిన వ్యాఖ్యలను ధీటైన రీతిలో తిప్పికొట్టారు. "ఇదిగో బుక్ లెట్. కరీంనగర్ కోసం నేను తెచ్చిన నిధుల వివరాలన్ని

# గ్యారెంటీల పేరుతో ఓట్లు దండుకున్న కాంగ్రెస్

- బూటకపు హామీలు - మోసపూరిత వాగ్దానాలు
- ఛార్జ్‌షీట్ విడుదల చేసిన బిజెపి చీఫ్ రామచంద్రరావు



హైదరాబాద్,ఫిబ్రవరి2 వెలుతురు:

గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ ఓట్లు దండుకున్నదే కానీ ప్రజలకు చేసిందేమీ లేదని తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు విమర్శించారు. ఈ మేరకు రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై రాంచందర్ రావు నిప్పులు చెరిగారు. సోమవారం హైదరాబాద్‌లోని హోటల్ పీపుల్స్ ప్లాజాలో 'బూటకపు హామీలు - మోసపూరిత వాగ్దానాలు' అంటూ కాంగ్రెస్ అరాచక,

## కులం కాదు.. గుణం చూసి ఓటేయండి

- మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్నాం
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత



హైదరాబాద్,ఫిబ్రవరి2 వెలుతురు:

మున్సిపల్ ఎన్నికల్లో కులం కాదని.. గుణం చూసి ఓటేయాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పిలుపునిచ్చారు. పైసలు కాదని.. పని చేసేవారికి ఓటు వేయాలని సూచించారు. మంచి అభ్యర్థులు ఏ పార్టీ నుంచి పోటీ చేసినా

### రాష్ట్రంలో హింసను ప్రేరేపించటానికి
# వైకాపా కుట్రలు

- అలజడి సృష్టించేందుకే ఆ పార్టీ నేతలు బూతులు
- ఆ పార్టీ ట్రాప్‌లో పడితే వారికీ.. మనకీ తేడా ఉండదు
- లడ్డూ కల్తీ వ్యవహారంలో వైకాపా అడ్డంగా దొరికిపోయింది
- అందుకే ఫ్రస్టేషన్‌లో నానా యాగీ చేసే ప్రయత్నాలు
- వైకాపా కుట్రలతో టిడిపి నేతలు జాగ్రత్తగా ఉండాల్సిందే
- పార్టీ నేతలతో చంద్రబాబు టెలికాన్ఫరెన్స్

అమరావతి,ఫిబ్రవరి2 వెలుతురు:

రాష్ట్రంలో హింసను ప్రేరేపించటానికి వైకాపా కుట్రలు పన్నుతోందని తెదేపా అధినేత, సీఎం చంద్రబాబు అన్నారు. అధికారం కోల్పోయామనే అసహనంతోనే రెచ్చగొట్టే చర్యలకు పాల్పడుతోందని.. అలజడి సృష్టించేందుకే ఆ పార్టీ నేతలు బూతులు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రులు, పార్టీ సీనియర్ నేతలతో సీఎం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. హింస, విధ్వంసం, అవినీతి పునాదులపై



వైకాపా పుట్టింది. ఆ పార్టీ ట్రాప్‌లో పడితే వారికీ.. మనకీ తేడా ఉండదని చంద్రబాబు అన్నారు. తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంలో వైకాపా అడ్డంగా దొరికిపోయింది. రాష్ట్ర ప్రజలంతా ఆ పార్టీని ఛీదరించుకుంటున్నారు. చేసిన

# తిరుమల లడ్డూపై ఎందుకు మాట్లాడరు

- వైకాపా ట్రాప్‌లో పడకండి , • పార్టీ శ్రేణులకు జనసేనాని హితవు

మంగళగిరి,ఫిబ్రవరి 2( వెలుతురు):

జనసేన పార్టీ జనరల్ బాడీ సమావేశం వేదికగా పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పార్టీ నేతలపై అసహనం వ్యక్తం చేశారు. ముఖ్యంగా తిరుమల లడ్డూ వ్యవహారం గురించి వైసీపీ చేస్తున్న విమర్శల ధాటిని తిప్పికొట్టడంలో నేతలు విఫలమవుతున్నారని ఆయన అన్నారు. మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ కీలక సమావేశంలో పవన్ కళ్యాణ్.. పార్టీ ఎమ్మెల్యేలు, మంత్రులు, పీఏసీ సభ్యుల తీరుపై ఘాటుగా స్పందించారు. తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంపై ఇంత జరుగుతున్నా ఒక్కరూ ఎందుకు మాట్లాడటం లేదన్నారు. అన్నింటికీ నేనే సమాధానం చెప్పాలా అన్నారు. అలాంటప్పుడు మీరు ఎమ్మెల్యేలుగా, మంత్రులుగా ఎందుకు ఉన్నట్టు అని పవన్ ప్రశ్నించారు. వైసీపీ నేతలు



https://epaper.velthuru.com



వెలుతురు

## రెండేళ్లలోనే మార్పుచూపించి ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకున్నాం

నిలుపుతున్నాయన్నారు. ఈ మార్పులను ప్రజలకు సమర్ధవంతంగా చేరవేయడంలో ప్రజా సంబంధాల శాఖ పాత్ర అత్యంత కీలకం. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని విరివిగా వాడుకొని ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ఎప్పటికప్పుడు వేగవంతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సమాచార శాఖ అధికారులకు సూచించారు. సోమవారం నాడు సచివాలయంలోని తన ఛాంబర్‌లో ఆధునీకరించిన సమాచార పౌరసంబంధాల శాఖ వెబ్‌సైట్‌ను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాలనను రెండేళ్లు పూర్తి చేసుకుని మూడో వసంతంలోకి అడుగుపెట్టాం. రెండేళ్ల కాలం మరీ తక్కువే కానీ ప్రభుత్వం సాధించిన విజయాలు మాత్రం అత్యద్భుతం. రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఆరు గ్యారంటీల అమలుకు శ్రీకారం చుట్టాం. ఎన్నికల్లో హామీలు ఇవ్వకపోయినా ప్రజల సంక్షేమం కోసం పలు పథకాలను అమలు చేశాం. వ్యవసాయ, పారిశ్రామిక రంగాలలో గణనీయమైన ప్రగతిని సాధిస్తున్నాం. ఆర్థికవృద్ధిలో తెలంగాణ రాష్ట్రం అగ్రస్థానంలో నిలిచింది. తెలంగాణ రాష్ట్రాన్ని భారత దేశంలోనూ, ప్రపంచ స్థాయిలో అగ్రస్థానంలో నిలిపేందుకు గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో తెలంగాణ రైజింగ్ – 2047 విజన్ తో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోంది. ఒకవైపు ప్రపంచ నగరాలతో పోటీ పడే లక్ష్యాలను నిర్ధేశించుకొని మరోవైపు పేదల ఆకాంక్షలు తీర్చే సంక్షేమ ఫలాలు అందిస్తూ, ద్విముఖ వ్యూహంతో మా ప్రభుత్వం పాలన సాగిస్తోంది. పాలనలో పారదర్శకత, అభివృద్ధిలో ఆధునికత, సంక్షేమంలో సరికొత్త చరిత్రను రాస్తూ తెలంగాణను రెండేళ్లలో దేశానికి రోల్‌మోడల్‌గా నిలబెట్టామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐ&పిఆర్ కమీషనర్ సిహెచ్. ప్రియాంక, ముఖ్యమంత్రి సీపీఆర్వో జి. మల్సూర్, సమాచార శాఖ అడిషనల్ డైరెక్టర్ డిఎస్ జగన్ , జాయింట్ డైరెక్టర్ రమణ తదితర అధికారులు పాల్గొన్నారు.

## తిరుమల లడ్డూపై ఎందుకు మాట్లాడరు

వ్యక్తిగత దూషణలకు దిగుతారని, అప్రమత్తంగా ఉండి వారి కుతంత్రాలను తిప్పికొట్టాలని సూచించారు. నేతల వ్యక్తిగత వ్యవహారాల వల్ల పార్టీకి నష్టం కలగకూడదని, సిద్ధాంత పరంగా, సబ్జెక్ట్ పరంగా మాత్రమే మాట్లాడాలని స్పష్టం చేశారు. సమావేశం అనంతరం మంత్రి నాదెండ్ల మనోహర్ మీడియాతో మాట్లాడుతూ పార్టీ భవిష్యత్ కార్యాచరణను వివరించారు. తిరుమల లడ్డూ అపవిత్రత, కేంద్ర బ్జడెట్ అంశాలపై సుదీర్ఘంగా చర్చించి తీర్మానాలు చేశామని వెల్లడించారు. జగన్ హయాంలో శ్రీవారి సొమ్ము రూ. 233 కోట్లు కొల్లగొట్టారని ఆరోపించారు. మార్చి 14 నపార్టీ ఆవిర్భావ దినోత్సవం లోపు పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పూర్తి చేస్తామని తెలిపారు. 32 మందితో క్రమశిక్షణ కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు, అలాగే పొలిటికల్ అ÷ర్స్ కమిటీని పునరుద్ధరిస్తున్నట్లు తెలిపారు. పార్టీ నేత, ఎమ్మెల్యే ఆరవ శ్రీధర్ వివాదంపై చర్చించామని, కమిటీ రిపోర్ట్ ఆధారంగా కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు.

## మేడారం జాతర విజయవంతం

అందుకే అన్ని జాగ్రత్తలు చేపట్టామని వివరించారు. జాతరకు వెళ్తే ఏదో జరుగుతుందని ఓ వర్గం ప్రచారం చేసిందని తెలిపారు. జాతరను తక్కువచేసి చూపాలన్న కుటిల ప్రయత్నం చేశారని ధ్వజమెత్తారు. అయినప్పటికీ జాతరకు జనం తండోపతండాలుగా తరలివచ్చారని చెప్పుకొచ్చారు. మహాజాతర అనంతరం తాను పారిపోయినట్లు కొందరు తప్పుడు ప్రచారం చేశారన్ని ÷ర్ అయ్యారు. తాను పారిపోయేరకం కాదని.. ప్రజల కోసం పంతం నెగ్గించుకునే వ్యక్తినని స్పష్టం చేశారామె. ఆదివాసీల అస్తిత్వం కోసం పరితపించే బిడ్డనని చెప్పారు.

## అడ్డంగా సంపాదించి..అధికార దుర్వినియోగం చేసి వేలకోట్లు కూడాబెడితే ప్రశ్నించవద్దా

నాడు ప్రజల కష్టాలు, రాచరిక పోకడలు, అరాచక చర్యలపై పోరాడారు. 500 ఎకరాల భూమిని పేదలకు పంచి ఆదర్శంగా నిలిచారు. స్వేచ్ఛను హరించి, హక్కులకు భంగం కలిగిస్తే తిరుగుబాటు వస్తుంది. ప్రజల తిరుగుబాటు సాయుధ పోరాటంగా మారుతుందని ఆయన చాటి చెప్పారు. 60 ఏళ్లు వచ్చేసరికి రాజకీయ పదవీ విరమణ చేసిన గొప్ప నాయకుడు రావి నారాయణరెడ్డి. ప్రజల నుంచి తిరస్కారం పొందినా.. నేటి నేతలకు పదవీ వ్యామోహం పోవడం లేదు. రావి నారాయణ రెడ్డి నేషనల్ అవార్డు పొందడం ఎంతో గొప్పదిగా భావిస్తానని అవార్డు గ్రహీత జస్టిస్ సుదర్శన్ రెడ్డి అన్నారు. రావి నారాయణ రెడ్డి నిత్య చైతన్య స్ఫూర్తి అని కొనియాడారు. సొంత ఆస్తులను ప్రజలకు పంచిన మహానుభావుడని ప్రశంసించారు.

## ఫోన్ ట్యాపింగ్ దుశ్చర్యలు బయటపడాల్సిందే

సంభాషణలు వినే దుశ్చర్యకు పాల్పడితే విచారణ జరపాలా వద్దా అని ప్రశ్నించారు. తప్పుచేసి మాపైనే అభియోగాలు మోపుతున్నారని ధ్వజమెత్తారు. సీఎం రేవంత్ రెడ్డికి ఎవరి మీదా కక్ష సాధింపు ఆలోచన లేదని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం రాష్ట్రానికి చెడ్డపేరు తెచ్చిందన్నారు. సాధారణంగా ఉగ్రవాదులు, ఆటంకవాదుల ఫోన్లను ట్యాప్ చేస్తారని.. కానీ ఇక్కడ నాయకులు, జడ్జిలు, వ్యాపారవేత్తల ఫోన్లనే ట్యాప్ చేశారని చెప్పారు. ఆధారాలు లభించిన నేపథ్యంలో విచారణ జరుగుతోందని తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ ఎవరు చేశారు? ఎందుకు చేశారో.? తేల్చాల్సిన బాధ్యత తమ ప్రభుత్వంపై ఉందని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. బీజేపీ నేతలు బండి సంజయ్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ధర్మపురి అర్వింద్ ఫోన్ ట్యాపింగ్‌పై విచారణ చేయాలని డిమాండ్ చేశారని ప్రస్తావించారు. వారి కుటుంబ సభ్యులు ఫోన్ ట్యాపింగ్ జరిగిందని బీజేపీ నేతలు చెబుతున్నారన్నారు. ఈ నీచానికి ఎవరు ఒడిగట్టారో విచారణ జరిపిస్తున్నామని తెలిపారు. దుశ్చర్యకు పాల్పడ్డవారికి శిక్ష తప్పదని హెచ్చరించారు.

## కులం కాదు..గుణం చూసి ఓటేయండి



ఓటు వేయాలని కోరారు. తెలంగాణ జాగృతి తరపున మంచి అభ్యర్థులు ఫార్వర్డ్ బ్లాక్ గుర్తుపై పోటీ చేస్తున్నారని కవిత పేర్కొన్నారు. తెలంగాణ జాగృతి కార్యాలయంలో సోమవారం మీడియాతో కవిత మాట్లాడారు. మాజీ మంత్రి కేటీఆర్ టార్గెట్‌గా విమర్శలు చేశారు. మునిసిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరపున ఎవరు నిలబడ్డ కారు గుర్తుపై ఓటు వేయాలని కేటీఆర్ చెబుతున్నారని ప్రస్తావించారు. చెడ్డ వాళ్లకి ఓటు వేయాలని కేటీఆర్ చెబుతున్నారా అని ప్రశ్నించారు. కేటీఆర్ మాటలు నియంతృత్వం, రాచరికపు పోకడలకు నిదర్శనమని విమర్శించారు. రేవంత్‌రెడ్డితో హరీశ్‌రావు కుమ్మక్కు అయి.. నాటకాలాడుతున్నారని కవిత విమర్శలు చేశారు. ఫోన్ ట్యాపింగ్ అంశంలో ఫెయిర్‌గా విచారణ జరగాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన ఫోన్ ట్యాపింగ్‌పై కేసీఆర్‌ని సిట్ విచారణకు పిలిచిందని ప్రస్తావించారు. ఈ కేసులో సిట్ విచారణకు పిలిస్తే ఎవరైనా పోక తప్పదని కవిత స్పష్టం చేశారు. కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన బ్జడెట్‌లో తెలంగాణకు మోదీ సర్కార్ అన్యాయం చేసిందని కవిత విమర్శలు చేశారు. హైదరాబాద్‌లో వరుసగా అగ్నిప్రమాదాలు జరుగుతున్న ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ప్రశ్నించారు. గంజాయి ముఠా దాడులకు పాల్పడుతున్న కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డి హార్వర్డ్ యూనివర్సిటీ ఫీజు సొంతంగా కట్టుకున్నారా..? ప్రభుత్వ సొమ్ముతో కట్టారా అని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి ఈ విషయంపై ప్రజలకు సమాధానం చెప్పాలని కవిత డిమాండ్ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి దావోస్ వెళ్లి ఎన్ని ఏంఓయూలు చేసుకున్నారని నిలదీశారు. ఫేక్ కంపెనీలతో కాంగ్రెస్ ప్రభుత్వం ఎంఓయూలు చేసుకుందని ఆక్షేపించారు. కాంగ్రెస్ ఫేక్ ఎంఓయూలపై యువత దృష్టి పెట్టాలని సూచించారు. ఫేక్ ఏంఓయూలపై జాగృతి పోరాటం చేస్తుందని కవిత పేర్కొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలు అయిపోగానే ఇంటి పన్ను పెంపుకు కాంగ్రెస్ ప్లాన్

ఇందులో ఉన్నయ్. 5 లక్షల కాపీలను ప్రింట్ చేసి ఇంటింటికీ పంపిస్తున్నా... ఆ బుక్ లో నేను ఎన్ని నిధులు తెచ్చాను? ఏయే అభివృద్ధి పనులు చేశానో అన్నీ ఉన్నాయి. గంగుల కమలాకర్...ఇచ్చిన మాట ప్రకారం...ఇగ మూట ముల్లె సర్దుకుని కరీంనగర్ వదిలి వెళ్లిపో...”అని వ్యాఖ్యానించారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఈరోజు నుండి ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ 28, 29, 30, 35, 36 వార్డుల్లో ప్రచారం నిర్వహించారు. తొలుత కిసాన్ నగర్ లో, ఆ తరువాత కాపువాడ మారుతీనగర్ చౌరస్తాలో స్ట్రీట్ కార్నర్ మీటింగ్ లో పాల్గొన్నారు. ఈ సభలకు వేలాది మంది ప్రజలు తరలివచ్చారు. వారిని ఉద్దేశించి బండి సంజయ్ చేసిన ప్రసంగంలోని ముఖ్యాంశాలు....కరీంనగర్ లో గల్లీగల్లీ తిరిగిన. 10 ఏళ్ల క్రితం కరీంనగర్ ఎట్లా ఉండేది? ఇప్పుడు ఎట్లా ఉందో చూడండి. కేంద్రంలోని మోదీ ప్రభుత్వమే స్మార్ట్ సిటీసహా అనేక రూపాల్లో నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేసిన. నీళ్ల కోసం రూ.134 కోట్లు తీసుకొచ్చిన. నిన్నగాక మొన్న కేంద్రం నుండి రూ.50 కోట్లు తీసుకొచ్చిన. ఆ డబ్బులన్నీ కార్పొరేషన్ లో ఉన్నయ్. ఎన్నికలైపోంగనే అభివృద్ధివ పనులకు శ్రీకారం చుడతా. పొరపాటున కాంగ్రెస్, బీఆర్ఎస్ లకు ఓట్లేస్తే ఆ పైసలన్నీ దారి మళ్లిస్తరు. కమీషన్లు సంపుకుంటున్నారు. వడ్డించేటోడు మనోడైతే అఖరి బంతిలో ఉన్న అన్నీ వడ్డిస్తరు. అట్లాగే నిధులు ఇచ్చేది, తెచ్చేది బీజేపీయే కాబట్టి.... బీజేపీకి మేయర్ పీఠాన్ని అప్పగిస్తే కార్పొరేటర్లందరితో కలిసి మోదీ వద్దకు వెళతా. మరిన్ని





నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తా. నేను మొదటి నుండి కరీంనగర్ ప్రజల కోసం పోరాడిన. అనేక సార్లు జైలుకు పోయిన. మీ దయవల్ల ఎంపీగా గెలిచినంక పెద్ద ఎత్తున నిధులు తీసుకొచ్చిన. మున్సిపల్ ఎన్నికల్లో ఈసారి కరీంనగర్ కార్పొరేషన్ ను బీజేపీకి అప్పగిస్తే.... ఇంకా నిధులిస్తానని ప్రధాని మోదీ చెప్పారు. మోదీ మాటను మీ ముందుంచుతున్నా. ఇగ బీఆర్ఎస్ విషయానికొస్తే... పదేళ్ల పాలనలో ఏం ఒరగబెట్టారు? అవినీతి, అక్రమాలు, కబ్జాలు చేసి పేదల ఉసురు పోసుకున్నరు. కబ్జాలకు పాల్పడి జైలుకు పోయినోళ్లలో సగం మందికి బీఆర్ఎస్ లో టిక్కెట్లు ఇచ్చారు. వాళ్లకు ఓట్లేసే ఇగ మీ జాగాలతోపాటు పుస్తెల తాడు కూడా గుంజుకుపోతారు. మాజీ మంత్రి గంగుల కమలాకర్, మాజీ ఎంపీ వినోద్ కుమార్ అడ్డగోలుగా మాట్లాడుతున్నరు. నేను నయాపైసా తీసుకురాలేదని అబద్ధాలాడుతున్నరు. ఇదిగో బుక్ లెట్. నేను కరీంనగర్ కోసం ఎన్ని నిధులు తెచ్చాను, ఏయే అభివృద్ధి పనులు చేశానో వివరాలన్నీ ఈ బుక్ లెట్ రూపొందించిన.

5 లక్షల పుస్తకాలను ప్రింట్ చేసి ఇంటింటికీ పంపుతున్నా. వందల కోట్ల రూపాయల నిధుల వివరాలన్నీ అందులో ఉన్నయ్. గంగుల కమలాకర్... ఇగ నువ్వు మూట ముల్లె సర్దుకుని వెళ్లిపోతావా?..వెళ్లిపో.... మాజీ ఎంపీ వినోద్ కుమార్ ఎన్నికలప్పుడు తప్ప ఎన్నడూ కన్పించలే. ప్రజలు ఆయనను ఎన్నడో మర్చిపోయారు. ఆయన మాటలను ఎవరు పట్టించుకుంటారు? కేంద్రంలో,

అధికారంలో లేని బీఆర్ఎస్ కు ఓట్లేసి ప్రయోజనం ఏమిటి? బీఆర్ఎస్ కు ఓట్లేస్తే డ్రైనేజీలో వేసినట్లే. పొరపాటున బీఆర్ఎస్ ను గెలిపిస్తే... కేంద్రం ఇచ్చిన పైసలను దారి మళ్లించి కమీషన్లు దొబ్బుకుంటారే తప్ప చేసేదేమీ లేదు. ఇగ కాంగ్రెస్ విషయానికొస్తే...మున్సిపల్ ఎన్నికలు అయిపోయిన వెంటనే ఇంటి పన్ను పెంచి ప్రజల నడ్డి విరిచేందుకు కాంగ్రెస్ సిద్ధమైంది. ఈ మేరకు ప్రతిపాదనలు కూడా సిద్ధం చేశారు. 6 గ్యారంటీలతోపాటు మేనిఫెస్టో పేరుతో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయని కాంగ్రెస్ కు ఎందుకు ఓటేయాలి? మహిళలకు నెలనెలా రూ.2500లు ఇచ్చారా? స్కూటీలు, తులం బంగారం ఇచ్చారా? అవ్వాతాతలకు రూ.4 వేల పెన్షన్ ఇచ్చారా? నిరుద్యోగులకు 2 లక్షల ఉద్యోగాలిచ్చారా? అసలు ఎందుకు ఓటేయాలి? నన్ను కోసినా రాష్ట్ర ప్రభుత్వం వద్ద నయాపైసా లేదని సాక్షాత్తు సీఎం రేవంత్ రెడ్డే చెబుతున్నడు. ఇగ యాడనుండి తెచ్చి కరీంనగర్ ను అభివృద్ధి చేస్తారో చెప్పాలి. కరీంనగర్ కార్పొరేషన్ కు నయాపైసా ఇయ్యకుండా ఏ ముఖం పెట్టుకుని ఓట్లు అడగడానికి వస్తున్నారు?. ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్ నేతలను 6 గ్యారంటీలపై నిలదీయండి. నిధులు ఎక్కడి తెచ్చి అభివృద్ధి చేస్తారో చెప్పాలని అడగండి. బీజేపీ అభ్యర్థుల మీద అవినీతి ఆరోపణలు లేవు. కబ్జాల చరిత్ర లేదు. దేశం కోసం, సమాజం కోసం, ధర్మం కోసం, కరీంనగర్ కోసం నిరంతరం కష్టపడుతున్నరు. కాషాయ జెండా పట్టి జై శ్రీరాం అంటూ మీ సమస్యల కోసం కొట్లాడుతున్నరు. లాఠీ దెబ్బలు తిన్నరు. జైలుకు పోయారు. నన్ను ఎంపీగా గెలిపించేందుకు ఇంటింటికీ తిరిగి ఓట్లు వేయించారు. ఇయాళ వాళ్ల కోసం మీ వద్దకు వచ్చిన. వాళ్లను గెలిపించండి. తాగి పాలనను గాలికొదిలేసి ఫాంహౌజ్ లో పడుకున్న కేసీఆర్ నే పోరాటాలు చేసి గల్లాపట్టి బయటకు వచ్చేలా చేసిన. అఫ్టాల్ కాంగ్రెస్ ఎంత? 3 రాష్ట్రాలకే పరిమితమైన పార్టీ. 2028లో తెలంగాణలో కాంగ్రెస్ ను ఓడించి బీజేపీ అధికారంలోకి రాబోతోంది. కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల్లోనూ ఒక్క అవకాశం బీజేపీకి ఇవ్వండి. కేంద్రం నుండి ఇంకా నిధులు తీసుకొస్తా. నిజాయితీగా పనిచేస్తానని హామీ ఇస్తున్నా.

## గ్యారెంటీల పేరుతో ఓట్లు దండుకున్న కాంగ్రెస్

అవినీతి పాలనపై తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు ఛార్జ్‌షీట్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ బూటకపు హామీలు, మోసపూరిత వాగ్దానాలు, సేవ్ తెలంగాణ, ఓట్ బీజేపీ థీమ్‌తో ఈ ఛార్జ్ షీట్‌ను విడుదల చేశామన్నారు. రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్ ఇవ్వలేని పరిస్థితుల్లో రేవంత్ ప్రభుత్వం ఉండటం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. ఉస్మానియా యూనివర్సిటీకి రూ.1000 కోట్లు ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారని.. కానీ నేటికి ఒక్క పైసా కూడా ఇవ్వలేదని గుర్తు చేశారు. ఆరోగ్య శ్రీ పథకం కింద వేల కోట్ల రూపాయిల బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు. రాష్ట్రంలో విద్య, వైద్యం పూర్తిగా కుంటుపడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు.

ఇచ్చిన వాగ్దానాల్లో ఏ ఒక్కటీ సంపూర్తిగా అమలు కాలేదన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు నేరుగా లబ్దిదారులకు అందుతున్నాయని.. తద్వారా లక్షలాది మంది లబ్ది పొందుతున్నారని వివరించారు. షో పుటప్ తప్ప.. రాష్ట్రంలో ఒక్క ఇందిరమ్మ ఇల్లు లేదంటూ రేవంత్ ప్రభుత్వంపై మండిపడ్డారు. ఓట్ల కలెక్షన్ల కోసమే ఇందిరమ్మ ఇళ్లు అంటూ ఎద్దేవా చేశారు. మున్సిపాలిటీలకు చేసిందేమిటో చెప్పాలంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా ఆయన నిలదీశారు. 7 మున్సిపల్ కార్పొరేషన్లలో టాక్సీల పేరు మీద భారీ కుంభకోణం జరుగుతోందని విమర్శించారు. దీనిలో రూ. 250 కోట్లకుపైగా కుంభకోణం జరిగిందని వివరించారు. మున్సిపాలిటీలకు వచ్చే నిధుల్లో ప్రతి పైసా కేంద్ర ప్రభుత్వం నుంచి వస్తున్నవేనని గుర్తు చేశారు. రాష్ట్రంలో రహదారులన్నీ అధ్వానంగా మారాయని.. నిత్యం రోడ్డు ప్రమాదాల వల్ల అనేక మంది మరణిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో క్రైమ్ విపరీతంగా పెరిగిపోయిందంటూ ఆందోళన వ్యక్తం చేశారు. లా

అండ్ ఆర్డర్ పూర్తిగా విఫలం అయిందన్నారు. డ్రగ్స్‌కు కేంద్రంగా తెలంగాణ మారిపోయిందంటూ మండిపడ్డారు.దహిందూ దేవాలయాలపై దాడులు పెరుగుతున్నాయన్నారు. చివరకు దేవాలయాల భూములు రియల్ ఎస్టేట్ వ్యాపారంగా మారుతున్నాయని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం.. కమిషన్, కాంట్రాక్ట్, కరప్షన్ ప్రభుత్వమని అభివర్ణించారు. ఇది 40 పర్సెంట్ కమిషన్ ప్రభుత్వమని వ్యంగ్యంగా అన్నారు. తమ ఫోన్లు ట్యాపింగ్ చేసి.. తమపైనే కేసులు పెట్టారని మండిపడ్డారు. ఫోన్ ట్యాపింగ్ చేయవలసిన అవసరం ఎందుకొచ్చిందంటూ ఆయన సందేహం వ్యక్తం చేశారు. తొలుత బీజేపీ నేతల ఫోన్లనే ట్యాపింగ్ చేశారని గుర్తు చేశారు. సేవ్ తెలంగాణ.. ఓట్ బీజేపీ నినాదంతో ప్రజల్లోకి వెళ్తామని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ప్రజలు ఆలోచించాలని, గతంలో రెండు పార్టీలకు అవకాశం ఇచ్చారని.. ఒకసారి బీజేపీకి కూడా అవకాశం ఇవ్వండంటూ టీ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు విజ్ఞప్తి చేశారు.

# రాష్ట్రంలో హింసను ప్రేరేపించటానికి వైకాపా కుట్రలు

పాపాలను దారిమళ్లించాలనేది వైకాపా కుట్ర. పెట్టుబడులు సాధించి రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలన్నదే మన ప్రధాన అజెండా. అది వైకాపా నేతలకు నచ్చడం లేదు. అందుకే అడ్డుకునేందుకు కుట్రలకు పాల్పడుతున్నారు. తప్పు చేసిన ప్రతి ఒక్కరినీ చట్టపరంగా శిక్షించి తీరుతాం. తెదేపా కార్యకర్తలు సంయమనం పాటించేలా మంత్రులు, నేతలు బాధ్యత తీసుకోవాలి. కార్యకర్తలు చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని వైకాపా ట్రాప్‌లో పడొద్దు. అలా జరగకుండా పార్టీ నేతలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇకపోతే రాష్ట్రంలో చోటు చేసుకుంటున్న తాజా పరిణామాలు, శాంతిభద్రతల అంశం, పాలనలో మార్పులు వంటి విషయాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసిన తాజా ట్వీట్ చర్చకు దారితీసింది. వైసీపీపై ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి. రాష్ట్ర పునర్నిర్మాణాన్ని జీర్ణించుకోలేక వైసీపీలో ఫ్రస్టేషన్ పెరిగిందని చంద్రబాబు విమర్శించారు. ÷ూజకీయాలను నేరమయం చేయడమే వైసీపీ సిద్ధాంతమని, వారి పాలనలో చట్టవిరుద్ధ పాలనకు అనేక ఉదాహరణలు ఉన్నాయని సీఎం పేర్కొన్నారు. జగన్ హయాంలో చట్టాన్ని పక్కనపెట్టి,

అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో జరిగిన అనేక అక్రమాలు, చట్టవిరుద్ధ చర్యలే దీనికి నిదర్శనమని ప్రస్తావించారు. ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తూ జగన్ పాలన కొనసాగిందని చంద్రబాబు వ్యాఖ్యానించారు. సీఎం చంద్రబాబు తన ట్వీట్‌లో రూల్ ఆఫ్ లా గురించి ప్రధానంగా ప్రస్తావించారు. 2024 తర్వాతే రాష్ట్రంలో నిజమైన చట్టపాలన అమలవుతోందని స్పష్టం చేశారు. వైసీపీ పాలనలో చట్టం పేరుకే ఉండేదని అధికారమే అన్నింటికీ ఆధారంగా మారిందని విమర్శించారు. ప్రజలకు న్యాయం అందాలంటే రాజ్యాంగమే సుప్రీమ్‌గా ఉండాలని, అదే తమ ప్రభుత్వ విధానమని చంద్రబాబు స్పష్టం చేశారు. చట్టాన్ని ఉల్లంఘించే అధికారం ఎవరికీ లేదని, అది ఏ పార్టీకి చెందిన వారైనా సరే చర్యలు తప్పవని హెచ్చరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏపీలో శాంతిభద్రతలు మెరుగుపడ్డాయని చంద్రబాబు అభివర్ణించారు. గతంలో క్షీణించిన శాంతిభద్రతల పరిస్థితిని పునరుద్ధరించామన్నారు. ప్రజల భద్రత, ప్రశాంత వాతావరణం ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని ఉద్ఘాటించారు. శాంతిభద్రతలను ఉల్లంఘించే ప్రయత్నాలు

జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని కూడా ఆయన హెచ్చరించారు. రాష్ట్రంలో జరుగుతున్న పునర్నిర్మాణ పక్రియను చూసి వైసీపీ నాయకులు ఓర్వలేకపోతున్నారని సీఎం విమర్శించారు. వారు విధ్వంసం చేసిన వ్యవస్థలను మళ్లీ నిర్మిస్తున్న తీరును చూసి అసహనంతో దూషణలకు దిగుతున్నారని ధ్వజమెత్తారు. ప్రజలకు సేవ చేయడం, వారికి సాధికారిత కల్పించడమే తమ ప్రభుత్వ సిద్ధాంతమని స్పష్టం చేశారు. ప్రజల అభివృద్ధే లక్ష్యంగా ముందుకు వెళ్తున్న ప్రభుత్వంపై వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తోందని ఆరోపించారు. ప్రజలకు సేవ చేయటం, వారికి సాధికారిత కల్పించటమే తమ ప్రభుత్వ సిద్ధాంతమని తెలిపారు. పాలనలో పారదర్శకత, చట్టబద్ధత, బాధ్యతాయుత పాలన తమ లక్ష్యాలని స్పష్టం చేశారు. వైసీపీ నిజ స్వరూపం ఒక్కొక్కటిగా బయటపడుతుండటంతోనే ఆ పార్టీ నాయకులు అసహనంతో వ్యవహరిస్తున్నారని చంద్రబాబు ధ్వజమెత్తారు. ఈ టెలీకాన్ఫరెన్స్‌లో తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, మంత్రులు పయ్యావుల కేశవ్, అచ్చెన్నాయుడు, అనగాని సత్యప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సిట్ చీఫ్ సజ్జన్నార్ వ్యాఖ్యలు సరికాదు

అయ్యారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం విచారణలోనే ఉన్నప్పుడే ఇల్లీగల్ అని ఎలా తేల్చేశారని ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ ఇల్లీగల్ అవునా కాదా అనేది ఇండియన్ టెలిగ్రాఫ్ చట్టం నిర్ణయాంచాల్సి ఉంటుందని తెలిపారు. ఈ వ్యాఖ్యలను కోర్టు ధిక్కరణ కింద పరిగణించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఫోన్ ట్యాపింగ్ అంశంపై విచారణ కొనసాగుతున్న దశలోనే దీనిని అక్రమంగా పేర్కొనడం చట్ట విరుద్ధమని హరీశ్‌రావు తెలిపారు. కానీ ఈ తరహా వ్యాఖ్యలు సిట్ చీఫ్ సజ్జనార్ చేయడం తీవ్ర ఆందోళన కలిగిస్తుందని విమర్శించారు. రాజ్యాంగబద్ధమైన ప్రజాస్వామ్యంలో న్యాయస్థానం తుది తీర్పు ఇచ్చే వరకు ఏ ఆరోపణను కూడా నేరంగా పరిగణించకూడదన్నది స్థిరమైన

న్యాయసూత్రమని ఆయన స్పష్టం చేశారు. ఇది రాజ్యాంగంలోని ఆర్టికల్ 21లో భాగమైన డాక్టరిన్ ఆఫ్ ప్రిజంప్షన్ ఆఫ్ ఇన్నోసెన్స్ చెబుతుందని తెలిపారు. దర్యాప్తు చేయడమే పోలీసుల బాధ్యత తప్ప.. తీర్పు చెప్పే అధికారం వారికి లేదని వ్యాఖ్యానించారు..ఫోన్ ట్యాపింగ్ చట్టబద్ధమా? కాదా అన్నది భారత టెలిగ్రాఫ్ చట్టంలోని సెక్షన్ 5(2), ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ యాక్ట్ అలాగే పీయూసీఎల్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో సుప్రీంకోర్టు నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా ఉందో లేదో న్యాయస్థానమే నిర్ణయించాల్సి ఉంటుందని హరీశ్‌రావు స్పష్టం చేశారు.

కానీ కేసీఆర్ సిట్ విచారణ పూర్తయ్యిందని చేసిన అధికారిక ప్రకటనలోనే అక్రమమం అని తేల్చడం సరికాదని అన్నారు. సిట్ చీఫ్ సజ్జనార్ వ్యాఖ్యలు దర్యాప్తు ఫలితంపై ముందస్తు అభిప్రాయంతో ఉన్నట్లు కనిపిస్తున్నాయని హరీశ్‌రావు తెలిపారు. ఇది ఆలిండియా సర్వీసెస్ (కండక్ట్) రూల్స్ 1968కు విరుద్ధమని అన్నారు. మాజీ సీఎం, ప్రతిపక్ష నాయకుడికి సంబంధించి రాజకీయంగా సున్నితమైన అంశంలో ఇలాంటి వ్యాఖ్యలు

రావడం ద్వారా దర్యాప్తులో నిష్పక్షపాతత్వంపై అనుమానాలను కలిగిస్తున్నాయని తెలిపారు. విచారణకు ముందే తప్పు జరిగిందనే భావన కలిగించేలా చేసిన ప్రకటనలు ప్రజలకు న్యాయవ్యవస్థపై ఉన్న విశ్వాసాన్ని దెబ్బతీస్తాయని అన్నారు. పోలీస్ కమ్యూనికేషన్లను రాజకీయ కథనాలను బలపరిచేందుకు ఉపయోగించరాదని స్పష్టం చేశారు. దర్యాప్తు సంస్థలు స్వతంత్రంగా, వృత్తిపరంగా చట్ట పరిధిలోకి లోబడే పనిచేయాలని హరీశ్‌రావు సూచించారు. పోలీసుల ప్రకటనల ద్వారా కాకుండా తీర్పులను కోర్టులు ఇవ్వాలని అన్నారు. రాజ్యాంగ పరిమితులను దర్యాప్తు సంస్థలు విస్మరిస్తే ప్రజాస్వామ్యం నిలవదని హెచ్చరించారు. ప్రతిపక్ష నేతగా కేసీఆర్‌ను సీట్ చీఫ్ ఎందుకు గుర్తించడం లేదని ఆయన ప్రశ్నించారు. ఈ మేరకు తన ఎక్స్ ఖాతాలో హరీష్‌రావు ఒక పోస్టు పెట్టారు. పోలీసులకు దర్యాప్తు బాధ్యత మాత్రమే అప్పగించబడిందని, విచారణ దశలో ఏదైనా చర్యను చట్టవిరుద్ధమని ప్రకటించడానికి పోలీసులు న్యాయమూర్తులో లేదా న్యాయనిర్ణేతలో కాదని పేర్కొన్నారు.

# మేం గేట్లు తెరిస్తే బిఆర్ఎస్‌లో ఎవ్వరూ మిగలరు

## మంత్రి అడ్లూరి సంచలన వ్యాఖ్యలు



**హైదరాబాద్,ఫిబ్రవరి2 వెలుతురు:** మేం గేట్లు ఓపెన్ చేస్తే బీఆర్ఎస్ పార్టీలో ఎవరూ మిగలరని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. రేవంత్ రెడ్డిని కాదని కేసీఆర్ దగ్గరికి వెళ్లే నేతలు ఎవరూ ఉండరని మంత్రి స్పష్టం చేశారు. బిఆర్ఎస్‌లో చేరేందుకు ఎవరు కూడా సిద్దంగా లేరన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్పందించారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్‌లో చేరికలు ఉంటాయని కేసీఆర్ అనడం హాస్యాస్పదమన్నారు. బీఆర్ఎస్.. పదేళ్లలో కాంగ్రెస్ నేతలపై పెట్టిన అక్రమ కేసులపై శ్వేతపత్రం విడుదల చేయాలని ఈ సందర్భంగా లక్ష్మణ్ డిమాండ్ చేశారు. తాము రెండేళ్లలో బీఆర్ఎస్ నేతలపై ఎలాంటి అక్రమ కేసులు పెట్టలేదన్నారు. అక్రమంగా దోచుకున్న డబ్బులతో బీఆర్ఎస్ నేతలు నిరసన కార్యక్రమాలు చేపడుతున్నారని విమర్శించారు. తప్పు చేయకపోతే విచారణకు సహకరించాలి తప్ప.. భయపడటం ఎందుకని ఆయన అన్నారు. ఫోన్ ట్యాపింగ్‌లో ఎన్నో దుర్మార్గాలు జరిగాయన్నారు. అవన్నీ బయటపడాల్సి ఉందన్నారు.

# "పదేళ్లు పత్తాలేరు.. ఇప్పుడొచ్చి దండాలు పెడుతున్నారా?"

- పేదోళ్లకు రేషన్ కార్డు ఇవ్వనోళ్లు.. ఓట్లడిగేందుకు ఏ ముఖం పెట్టుకొస్తున్నారు?
- మిమ్మల్ని ముంచింది 'కారు' సర్కారు.. గట్టెక్కించేది 'హస్తం' ప్రభుత్వమే!
- ఏదులాపురం మున్సిపల్ ఎన్నికల ప్రచార హోరులో గులాబీ నేతలపై మంత్రి పొంగులేటి నిప్పులు!



**ఏదులాపురం మున్సిపాలిటీ వెలుతురు ఫిబ్రవరి 02:** "పదేళ్ల పాటు ప్రజలను గాలికొదిలేసి.. ఇవాళ ఎన్నికలు రాగానే దండాలు పెట్టుకుంటూ వస్తున్న నాయకులను నమ్ముదామా? పేదోడికి ఓ రేషన్ కార్డు ఇవ్వడానికి మనసు రాని వాళ్లకు మళ్లీ ఓట్లు వేయాలా?" అంటూ తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి గులాబీ నేతలపై విరుచుకుపడ్డారు. సోమవారం ఏదులాపురం మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 2, 22, 23, 24, 26, 27వ వార్డుల్లో నిర్వహించిన రోడ్ షోల్లో ఆయన ప్రసంగం ఆద్యంతం వాడివేడిగా సాగింది. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఏ సంక్షేమం అర్హుల దరిచేరకుండా వారిని నమ్మించి మోసం చేసిన ఘనత ముమ్మాటికీ వారిదేనని ఎద్దేవా చేశారు. ఇప్పుడు తాము చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక విషప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.

**గాలి మోటార్ల నాయకులకు.. గల్లీ కష్టాలేం తెలుసు?**

గత ప్రభుత్వ తీరుపై పొంగులేటి తనదైన శైలిలో సెటైర్లు వేశారు. "నాడు ఫామ్ హౌస్‌లకే పరిమితమై, గాలి మోటార్లలో తిరిగిన నాయకులకు.. ఈ గల్లీల్లో డ్రైనేజీలు పొంగుతుంటే, ఇళ్లు మునుగుతుంటే ఏనాడైనా కనిపించాయా?" అని నిలదీశారు. రాజీవ్ గృహకల్ప వాసులు ఇబ్బందులు పడుతుంటే పట్టించుకోని వారు, ఇవాళ ఎన్నికల కోసం కొత్త నాటకాలు ఆడుతున్నారని ఎద్దేవా చేశారు. తాము అధికారంలోకి రాగానే అర్హులైన ప్రతి పేదవాడికి రేషన్ కార్డులు ఇచ్చి ఆకలి తీర్చామని, అది కాంగ్రెస్ మార్కు పాలన అని చెప్పారు.

**ముంపు కష్టాలకు 'రిటైనింగ్' చెక్!**

"మాట ఇస్తే మడమ తిప్పే అలవాటు తనకు లేదన్నారు... జూన్ కల్లా కరకట్ట పూర్తి చేసి మీ ముంపు కష్టాలు తీర్చి తీరుతా" అని మంత్రి మరోమారు హామీ ఇచ్చారు. రూ. 690 కోట్లతో నిర్మిస్తున్న రిటైనింగ్ వాల్ ఏదులాపురానికి రక్షణ కవచంలా మారుతుందని, రాజీవ్ గృహకల్ప ఇళ్లకు కొత్త హంగులు అద్దడంతో పాటు ప్రతి ఇంటికీ నల్లా నీరు ఇచ్చే బాధ్యత తనదని భరోసా ఇచ్చారు. ఇప్పటికే మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో కలిపి సుమారు రూ.308 కోట్లతో అభివృద్ధి పనులు పరుగులు పెడుతున్నాయని, ఏదులాపురాన్ని రాష్ట్రానికే రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు. అభివృద్ధి కావాలంటే హస్తం గుర్తుకే ఓటేయాలని, కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని పొంగులేటి పిలుపునిచ్చారు.

# బడ్జెట్ 2026 తెలంగాణపై కేంద్రం మరో దెబ్బ

- 1.5 లక్షల కోట్లు కోరితేడ చేతిలో మిగిలింది శూన్యం
- ఇది వివక్షా బడ్జెట్: డా. రేఖ బోయలపల్లి



**హైదరాబాద్, వెలుతురు ఫిబ్రవరి 02:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన యూనియన్ బడ్జెట్2026 తెలంగాణ ప్రజల ఆశలపై మరోసారి నీళ్లు చల్లిందని తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు డా. రేఖ బోయలపల్లి తీవ్రంగా విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి కోసం 1.5 లక్షల కోట్ల సహాయం కోరితే, కేంద్రం మాత్రం రూపాయి కూడా ఇవ్వకుండా తెలంగాణను పూర్తిగా విస్మరించిందని ఆమె మండిపడ్డారు. "తెలంగాణ దేశ ఖజానాకు వెన్నెముకలా నిలుస్తోంది. కానీ హక్కుగా రావాల్సిన నిధులను కేంద్రం ఉద్దేశపూర్వకంగా అడ్డుకుంటోంది. ఇది ఆర్థిక నిర్ణయం కాదు రాజకీయ కక్ష" అని ఆమె పేర్కొన్నారు.

**బడ్జెట్‌లో గల్లంతైన తెలంగాణ ప్రాజెక్టులు**

కేంద్రం ఈసారి కూడా తెలంగాణకు సంబంధించిన కీలక ప్రాజెక్టులను పక్కన పెట్టిందని ఆమె వివరించారు.

-RRR (రీజినల్ రింగ్ రోడ్)కు రూపాయి లేదు
-హైదరాబాద్ మెట్రో ఫేజ్2కు నిధుల్లేవు
-మూసీ రివర్‌ఫ్రంట్ పునరుజ్జీవనానికి మద్దతు లేదు
-గ్రీన్‌ఫీల్డ్ రేడియల్ రోడ్లకు కేటాయింపులు లేవు
-వరంగల్ డ్రైనేజ్ మాస్టర్ ప్లాన్‌కు సహాయం లేదు
-గోదావరిమూసీ లింక్ ప్రాజెక్టు పట్ల నిర్లక్ష్యం
-కొత్త రైల్వే లైన్లు, విస్తరణలకు నిధుల్లేవు
-డ్రై పోర్ట్‌బందర్ హైవేకు మద్దతు శూన్యం
-ఆదిలాబాద్, పాల్వంచ కొత్త ఎయిర్‌పోర్టుల ఊసే లేదు
-PMAY అర్బన్ హౌసింగ్‌కు తూట్లు
-స్మార్ట్ సిటీలు, ఇండస్ట్రియల్ కారిడార్లకు నిర్లక్ష్యం

"ఈ ప్రాజెక్టులన్నీ తెలంగాణ యువత ఉద్యోగాలు, పట్టణాల అభివృద్ధి, గ్రామాల మౌలిక సదుపాయాలతో ముడిపడి ఉన్నాయి. వాటిని విస్మరించడం అంటే తెలంగాణ భవిష్యత్తును తాకట్టు పెట్టడమే" అని ఆమె అన్నారు.

**"ఇది బడ్జెట్ కాదు తెలంగాణపై విధించిన శిక్ష"**

తెలంగాణ దేశానికి వేల కోట్ల పన్నులు చెల్లిస్తుంటే, కేంద్రం తిరిగి ఇస్తోంది మాత్రం వివక్ష మాత్రమేనని డా. రేఖ వ్యాఖ్యానించారు. "బీజేపీ ప్రభుత్వానికి తెలంగాణ ఓటు బ్యాంకుగా కావాలిడ కానీ అభివృద్ధి మాత్రం అవసరం లేదనుకుంటోంది. ఇదే ఈ బడ్జెట్ సారాంశం" అని ఆమె విమర్శించారు. తెలంగాణ ప్రజలు కోరింది భిక్ష కాదని, రాజ్యాంగబద్ధమైన వాటా అని స్పష్టం చేశారు.

**ప్రజా పోరాటం తప్పదు**

కేంద్రం వైఖరిపై కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన గట్టి పోరాటం చేస్తుందని ఆమె తెలిపారు. "తెలంగాణ ప్రజలు పోరాటాల నుంచి పుట్టినవారు. ఈ ద్రోహాన్ని మరిచిపోరు. పార్లమెంట్ నుంచి గ్రామస్థాయి వరకూ ఉద్యమిస్తాం" అని హెచ్చరించారు. కేంద్రం వెంటనే తెలంగాణకు ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించి, పెండింగ్ ప్రాజెక్టులకు నిధులు విడుదల చేయాలని ఆమె డిమాండ్ చేశారు

# పట్టణాల్లో కాంగ్రెస్‌నే గెలిపించండి

- బిఆర్ఎస్‌ను ఓడిస్తేనే అభివృద్ధి సాధ్యం
- బిజెపికి 8 మంది ఎంపిలున్నా రాష్ట్రానికి శూన్యం
- మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పిలుపు

**జయశంకర్ భూపాలపల్లి, ఫిబ్రవరి2 వెలుతురు:** రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులకు ఓటేసి గెలిపించాలని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రజలకు పిలుపునిచ్చారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పట్టణ ప్రాంత ప్రజలకు ఒరిగిందేమీ లేదని, అభివృద్ధిని పూర్తిగా విస్మరించారని ఆరోపించారు. పట్టణ ప్రజలకు న్యాయం జరగాలంటే బీఆర్ఎస్ అభ్యర్థులను ఓడించి, కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా మున్సిపల్ శాఖ బాధ్యతలను నిర్వహిస్తూ, పట్టణాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు , సంక్షేమ పథకాల అమలుకు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని వివరించారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని నెరవేరుస్తామని, మున్సిపాలిటీలను అభివృద్ధి పథంలో నడిపిస్తామని మంత్రి ధీమా వ్యక్తం చేశారు. భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలో మంత్రి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ..తెలంగాణ నుంచి ఎనిమిది మంది బీజేపీ పార్లమెంట్ సభ్యులు ప్రాతినిధ్యం వహిస్తున్నప్పటికీ, కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులను సాధించడంలో వారు పూర్తిగా విఫలమయ్యారని శ్రీధర్ బాబు విమర్శించారు. ఇంతమంది ఎంపీలు ఉండి కూడా నిధులు రాకపోవడం బాధాకరమని, ఇది రాష్ట్ర ప్రజలకు జరిగిన అవమానమని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఈ బడ్జెట్ తెలంగాణ ప్రజల ఆశలపై నీళ్లు చల్లిందని, పూర్తిగా నిరాశజనకంగా ఉందని ఆయన విమర్శించారు. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర విభజన జరిగి ఇన్నేళ్లవుతున్నా, విభజన చట్టంలోని 42 కీలక అంశాలు నేటికీ పరిష్కారం కాకుండా పెండింగ్‌లో ఉండటం కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని మండిపడ్డారు. ఈ సమావేశాల్లోనైనా ఆ సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని ఆశించామని, కానీ కేంద్రం మళ్ళీ మొండిచేయి చూపిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా కేంద్రం వెంటనే స్పందించి విభజన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. రాష్ట్రానికి రావాల్సిన ప్రతిష్టాత్మక సంస్థల విషయంలో కేంద్రం అనుసరిస్తున్న తీరును శ్రీధర్ బాబు ఎండగట్టారు. తెలంగాణకు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ఐఐఎం వంటి ఉన్నత విద్యాసంస్థ వస్తుందని రాష్ట్రం ఎంతో ఆశగా ఎదురుచూసిందని, కానీ బ్జడెట్‌లో దాని ఊసే లేకపోవడం దారుణమన్నారు. అలాగే హైదరాబాద్ నగరవాసుల చిరకాల స్వప్నమైన మెట్రో ఫేజ్-2 విస్తరణకు నిధులు కేటాయిస్తారని ఆశించినా ఫలితం లేకుండా పోయిందన్నారు. విద్యా రంగంలో కేంద్రీయ , నవోదయ విద్యాలయాల కేటాయింపులో కూడా రాష్ట్రానికి మొండిచేయి ఎదురైందని విమర్శించారు. ఐటి , పారిశ్రామిక రంగంలో కీలకమైన సెమీ కండక్టర్ చిప్స్ మ్యానుఫ్యాక్చరింగ్ పరిశ్రమలను తెలంగాణకు కేటాయించడంలో కేంద్రం పక్షపాత ధోరణి ప్రదర్శిస్తోందని, గతంలోనూ ఇదే జరిగిందని ఆయన గుర్తు చేశారు. అయితే, తెలంగాణ ప్రభుత్వం అనుసరిస్తున్న లైఫ్ సైన్సెస్ , ఫార్మా పాలసీలను కేంద్ర ప్రభుత్వం ఆదర్శంగా తీసుకోవడం మన పాలనకు నిదర్శనమని చెప్పారు. అభివృద్ధి విషయంలో రాజీ పడకుండా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందని, కేంద్రం కూడా తన బాధ్యతను గుర్తించి సంక్షేమ కార్యక్రమాలకు నిధులు విడుదల చేయాలని కోరారు.

# చలాన్ క్లిక్.. అకౌంట్ కట్..

- రవాణాశాఖ టూ షోరూం రహస్య లింక్ ఏంటి?
- రిజిస్ట్రేషన్ పేరుతో బ్యాంకు డేటా సేకరణా?
- డైరెక్ట్ డెబిట్‌తో వాహనదారుల్లో గుబులు!
- మార్పులు భద్రత కోసమేనాడ ఆదాయం కోసమా?




**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 02:** అతివేగం, ట్రాఫిక్ రూల్స్ పాటించక పోవటం నేడు పెద్ద సమస్యగా మారిపోయాయి. వీటన్నింటినీ కట్టడి చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తుందా... అంటే అవుననే వార్తలు వినిపిస్తున్నాయి. కొత్త మోటారు వాహనాన్ని కొనుగోలు చేసిన వారి రిజిస్ట్రేషన్ అమ్మే షో రూమ్ లో చేసుకునే విధంగా ప్రభుత్వం మార్పులు చేయడంతో అనేక అనుమానాలకు దారి తీస్తున్నాయి. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘిస్తే జరిమానాలను నేరుగా వారి బ్యాంకు అకౌంట్ నుంచి కట్ చేసుకునే విధానం ఉండాలంటూ కొన్ని రోజుల క్రితం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించిన విషయం దీనికి అనుకూలంగా ఉండనుందా..? ఆ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోబోతుందా అనే అనుమానాలు అనేకం వ్యక్తమవుతున్నాయి.

***రిజిస్ట్రేషన్ షో రూమ్ లో ఎందుకు...?***

రవాణా వ్యవస్థ ద్వారా ప్రభుత్వానికి భారీగా ఖజానా చేకూరుతుంది. వెహికల్ రిజిస్ట్రేషన్ లతో కోట్లకు సొమ్ము ప్రభుత్వానికి పన్నుగా వస్తాయి. అలాంటిది ఒక్కసారిగా వాహనాలు అమ్మే షో రూమ్ లకు రిజిస్ట్రేషన్ మార్చడంపై చాలా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సీ ఎం దూర దృష్టితోనే ఇదంతా జరిగిందని అంటే అవుననే చెబుతున్నారు నిపుణులు. కొత్త వాహనాల రిజిస్ట్రేషన్లకు అధికారులు ఓ కొత్త నిబంధన తీసుకొచ్చారు. వాహనం కొన్న వ్యక్తి బ్యాంకు అకౌంట్ నంబర్, ఐఎఫ్ఎస్సీ కోడ్ వివరాలను సైతం తీసుకుంటున్నారు. ఒకవేళ ఆన్‌లైన్‌లో ఈ వివరాలను అప్‌డేట్ చేయకపోతే రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన పత్రాలు అప్‌లోడ్ కావట్లేదు. బ్యాంకు అకౌంట్ వివరాలు కూడా కావాలని ఆయా షోరూముల ముందు బోర్డులు పెడుతుండడం గమనార్హం. దీంతో వాహనదారులు ఆందోళనకు గురవుతున్నారు.

***చలాన్ పడగానే అకౌంట్ లో మనీ కట్..?***

బ్యాంక్ అకౌంట్, సంబధిత పత్రాలు జమ చేయాలని అడగటంతో ప్రజల్లో భయాందోళనలు మొదలయ్యాయి. చలానాలు పడగానే బ్యాంకు అకౌంట్ నుంచి డబ్బులు కట్ అయి పోతాయా? అంటూ ప్రశ్నలు తలెత్తుతున్నాయి. బ్యాంకు అకౌంట్ వివరాలను చిరునామా ప్రూఫ్ కోసమే తీసుకుంటున్నామని అధికార వర్గాలు అంటున్నాయి.

***మార్పులు అడ్రస్ కోసమే..?***

రవాణాశాఖ కార్యాలయం, వాహనదారుల ఆర్సీ కార్డులపై ఆయా పాత చిరునామాలే ఉంటున్నాయని, దీంతో వాహనదారులు ఇళ్లు మారితే కొత్త అడ్రస్ నమోదు చేసుకోవడం లేదని చెబుతున్నాయి. యాక్సిడెంట్స్ జరిగినా, ఇతర అవసరమైన వేళల్లో వాహనాల యజమానులను గుర్తించడంలో ఇబ్బందులు ఎదురవుతున్నట్లు అధికార వర్గాలు అంటున్నాయి. అందుకే బ్యాంకు అకౌంట్ వివరాలను తీసుకుంటున్నట్లు చెబుతున్నాయి. బ్యాంకులోనైతే కస్టమర్లు అడ్రస్‌ను అప్‌డేట్ చేసుకుంటారని జవాబిస్తున్నారు.

***ఆర్‌టీఏ ఆదాయ వనరుల సంగతేంటి..?***

రాష్ట్రంలో రవాణా శాఖ (=ూూ) కు వాహనాల రిజిస్ట్రేషన్ ఫీజులు, రోడ్ ట్యాక్స్ ప్రధాన ఆదాయ వనరులుగా ఉన్నాయి. డ్రైవింగ్ లైసెన్సులు, లెర్నర్ లైసెన్సులు జారీ చేయడం, ద్వారా కూడా భారీగా ఆదాయం సమకూరుతోంది. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులపై విధించే చలాన్ల ద్వారా గణనీయమైన ఆదాయం వస్తోంది. వాహనాల ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు, ట్రాన్స్‌ఫర్ ఆఫ్ ఓనర్‌షిప్, పర్మిట్ల జారీ ఫీజులు మరో ఆదాయ మార్గాలు. ప్రతి ఏటా ఆర్‌టీఏ ద్వారా రాష్ట్ర ఖజానాకు వేల కోట్ల రూపాయల ఆదాయం చేరుతోంది.




# సంపాదకీయం..

# మసిపూసి మారేడుకాయ !




మసిపూసి మారేడుకాయ చేయడమంటే ఇదే. దేశంలో ప్రజల ఆకలిబాధలను, పరిస్థితులను,రోదనలను పట్టించుకోకుండా బడ్జెట్ యధావిధిగా ప్రవేశ పెట్టారు. గత 9 ఏళ్లుగా నిర్మలా సీతారామన్ బడ్జెట్ వల్ల దేశంలో మార్పులు ఏమైనా వచ్చాయా అని చర్చిస్తే..వచ్చాయనే చెప్పాలి. దేశంలో ఆర్థిక మందగమనం సాగుతోంది. ప్రజల కొనుగోలు శక్తి తగ్గింధి. నిత్యావసర వస్తువులతో పాటు అన్ని రకాల వస్తువుల ధరలు పెరిగాయి. ముఖ్యంగా ఔషధాల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. కోవిడ్ తరవాత ధరలను పరిశీలిస్తే 200 నుంచి 500 శాతం వరకు ఔషధాల ధరలు పెరిగాయి. సామాన్యులు వైద్యం చేయించుకునే మాటెలా ఉన్నా..మందులు కొనుక్కుని వేసుకునే దిక్కులేకుండా పోయింది. మరి బడ్జెట్ ప్రగతిశీలమైతే ఇవన్నీ ప్రభావం చూపాలి. చూపడం లేదంటే బడ్జెట్‌తో ప్రజలకు ఒరిగిందేమీ లేదని గుర్తించాలి. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో మార్పురావడం లేదు. ప్రజల చేతుల్లో డబ్బులు ఆడడం లేదు. సంపాదించింది తిండికి కూడా సరిపోవడం లేదు. ఇలా నరేంద్రమోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం మరోసారి సామాన్యులను నిజంగానే వంచించింది. ఒకదాని తరువాత ఒకటిగా చోటుచేసుకుంటున్న అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలంటూ ఆర్థిక సర్వే చేసిన హెచ్చరికలను సైతం బేఖాతరు చేసింది. కొద్దిమంది కోటీశ్వరుల ప్రయోజనాలను రక్షించేదిగా మాత్రమే బడ్జెట్ ఉంది. వరుసగా తొమ్మిదవసారి బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తన ప్రసంగంలోఘనంగా చెప్పిన 'సంస్కరణల ఎక్స్‌ప్రెస్' నిర్దాక్షిణ్యంగా సగటుజీవి పైనుండి దూసుకెళ్ళింది. ఫలితం 53,47,315 కోట్ల రూపాయల బడ్జెట్ సామాన్యులను ప్రమాదంలోకి నెట్టింది. కార్పొరేట్లకు, కోటీశ్వరులకు రాయితీలు, వరాల వర్షం కురిపించి నప్పుడు గుర్తుకురాని ఆర్థిక క్రమశిక్షణ కార్మికులకు, రైతులకు, వ్యవసాయ కూలీలకు, మధ్య తరగతి ప్రజానీకానికి మాత్రం గుర్తు చేశారు. దేశంలోని కోటానుకోట్ల జనానికి మేలు చేసేదిలా బడ్జెట్ లేదన్నది ముమ్మాటికీ నిజం. ప్రతిపక్ష సభ్యులు మొదలు, ఆర్థిక సంస్కరణ అభిలాషులు సైతం దీనిని అంగీకరిం చారు. ఫలితంగా వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి, విద్య, వైద్యం, ఆరోగ్యం, సామాజిక సంక్షేమం ఇలా ఒకటేమిటి?అన్ని రంగాల సాధారణ ప్రజానీకానికి సంబంధించిన పథకాల కేటాయింపుల్లో కోతలు పడ్డాయి. చివరికి, మహిళా సంక్షేమం, అభివృద్ధి కోసం కేటాయించే 'జెండర్ బ్జడెట్'కూ నిధులలోనూ కోత పెట్టడం మోడీ సర్కారు తీరుకు నిదర్శనం. దీంతో రానున్న రోజుల్లోనూ నిరుద్యోగం, అధికధరలు, జీవన వ్యయాలు పెరగడం, ఉపాధి కోత వంటి కష్టాలు తప్పవన్న విశ్లేషణలు వినిపిస్తున్నాయి. కేంద్రబడ్జెట్‌లో సామాన్యులకు నేరుగా ప్రయోజనం కల్పించే చర్యలు పెద్దగా లేవు. గత ఏడాదిలో ఆదాయ పన్ను, జీఎస్టీల్లో భారీ కోతలతో ఉపశమనం కల్పించిన ప్రభుత్వం ఈసారి వాటి జోలికి వెళ్లలేదు. అయితే పలు విభాగాల్లో మినహాయింపు లను ఇవ్వడం ద్వారా పరోక్షంగా సాయం చేసేందుకు ప్రయత్నించినట్లు చెప్పుకుంది. అయితే అది ఏమేర ప్రతిఫలిస్తుందన్నది చూడాలి. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆదివారం లోక్‌సభలో ప్రవేశపెట్టిన బ్జడెట్‌లో.. మధ్య తరగతి వారు, చిన్న ఇన్వెస్టర్లకు పలు అంశాల్లో మినహాయింపులను ప్రకటించారు. వ్యవసాయం, విద్య, చిన్న పరిశ్రమలు, ఆరోగ్య రంగం,౹ ÷నాన్షియల్ మార్కెట్లు, ఐటీ రంగం, రవాణా మౌలిక వసతులు, పర్యాటకం, క్రీడా రంగాల ద్వారా సామాన్యులకు పరోక్షంగా ప్రయోజనం కల్పించే చర్యలను మంత్రి వెల్లడించారు. పోటీతత్వం పెంచడంతోనే ఆర్థికవృద్ధిని వేగవంతం చేయగలమని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. ఉత్పాదకతను, పోటీతత్వాన్ని పెంచడం ద్వారా నిలకడగల ఆర్థిక వృద్ధిని వేగవంతం చేయడం, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడం, వారి సామర్థ్యాలను మెరుగుపరచడం, ప్రతి కుటుంబం, సమాజం, ప్రాంతం వృద్ధికి వనరులు, అవకాశాలను పొందేలా చూడటం అనే మూడు 'కర్తవ్యాలు'ను ప్రభుత్వం చేపట్టిందని మంత్రి పేర్కొన్నా.. గత 9 ఏళ్లుగా ఇవేమీ కనిపించడం లేదు. ఏటా కొత్తకొత్త ప్రకటనలతో మభ్య పెట్టడం సాధ్యం కాదని పాలకుల తెలుసుకుంటే మంచిది.

ఈ కర్తవ్యాలను సక్రమంగా నెరవేర్చడానికి సంస్కరణల ఎక్స్‌ప్రెస్ వేగంగా ముందుకు సాగుతుందని వ్యాఖ్యానించారు. గత 12ఏళ్ళుగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల ఫలితమే ఈనాటి అనిశ్చిత పరిస్థితుల్లో కూడా నిలకడగల వృద్ధిని, ఆర్థిక సుస్థిరతను సాధించగలిగామని నిర్మలమ్మ చెప్పుకున్నారు. అయితే ఈ లెక్కలు దేనిని బేరీజు వేసుకుని చెప్పారన్నది అర్థం కావడం లేదు. గ్రామాలకు వెళితే ప్రజల జీవన పరిస్థితులు ఎలా ఉన్నాయో తెలుస్తాయి. వారికి ఇంకా ఉచిత బియ్యం అందిస్తున్నామంటే, వారి అర్థిక పరిస్థితిని గమనించవచ్చు. రైతులు ధాన్యం పండిస్తున్నా గిట్టుబాటు ధరలు దక్కడం లేదు. తిండి గింజలు కొనుక్కోలేక సామాన్యులు విలవిల్లాడుతున్నారు. అయితే కేన్సర్ పేషెంట్లకు ఊరట కలిగించేలా కీలక నిర్ణయం తీసుకున్నారు. కేన్సర్ చికిత్స కోసం విదేశాల నుంచి దిగుమతి చేసుకునే అత్యావశ్యక ఔషధాలపై దిగుమతి సుంకాన్ని మినహాయిస్తారు. దీనిలో భాగంగా 17 రకాల ఔషధాలు ధరలు తగ్గుతాయి. అరుదైన వ్యాధుల చికిత్సకు ఉపయోగించే మరో ఏడు కీలక ఔషధాలపై కూడా దిగుమతి సుంకాలు తగ్గుతాయి. కేన్సర్ చికిత్సలో వాడే మందులు, ఇతర ఔషధాలు, ఆహార పదార్థాలు, పరికరాలపై కూడా సుంకాలు తగ్గుతాయి. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను ఆకళింపు చేసుకోకుండా ఎన్ని బడ్జెట్లు ప్రవేశ పెట్టినా భారత పురోగతి కాగితాలకే పరిమితం అవుతుంది.

## చీరల గురించి కాదు..
# బడ్జెట్‌పై చర్చించండి

**- సోషల్ మీడియా వార్తలపై నిర్మలమ్మ అసహనం**

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి2( వెలుతురు):**
ఏటా బడ్జెట్ వేళ ఆర్థిక కేటాయింపుల పైనే కాకుండా.. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ధరించే చీరల పైనా అందరి దృష్టి ఉంటుంది. ఎందుకంటే ఆమె చేనేతకు సంబంధించిన ప్రత్యేకించిన చీరలను ధరిస్తారు. అలాగే ఎంతో హుందాగా దర్శనమిస్తారు. ఈ సందర్భంగా ఏటా ఆమె ధరించే చీరలపై చర్చ సాగుతూనే ఉంటుంది. దేశ సంస్కృతీ సంప్రదాయాల్ని ప్రతిబింబించేలా ఆమె ఎంచుకునే చీరల పైనా చర్చలు జరుగుతాయి. ప్రతి ఏడాది బడ్జెట్ సమయంలో తన చీరలపై జరుగుతోన్న చర్చలపై ఆర్థికమంత్రి అసహనం వ్యక్తంచేశారు. ప్రతి సంవత్సరం బడ్జెట్రోజు నేను ఏం ధరించబోతున్నా ననే ప్రశ్నలు నాకు ఒత్తిడిగా మారుతున్నాయన్నారు. 'ఎందుకు ఇలా ప్రశ్నలతో వేధిస్తున్నారు? ఒకవేళ బ్జడెట్ ప్రవేశపెట్టేది పురుష మంత్రులైతే వారిని కూడా ఇలాగే వారి దుస్తుల గురించి అడిగేవారా? నేను ధరించే చీరను కూడా బ్జడెట్‌లో ఒక అంశంలా మార్చేస్తున్నారు' అంటూ సీతారామన్ అసహనం వ్యక్తంచేశారు.బడ్జెట్లో ఉన్న అంశాలు ఏమిటి అనే విషయాలను తెలుసుకోవడంపై ప్రజలు దృష్టి పెట్టాలని.. తన చీరలపై కాదని ఆర్థిక మంత్రి పేర్కొన్నారు. ఇటువంటి అనవసర విషయాల గురించి ఆలోచించడం వల్ల ముఖ్యమైన విషయాలపై పట్టు కోల్పోతామన్నారు. కాగా ఆదివారం ప్రవేశపెట్టిన బడ్జెట్ వేళ ఆమె కాంచీపురం చీరలో కన్పించారు. బంగారు, కాఫీ వర్ణం అంచుతో ఉన్న మెజెంటా రంగు చీర, గోల్డెన్ కలర్ బ్లౌజ్, శాలువాతో కన్పించారు. అది తమిళనాడు నేపథ్యం ఉన్న చీర. కొన్ని నెలల్లో ఆ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న వేళ.. ఆమె కాంచీపురం చీరను ఎంచుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది. దీనిపై నెట్టింట చర్చ జరుగుతోన్న సమయంలో నిర్మలా సీతారామన్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం

## బలూచీ ఆత్మాహుతి దాడిలో 50మది మృతి

**- ఇద్దరు మహిళా ఆత్మాహుతి బాంబర్లు పాల్గొన్నట్లు గుర్తింపు**



**ఇస్లామాబాద్,ఫిబ్రవరి2( వెలుతురు):**
పాకిస్థాన్‌లోని బలోచిస్థాన్ ప్రావిన్సులో నరమేధం కొనసాగుతోంది. పాక్ సైన్యం చేపట్టిన ఆపరేషన్‌కు వ్యతిరేకంగా ఆత్మహుతి దాడులు సాగుతున్నాయి. దీంతో ఇప్పటికే వందల్లో మృతి చెందారు. బలూచిలోని 12 వేర్వేరు ప్రాంతాల్లో పెద్దఎత్తున జరుగుతోన్న దాడులకు బాధ్యత వహిస్తూ.. బలోచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ ప్రకటన వెలువరించింది. పాక్ దళాలపై దాడి చేసింది తమ విభాగానికి చెందిన ఇద్దరు మహిళా ఆత్మాహుతి బాంబర్లేనని వెల్లడించింది. వీరిలో 24 ఏళ్ల ఆసిఫా మెంగల్ అనే యువతి చేసిన దాడిలో పాక్ సిబ్బంది సహా 50 మంది మృతి చెందినట్లు తెలిపింది. మరో ఆత్మాహుతి బాంబర్ దాడిలోనూ అనేకమంది ప్రాణాలు కోల్పోయినట్లు పేర్కొంది. అయితే ఆ బాంబర్ పేరును మాత్రం వెల్లడించలేదు. బలోచిస్థాన్ అంతటా భద్రతా దళాలను లక్ష్యంగా చేసుకొని 'హీరోఫ్' పేరుతో రెండో దశ ఆపరేషన్‌ను ప్రారంభించనున్నట్లు బలోచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ ఆదివారం పేర్కొంది. ఈ విషయంపై పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ మాట్లాడుతూ.. ఆత్మాహుతి దాడుల్లో ఇద్దరు మహిళా నేరస్థులు పాల్గొన్నట్లు గుర్తించామన్నారు. ఈ దాడులపై బలోచిస్థాన్ ముఖ్యమంత్రి సర్ఫరాజ్ బుగతీ స్పందించారు. పాకిస్థాన్ భద్రతా దళాలు 40 గంటలుగా ఉగ్రవాద ఏరివేత చర్యలు కొనసాగిస్తున్నాయని.. ఇందులోభాగంగా ఇప్పటివరకు 140 మందికి పైగా వేర్పాటువాదులను మట్టుబెట్టాయని వెల్లడించారు. స్థానిక పౌరుల వేషధారణలో ఉన్న బలోచ్ రెబల్స్ పాఠశాలలు, బ్యాంకులు, మార్కెట్లు, ఆసుపత్రులలోకి ప్రవేశించి కాల్పులకు తెగబడుతున్నారని పాక్ మిలిటరీ తెలిపింది. ఏదైనా నగరం లేదా వ్యూహాత్మక స్థావరాన్ని స్వాధీనం చేసుకోవడానికి బలోచ్ రెబల్స్ ప్రయత్నాలు చేస్తున్నాయని.. అయితే వాటిని తమ దళాలు సమర్థవంతంగా తిప్పికొడుతున్నాయని పేర్కొంది.

## మరింతగా దిగివస్తున్న బంగారం ధరలు

**- 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,51,530కి చేరిక**

**- 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,38,900**

**- రూ.3 లక్షలకు చేరుకున్న కిలో వెండి ధర**



**హైదరాబాద్,ఫిబ్రవరి2( వెలుతురు):**
బంగారం, వెండి ధరలు పెట్టుబడిదారులకు చుక్కలు చూపిస్తున్నాయి. ఇటీవలి కాలంలో భారీగా పెరిగిన వెండి, బంగారం ధరలు గత నాలుగైదు రోజులుగా అంతే స్థాయిలో పతనమవుతున్నాయి. ఆల్ టైమ్ గరిష్టానికి చేరుకున్న బంగారం, వెండి ధరల్లో భారీగా లాభాల స్వీకరణ జరుగుతుండడమే దీనికి కారణంగా కనిపిస్తోంది. కొనుగోలుదారులకు ఆనందాన్ని కలిగించకున్నా కొంతమేర దిగివస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఫిబ్రవరి సోమవారం ఉదయం 9:30 గంటల సమయంలో హైదరాబాద్ బులియన్ మార్కెట్లో 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర రూ.1,51,530కి చేరింది. నిన్నటి ధరతో పోల్చుకుంటే ఏకంగా 9,050 రూపాయలు తగ్గింది. ఇక, 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,38,900కి చేరింది. నిన్నటి ధరతో పోల్చుకుంటే 8,300 రూపాయలు తగ్గింది. ఇక, దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి రేటు రూ.1,51,680కి చేరుకోగా, 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ ధర రూ.1,39,050కి చేరుకుంది.మరోవైపు ఇటీవల భారీగా పెరిగిన వెండి కూడా వేగంగా పతనమవుతోంది. ఐదు రోజుల క్రితం రూ.4.25 లక్షలకు చేరిన కిలో వెండి కొద్ది రోజుల్లోనే తిరిగి రూ.3 లక్షలకు చేరుకుంది. నిన్నటి ధరతో పోల్చుకుంటే కిలోకు రూ.50 వేల మేర తగ్గింది. హైదరాబాద్‌లో కిలో వెండి ధర ప్రస్తుతం రూ.3 లక్షలుగా ఉంది. దేశ రాజధాని ఢిల్లీలో కూడా కిలో వెండి ధర రూ.3 లక్షలుగా ఉంది.

## బైక్‌పై పడ్డ జెసిబి వాహనం

**- ఘటనలో బాలుడు దుర్మరణం**

**వికారాబాద్,ఫిబ్రవరి2( వెలుతురు):**
వికారాబాద్ జిల్లాలో పెను విషాదం చోటుచేసుకుంది. జేసీబీని తీసుకెళుతున్న ట్రక్కు.. బైక్‌పై బోల్తాపడిన ఘటనలో ఓ బాలుడు మరణించాడు. బాలుడి తండ్రి తీవ్రంగా గాయపడ్డాడు. పోలీసులు తెలిపిన పూర్తి వివరాల్లోకి వెళితే.. ధారూరు మండలం కొండాపూర్ కలాన్ నుంచి 8 ఏళ్ల రిత్విక్ తన తండ్రి లాలయ్యతో కలిసి బైక్‌పై వికారాబాద్ వెళు తున్నాడు. బైక్ వెనకాలే స్కూటీపై రిత్విక్ తల్లి మేఘన, చెల్లెలు ఫాలో అవుతున్నారు. వికారాబాద్ సమీపంలోని బుగ్గ రామేశ్వర ఆలయం మలుపులో ఊహించని విషాదం చోటుచేసుకుంది. జేసీబీని తీసుకెళుతున్న ట్రక్కు మలుపు వద్ద అదుపుతప్పి.. బైక్‌పై బోల్తా పడింది. దీంతో రిత్విక్ అక్కడికక్కడే చనిపోయాడు. లాలయ్య కాలు విరిగింది. స్కూటీపై వెళ్తున్న తల్లీకూతుళ్లకు కూడా స్వల్ప గాయాలయ్యాయి. ప్రమాదాన్ని గుర్తించిన స్థానికులు వెంటనే స్పందించి.. హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఘటనా స్థలాన్ని పరిశీలించిన పోలీసులు.. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. ట్రక్కు డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగానే ఈ ప్రమాదం జరిగిందని ప్రాథమిక దర్యాప్తులో తెలిసింది. ట్రక్కు డ్రైవర్ తాగి ఉన్నాడన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రిత్విక్ మృతితో ఆ కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

## రేబిస్ వ్యాక్సిన్ వికటించి పాప మృతి

**- విచారణ చేపడతామన్న ఆర్‌ఎంవో**

**కామారెడ్డి,ఫిబ్రవరి2( వెలుతురు):**
యాంటీ రేబిస్ వ్యాక్సిన్ వికటించి చిన్నారి మృతి చెందింది. ఈ ఘటన కామారెడ్డిలో చోటుచేసుకున్నది. చిన్నారి మృతి ఘటనపై విచారణ చేపడుతామని ఆర్‌ఎంవో సంతోష్ తెలిపారు.

ఉదయం 11.30 గంటలకు దవాఖాన నుంచి బయటికి వెళ్లారని, ప్రైవేట్ దవాఖానకు సుమారు 2.30 గంటలకు వెళ్లారని ఈ మధ్యలో ఏమి జరిగిందో విచారణ చేసిన తర్వాత చెప్పగలమని ఆయన పేర్కొన్నారు. రెండు డోస్‌లు వేసినప్పుడు పాప బాగానే ఉన్నదని, మూడో డోస్ వేసినప్పుడు కూడా బాగానే ఉన్నదని తెలిపారు. విచారణ తరువాతే పూర్తి వివరాలు వెల్లడిస్తామని చెప్పారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. కామారెడ్డి మండలం కొటాల్‌పల్లికి చెందిన అర్చన-రమేశ్ దంపతులు కామారెడ్డిలోని అయ్యప్ప నగర్‌కాలనీలో నివాసముంటున్నారు. వీరికి బాబు, పాప ఉన్నారు. జనవరి 25న ఇంటి ఎదుట ఆడుకుంటుండగా రెండున్నరేండ్ల క్రితిక్ సారాను కుక్క కరిచింది.

కుటుంబ సభ్యులు వెంటనే కామారెడ్డి ప్రభుత్వ దవాఖాన తరలించగా, ఇంజెక్షన్ ఇచ్చారు. ఆదివారం మూడో డోస్ ఇప్పించడానికి చిన్నారిని జీజీహెచ్‌కు తీసుకొచ్చారు. డోస్ తీసుకోగానే చిన్నారి అపస్మారక స్థితికి చేరగా, వెంటనే ప్రైవేట్ దవాఖానకు తరలించగా అప్పటికే చిన్నారి మృతి చెందింది. వైద్యుల నిర్లక్ష్యంతోనే చిన్నారి మృతి చెందిందని కుటుంబ సభ్యులు, బంధువులు ఆగ్రహం వ్యక్తంచేస్తూ ఆందోళనకు దిగారు. దవాఖానలోని ఫర్నిచర్, అద్దాలను ధ్వంసం చేశారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు అక్కడికి చేరుకొని బాధిత కుటుంబీకులకు నచ్చజెప్పినా వినిపించుకోకుండా సుమారు రెండున్నర గంటలపాటు ఆందోళన చేశారు.

## మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో విస్తృత బందోబస్తు


**- పట్టణ పరిధిలో పలు గ్రామాల్లో విస్తృత తనిఖీలు**




**మేడ్చెల్,ఫిబ్రవరి2( వెలుతురు):**
రానున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. యెల్లంపేట్, రావల్కోల్, రాజబొల్లారం తండా మున్సిపాలిటీ పరిధిలో విస్తృత బందోబస్తు ఏర్పాట్లు చేపట్టినట్లు మేడ్చల్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ తెలిపారు. ఇందులో భాగంగా మేడ్చల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది, దుండిగల్ పోలీస్ సిబ్బంది, జోనల్ ఫోర్స్‌తో కలిసి రావల్కోల్ గ్రామ పరిధిలో వాహనాల తనిఖీలు, ఫుట్ ప్యాట్రోలింగ్ నిర్వహించినట్లు తెలిపారు. అనుమానాస్పద కదలికలపై నిఘా ఉంచి వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేశామని పేర్కొన్నారు.ప్రజల్లో భద్రతాభావాన్ని పెంపొందించడంతో పాటు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఉండేందుకు విజిబుల్ పోలిసింగ్ చేపట్టినట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు. సామాజిక మాధ్యమాల్లో రెచ్చగొట్టే విధంగా పోస్టులు పెడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

## కేసీ తండాలో విషాదం

**- ఆడుకుంటూ వెళ్లి చెరువులో పడి ఇద్దరు బాలల మృతి**



**రంగారెడ్డి,ఫిబ్రవరి2( వెలుతురు):**
మహేశ్వరం మండల కేంద్రంలోని కేసీ తండాలో విషాదం చోటు చేసుకుంది. ఆడుకుంటున్న ఇద్దరు బాలురు కేసీ తండా సమీపంలోని కొత్వాల్ చెరువులో పడి ప్రాణాలు కోల్పోయారు. కేసీ తండాకు చెందిన జటావత్ రిషి, బద్రీనాథ్ అనే ఇద్దరు బాలురు ఆటలాడుకుంటూ చెరువు సమీపానికి వెళ్లారు. అక్కడ ప్రమాదవశాత్తు చెరువులో పడిపోయారు. వారి కుటుంబ సభ్యులు, స్థానికులు ఇచ్చిన సమాచారంతో వెంటనే పోలీసులు, రెస్క్యూ టీమ్ సంఘటన స్థలానికి చేరుకున్నారు. చెరువులో గాలింపు చర్యలు చేపట్టిన బృందం కొద్దిసేపటికే ఇద్దరి మృతదేహాలను వెలికితీసింది. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. ఈ దుర్ఘటనతో కేసీ తండా ప్రాంతంలో విషాద ఛాయలు అలముకున్నాయి. చిన్నారుల మరణంతో తల్లిదండ్రులు, బంధువులు శోకసంద్రంలో మునిగిపోయారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ మనోహర్ సస్పెన్షన్ను వెంటనే ఎత్తివేయాలి

**వెలుతురు ఫిబ్రవరి 02 హైదరాబాద్ :**
నిజాయితీపరుడైన ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ మనోహర్ సస్పెన్షన్ను వెంటనే ఎత్తివేయాలని సీనియర్ ప్రొఫెసర్ కె.చక్రధర్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో కోఠిలోని బి.సి.సాధికారత సంస్థ (BCCE) భవన్ లో యూనివర్సిటీ టీచర్స్ & డెమోక్రటిక్ ఆల్ టీచర్స్ అసోసియేషన్ (DATA) వారు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి డాటా రాష్ట్ర అధ్యక్షులు ప్రో. మోహినుద్దీన్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా 47మంది యూనివర్సిటీ టీచర్స్కు సిఏఎస్ క్రింద రావలసిన ప్రమోషన్లను వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. యూనివర్సిటీలలో నెలకొన్న మొత్తం ఖాళీల భర్తీ కోసం వెంటనే నోటిఫికేషన్ ను విడుదల చేయాలని, ఇష్టా రాజ్యంగా వ్యవహరిస్తున్న యూనివర్సిటీ వీసీలను తొలగించాలన్నారు. పాఠశాల స్థాయి నుండి యూనివర్సిటీ స్థాయి వరకు నాణ్యమైన విద్యను అందించడానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలో పనిచేస్తున్న టీచింగ్ -నాన్ టీచింగ్ సిబ్బందికి యు.జి.సి. నియమ నిబంధనల ప్రకారం జీతభత్యాలు అందడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సీనియర్ ప్రొఫెసర్ కె.ఎస్




చక్రధర్ మాట్లాడుతూ, ఒక యూనివర్సిటీలో టీచర్ గా ఉన్న వీ.సి నియంతగా వ్యవహరించడాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ చర్య ప్రజాస్వామికంగా, అన్యాయంగా అభివర్ణించారు. ప్రజాస్వామిక వాదులందరూ దీన్ని ఖండించాలని కోరారు. ఈ సమావేశంలో ప్రొఫెసర్ వెంకట్ దాస్ మాట్లాడుతూ, ప్రొఫెసర్లను సస్పెండ్ చేస్తూ ప్రభుత్వం యూనివర్సిటీల పరువు తీస్తున్నారంటూ, సస్పెన్షన్ అక్రమం ఏకపక్షపాతమైనదని మండిపడ్డారు. మనోహర్ సస్పెన్షన్ తర్వాత రాష్ట్రంలో ఉన్న యూనివర్సిటీలన్ని స్పందించాయని, విద్యార్థులు ఆందోళనలు చేస్తున్నారని తెలిపారు. యూనివర్సిటీలలో నెలకొన్న మొత్తం ఖాళీల భర్తీ కోసం వెంటనే నోటిఫికేషన్ ను విడుదల చేయాలని, ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ మనోహర్ సస్పెన్షన్ను వెంటనే ఎత్తివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ ప్రొఫెసర్ వెంకట్ దాస్ డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ప్రొఫెసర్ శ్రీనివాసులు మాట్లాడుతూ, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో యూనివర్సిటీల పరిస్థితి దయనియమైన స్థితిలో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. భారతదేశ చరిత్రలోనే టీచర్స్ అసోసియేషన్ కు అధ్యక్షుడి హోదాలో పనిచేసిన ప్రొఫెసర్ ని సస్పెండ్ చేసిన దాఖలాలు ఏ రాష్ట్రంలో లేవన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఉస్మానియా యూనివర్సిటీ యొక్క పోరాట స్ఫూర్తిని గుర్తుచేశారు. ప్రభుత్వానికి చాలా విషయాల్లో చిత్తశుద్ధి లేదని మండిపడ్డారు. యూనివర్సిటిల ఆత్మగౌరవాన్ని కాపాడుకోవడం, ప్రొఫెసర్లను రక్షించుకోవడం విద్యార్థులతో పాటు ప్రజలపై కూడా బాధ్యత అని గుర్తుచేస్తూ, ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ మనోహర్ సస్పెన్షన్ను వెంటనే ఎత్తివేయ్యాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ప్రో. కే శ్రీనివాసులు, ప్రో. అన్వర్ ఖాన్, ప్రో. కే. వై. రత్నం, ప్రో. వెంకటదాసు, వొలిగి ప్రభాకర్, ప్రో.ఎం.నరసయ్య, ప్రో. ఎం స్వామి దాసు, ఓయూ ప్రొఫెసర్లు.రామచందర్, మాధురి శశికళ, గన్నారపు సరోజ తదితరులు పాల్గొన్నారు.

# వైద్య ఆరోగ్య శాఖ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

**- జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి.**



**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 02:** జిల్లాలోని అన్ని ఆసుపత్రులలో విధులు నిర్వహిస్తున్న వైద్యాధికారులు , వైద్య సిబ్బందికి రూపొందించిన డైరీ ఎంతగానో ఉపయోగపడుతుందని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి అన్నారు. సోమవారం కలెక్టెట్ సమావేశ మందిరంలో జిల్లా వైద్య ,ఆరోగ్య శాఖ హైదరాబాద్ వారి డైరీ, క్యాలెండర్ ను డిఆర్ఓ ఈ వెంకటాచారి, డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ వెంకటి లతో కలసి కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో డైరీ, క్యాలెండర్ అలాగే ఆ శాఖకు సంబంధించిన అన్ని ఆరోగ్య కార్యక్రమాలపై పూర్తిగా, సవివరంగా సామాన్య ప్రజానీకానికి అర్థమయ్యే రీతిలో పూర్తి సమాచారం రూపొందించారని ఈ సందర్భంగా అభినందించారు. ఈ డైరీ ఆశా కార్యకర్త నుండి, సూపర్వైజర్ స్టాఫ్, మెడికల్ ఆఫీసర్స్, సీనియర్ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్, ప్రోగ్రామ్ ఆఫీసర్స్ కు అందరికీ ఉపయోగకరంగా ఉందని అన్నారు . ఈ డైరీలో ప్రతి నెల వారిగా జరిగే ఆరోగ్య దినోత్సవాల సమగ్ర సమాచారాన్ని పొందుపరిచారని సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీబి ఆఫీసర్ డాక్టర్ చల్లాదేవి, జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ శ్రీధర్, డా: శ్రీకళ, డా: సాయిబాబా , మాస్ మీడియా అధికారి జక్కుల రాములు , జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ మనోహర్ సస్పెన్షన్ ఎత్తివేయాలి

**బషీర్ బాగ్ వెలుతురు 2 ఫిబ్రవరి :**
ఉస్మానియా యూనివర్సిటి ప్రొఫెసర్ మనోహర్ సస్పెన్షను వెంటనే ఎత్తివేయాలని యూనివర్సిటీ టీచర్స్, డెమోక్రటిక్ ఆల్ టీచర్స్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. హైద్రాబాద్, కోఠి లోని బిసిసిఈ భవన్ లో డెమోక్రటిక్ ఆల్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రౌండేబుల్ సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమంలో పలు యూనివర్సిటీ ల ప్రొఫెసర్లు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..సిఏఎస్ క్రింద ఉస్మానియా యూనివర్సిటీ విసి 47 మంది యూనివర్సిటీ టీచర్ల ప్రమోషన్లు నిరాకరించడం దుర్మార్గపు చర్యగా వర్ణించారు. వెంటనే 47మంది టీచర్ల ప్రమోషన్లు కల్పించాలని కోరారు. ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న యూనివర్సిటీ విసిని తొలగించి, ప్రొఫెసర్ మనోహర్ సస్పెన్షను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. యూనివర్సిటీలలో ఉన్న మొత్తం ఖాళీల భర్తీ కోసం వెంటనే నోటిఫికేషన్లు విడుదల చేయాలన్నారు. ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలల్లో పనిచేస్తున్న టీచింగ్ నాన్ టీచింగ్ సిబ్బందికి యుజిసి నియమ నిబంధనల ప్రకారం జీతభత్యాలు అందడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## యాపరాల హనుమాన్ జాతర ఉత్సవాల్లో ప్రత్యేక పూజలు చేసిన గ్రామ సర్పంచ్ మెగావత్ రాజ్యలక్ష్మి లక్ష్మణ్ నాయక్, ఉపసర్పంచ్ వార్డు సభ్యులు





**మంచాల వెలుతురు ఫిబ్రవరి 2:**
రంగారెడ్డి జిల్లా మంచాల మండలం పటేల్ చెరువు తండా గ్రామంలో యాపరాల హనుమాన్ జాతర ఉత్సవాల సందర్భంగా గ్రామ సర్పంచ్ మెగావత్ రాజ్యలక్ష్మి లక్ష్మణ్ నాయక్ దంపతులు ఉప సర్పంచ్ వార్డు సభ్యులు కలిసి వ్యాపారాల ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజ లు చేసి హనుమాన్ జాతర ఉత్సవాలుఘనంగా నిర్వహించారు అనంతరం కాంగ్రెస్ పార్టీ మం చాల మండలం కిసాన్ సెల్ అధ్యక్షుడు కావలి బుగ్గ రాములు ముదిరాజ్ మండలం నాయకుడు రావుల భాష ఆరుట్ల గ్రామ ఇందిరమ్మ కమిటీ సభ్యుడు కంబాలపల్లి బుగ్గరాములు జిల్లానాయ కుడు వెదిరె వెంకటరమణారెడ్డి ఇబ్రహీంపట్నం నియోజకవర్గం వైయస్సార్ మాధగోని జంగయ్య గౌడ్ హనుమాన్ కు ప్రత్యేక పూజలు చేశారు గిరిజనులు తన సంప్రదాయం ప్రకారం దేవాలయం వద్దనే వంటావార్పు చేసుకుని వన భోజనాలు చేశారు ఈకార్యక్రమంలోఉపసర్పంచ్ రాజునాయక్ వార్డు సభ్యులు అర్జున్ నాయక్ యాపరాల హనుమాన్ దేవాలయం చైర్మన్ మెగావత్ రాందాస్ నాయక్ ఉపాధ్యాయుడు మెగావత్ రఘునాయక్ మాజీ సర్పంచ్ మెగావత్ మోహన్ నాయ క్ శ్రీధర్ నాయక్ తండ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# మంచాల గ్రామంలో ఇబ్రహీంపట్నం సాన్వి హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**- ఉచిత వైద్యశిబిరంలో వైద్యపరీక్షలు చేయించుకొని వైద్యశిబిరాన్ని ప్రారంభించిన గ్రామ సర్పంచ్ ఏర్పుల మానస వినయ్**



**మంచాల వెలుతురు ఫిబ్రవరి 2:**
మంచాల గ్రామంలో ఇబ్రహీంపట్నం సాన్వి హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు ముందుగా మంచాల గ్రామ సర్పంచ్ ఏర్పుల మానస వినయ్ ఉచిత వైద్య శిబిరంలో వైద్యపరీక్షలు చేయించుకొని వైద్య శిబిరాన్ని ప్రారంభించారు ఈ ఉచిత వైద్యశిబి రంలో వైద్య పరీక్షలు చేయించుకున్న ప్రజలకు ఈఉచితంగా మందులు పంపిణీ చేశారు ఈ కా ర్యక్రమంలో గ్రామసర్పంచ్ ఏర్పుల మానసావినయ్ ఉపసర్పంచ్ పందుగుల లింగంగౌడ్ వార్డు సభ్యులు సాన్వి హాస్పిటల్ యజమాన్యం డాక్టర్ సంగీత గైనకాలజిస్ట్ డాక్టర్ వినీత్ ఫ్యామిలీ ఫిజీషియన్ మేనేజింగ్ డైరెక్టర్ హాస్పిటల్ మానేజర్ అభిషేక్ మార్కెటింగ్ మానేజర్ విక్రమ్ హాస్పి టల్ సిబ్బంది తదితరులుపాల్గొనారు.

# డా. ఏ.ఎస్. రావు నగర్ కాలనీ సమస్యలపై ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి వినతి

**- ప్రజా సమస్యలపై సానుకూల స్పందన అధికారులతో చర్యలకు ఆదేశాలు**



**ఏఎస్ రావు నగర్ ఫిబ్రవరి 2 వెలుతురు:**
డా. ఏ.ఎస్. రావు నగర్ కాలనీకి చెందిన నివాసులు, స్థానిక నాయకుడు సోమశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాలనీలో నెలకొన్న పలు ప్రజా సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. హుడా పార్క్ సమీపంలో ప్రజల అవసరాల కోసం జీహెచ్ఎంసీ ద్వారా ప్రజా మరుగుదొడ్ల నిర్మాణానికి స్థలం కేటాయించాలని ప్రతినిధులు కోరారు. అలాగే డా. ఏ.ఎస్. రావు నగర్ ప్రవేశ ద్వారం4 వద్ద పాదచారులు, వాహనాల రాకపోకలకు అనుకూలంగా ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయాలని, ప్రవేశ ద్వారం3 వద్ద ఉన్న ట్రాఫిక్ జంక్షన్లో అన్ని వైపులా జీబ్రా లైన్లు మరియు స్టాప్ లైన్లు మార్కింగ్ చేయాలని వినతిపత్రం అందజేశారు. ఈ అంశాలపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. ప్రజా మరుగుదొడ్ల నిర్మాణానికి సంబంధించి వెంటనే డిప్యూటీ కమిషనర్ను ఫోన్ ద్వారా సంప్రదించి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ మేరకు ఈ రోజు మధ్యాహ్నం 2:30 గంటలకు కాలనీ నివాసులను డిప్యూటీ కమిషనర్ కలవనున్నట్లు వెల్లడించారు. మిగిలిన సమస్యలపై సంబంధిత శాఖ అధికారులతో త్వరలో సమావేశం ఏర్పాటు చేసి, తగిన పరిష్కారాలు అందిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కాలనీ సమస్యలపై స్పందించిన ఎమ్మెల్యేకు, సమావేశాన్ని సమన్వయం చేసిన సోమశేఖర్ రెడ్డికి కాలనీ నివాసులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా డా ఉమర్ ఆలీషా జన్మదిన వేడుకలు

**బషీర్ బాగ్ వెలుతురు 2 ఫిబ్రవరి :**
శ్రీ విశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం నవమ పీఠాధిపతి డాక్టర్ ఉమర్ ఆలీషా స్వామి వారి 60వ జన్మదిన వేడుకలు హైదరాబాద్ పీఠం సభ్యులు కొంపల్లిలోని కండ్లకొయ్య గ్రామంలోని హనుమాన్ ఆలయం ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విచ్చేసిన పీఠాధిపతి డాక్టర్ ఉమర్ ఆలీషా స్వామి వారికి పీఠం సభ్యులు ఘన స్వాగతం పలికారు. తొలుత స్వామి వారికి కోలాటంతో స్వాగతం పలికి, ఆలయ అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతించి, పూలతో ఏర్పాటు చేసిన మార్గంలో స్వామిని సభ వద్దకు ఆహ్వానించారు. అనంతరం హనుమాన్ ఆలయ అర్చకులు సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఈశ్వర లింగానికి పీఠాధిపతి డాక్టర్ ఉమర్ ఆలీషా స్వామి వారితో ప్రత్యేక అభిషేకం చేయించి, పూజలు నిర్వహించి వేద ఆశీర్వాదాలు అందించారు. వేదికనలంకరించిన ఉమర్ ఆలీషా స్వామి పూర్వ పీఠాధిపతుల చిత్రపటాలకు పూల మాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేశారు. తదుపరి ఏర్పాటు చేసిన జన్మదిన కేకును స్వామి కట్ చేసి సభ్యులకు పంపిణీ చేశారు. కొంపల్లి పీఠం సభ్యులు పీఠంతో ఉన్న తమ తమ అనుభవాలను పంచుకున్నారు. ఈ జ్ఞాన చైతన్య సభకు సూర్యలత వ్యాఖ్యాతగా వ్యవహరించారు. సప్తమ పీఠాధిపతి రచించిన గీతం పీఠం సభ్యురాలు సన్నిబోయిన వరలక్ష్మి ఆలపించి సభికులను అలరింపజేసింది. పీఠం సభ్యుడు



ఎస్.చిన్నబ్బాయి మాట్లాడుతూ గురుశిష్యుల అనుబంధం గురించి సభకు తెలియజేశారు. పీఠం సభ్యుడు గుర్రాల వెంకటేష్ మాట్లాడుతూ స్వామి వారికి సేవ చేసుకోవడం చాలా ఆనందంగా ఉందని, ప్రతి గురువారం ఆరాధన చేస్తూ ఉంటామని తెలిపారు. తాత్విక బాలవికాస్ చిన్నారి ప్రణీత్ గురుశిష్యుల ప్రేమతత్వం గురించి ముద్దు ముద్దుగా మాట్లాడిన మాటలు అందరినీ మంత్రముగ్దులను చేశాయి. చిన్నారి వర్షిణి పాడిన పాట అద్భుతంగా ఉందని అందరూ ప్రశంసించారు. తాత్విక బాలవికాస్ చిన్నారి భక్తుడు ఎలా ఉండాలి అని చెప్పిన విషయం పెద్దలను ఆలోచింపచేసింది. చిన్నారి మోక్ష చేసిన నృత్యం ఆహుతులను ఆకట్టుకుంది. తాత్విక బాలవికాస్ చిన్నారులు ప్రదర్శించిన దృశ్యరూప నాటకం చూపరులను ఆకర్షించింది. పీఠం ఆస్థాన అవధాని యర్రంశెట్టి ఉమా మహేశ్వరరావు మాట్లాడుతూ జ్ఞాన తత్వం ద్వారా స్వామి ఆశీస్సులు పొందవచ్చని తెలిపారు. పీఠాధిపతి డాక్టర్ ఉమర్ ఆలీషా స్వామి వారి 60వ జన్మదినోత్సవం సందర్భంగా స్వామి వారి గురించి ప్రసంగించారు. పీఠం సభ్యులు ఏర్పాటు చేసిన భారీ కేక్ కట్ చేసి తాత్విక బాలవికాస్ చిన్నారులకు పంపిణీ చేశారు. పర్యావరణ పరిరక్షణ కోసం చిన్నారులకు ఎకో ఫ్రెండ్లీ పెన్నులను అందజేశారు. నవమ పీఠాధిపతి డాక్టర్ ఉమర్ ఆలీషా జన్మదినం సందర్భంగా 60 సంవత్సరాల ఆయన జీవిత పయనంపై నిర్మించిన లఘుచిత్రాన్ని సభలో ప్రదర్శించారు. అనంతరం స్వామి వారికి భక్తులు పుష్ప గుచ్ఛాలను, పూల మొక్కలను, బహుమతులను అందజేశారు. భక్తులు ఉమర్ ఆలీషా స్వామి వారికి అందజేసిన సన్మాన పత్రాన్ని అవధాని యర్రంశెట్టి ఉమా మహేశ్వరరావు చదివి వినిపించారు. అనంతరం పీఠాధిపతి డాక్టర్ ఉమర్ ఆలీషా స్వామి వారు మాట్లాడుతూ భక్తులకు స్వామి వారి యొక్క 60 సంవత్సరాల జీవిత కాలంలో జరిగిన పలు సంఘటనలు, విశేషాలు, అగాధాలను పంచుకున్నారు. స్వామి చేతుల మీదుగా హారతి ఇచ్చారు. భక్తులందరూ స్వామి వారి ఆశీస్సులు పొంది తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పిఠాపురం, నాగులపల్లి, ఉప్పరగూడెం, ఇసుకపల్లి సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన భక్తులందరికీ సభ్యులు భోజన కార్యక్రమం నిర్వహించారు.

## ఓసి ల హక్కుల సాధనకు 23 న ఓసి ల మహా ధర్నాకు చలో ఢిల్లీ కి భారీగా తరలి రావాలని కోరారు

***ఓసి సామాజిక సంక్షేమ సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు పిలుపు.***

**బషీర్ బాగ్ వెలుతురు 2 ఫిబ్రవరి :**
ఓసి ల హక్కుల న్యాయమైన డిమాండ్ల సాధనకు ఈనెల 23 న ఓసి జేఏసీ ఆధ్వర్యంలో ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద జాతీయ స్థాయి ఓసి ల మహాధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఓసి సామాజిక సంక్షేమ సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు తెలిపారు. ఆదివారం కరీంనగర్ జిల్లా శంకరపట్నం, మానకొండూర్, సైదాపూర్ మండలాల వివిధ ఓసి కుల సంఘాల రాష్ట్ర జిల్లా నాయకుల నాయకుల తో కలిసి ఈనెల 23 న ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద నిర్వహించే ఓసి ల మహా ధర్నా విజయవంతం చేయాలని ఓసి జేఏసీ ఆధ్వర్యంలో సన్నాహక సభ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఓసి సామాజిక సంక్షేమ సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ఉన్న అగ్రకుల పేద సామాజిక వర్గాలలోని పేద విద్యార్థినీ విద్యార్థులు , రైతులు , మహిళలకు విద్యా ఉద్యోగ ఉపాధి రాజకీయ విషయాల్లో జరుగుచున్న అన్యాయాన్ని




పరిష్కరించుకునే దిశగా అన్ని వర్గాల ప్రజల పక్షాన దేశం నడి ఒడ్డున జరుగుచున్న ఈ మహాధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని ధర్నా నిరసన కార్యక్రమం ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు కను విప్పు కలిగే విధంగా ఉంటుందని రామారావు తెలియజేశారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల పటిష్ట అమలుకు ప్రత్యేక జాతీయ కమిషన్ ఏర్పాటు చేయాలని, ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్ జారీకి షరతుల్లేని 5 ఏండ్ల కాలపరిమితి కలిగి ఉండాలని, ఈడబ్ల్యూఎస్ అర్హతకు వార్షికాదాయ పరిమితి 10 లక్షలకు పెంచాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలను వర్తింప చేయాలని, ప్రస్తుతం 50 శాతం పెంచకుండా ఉన్న రిజర్వేషన్లలో ఓసి లకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు అన్ని రాష్ట్రాల్లో సంపూర్ణంగా అమలు చేయాలని, రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని, రైతులు పండించిన పంటలకు రైతే ధర నిర్ణయించే భాగస్వామ్యం ఉండే చట్టం తేవాలని, రైతులకు రైతు భీమా వర్తించే పరిమితిని 70 సంవత్సరాలకు పెంచాలని పోలాడి రామారావు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఓసి జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పెండ్యాల రాంరెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఏనుగు చొక్కా రెడ్డి, ఉమ్మడి జిల్లా రెడ్డి సంఘాల నేత, ఓసి ఐకాస రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చింతిరెడ్డి రమణా రెడ్డి, కర్కఅనంత రెడ్డి తణుకు ప్రభాకర్, కలకుంట్ల సత్యనారాయణరావు, కలకంట్ల శేషు, గౌతం శర్మ ,సర్పంచ్ బొల్లెడ్ల కమలా జగన్ రెడ్డి, ఇప్పలపల్లి నూతన రెడ్డి సంఘం అధ్యక్షుడు గీట్ల సంపత్ రెడ్డి, అంబాల్ పూర్ రెడ్డి సంఘం అధ్యక్షుడు గుజ్జుల సంజీవ రెడ్డి, గీట్ల ఆనందరెడ్డి, పాశం శ్రీదర్ రెడ్డి, చింతి రెడ్డి అన్నా రెడ్డి ,గీట్ల సంజీవరెడ్డి, జేఏసీ రాష్ట్ర,జిల్లా నాయకులు పోల్సాని పీతాంబర రావు, యాళ్ల వెంకట్ రెడ్డి, మర్రి రాజిరెడ్డి, జనగామ దేవేందర్ రావు, పారిపెల్లి రాజిరెడ్డి, సంగసాని లింగారెడ్డి, కొక్కిరాల శ్రీనివాస్ రావు, గాజర్ల మల్లా రెడ్డి, కొత్త వెంకట్ రెడ్డి, దేవరాజుల మనోహర్ శర్మ, గర్రెపల్లి శంకర్ లింగం తదితరులు వివిధ మండలాల నాయకులు పాల్గొన్నారు.

# ఆరుట్ల గ్రామంలో శ్రీశ్రీశ్రీ వేణుగోపాలస్వామి జాతర బ్రహ్మోత్సవాల సందర్భంగా వేణుగోపాల స్వామి రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది

***వేణుగోపాల స్వామికి ప్రత్యేక పూజలు చేసిన గ్రామ సర్పంచ్ మానిపాటి శోభా కుమార్, ఉపసర్పంచ్ నూకంరాజు ముదిరాజ్, వార్డు సభ్యులు***

**మంచాల వెలుతురు ఫిబ్రవరి 2:**
రంగారెడ్డి జిల్లా మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ వేణుగోపాలస్వామి జాతర బ్రహ్మో త్సవాల సందర్భంగా ముందుగా ఆరుట్ల గ్రామ సర్పంచ్ మానిపాటి శోభ ఉప సర్పంచ్ నుకం రా జు ముదిరాజ్ వార్డు సభ్యులు గ్రామపెద్దలు కలిసి వేణుగోపాలస్వామికి ప్రత్యేక పూజలు చేసి ర థోత్సవం ప్రారంభిం చారు ఆరుట్ల గ్రామ వీధుల్లో వేణుగోపాలస్వామి రథోత్సవం ఆటపాటలతో అంగరంగ వైభవంగా కొనసాగింది ఈకార్యక్రమంలో గ్రామపంచాయితీవార్డు సభ్యులు పంది శేఖ ర్ కొండిగారి శ్రావణ్ ఆనంగళ్ళ జగన్నాథం మంకు మమతా వినోద్ మంద మాధవి మోహన్ రెడ్డి పున్నంరాము రావులజంగయ్య మానిపాటి భానుప్రసాద్ మాడుగుల బాలమణి కృష్ణగౌడ్ మొర్రి పద్మ ఐలయ్య మహమ్మద్ ఇమ్రాన్ ఖాన్ లాలగారి మన్నెమ్మ సాతిరి సత్యం సహకార బ్యాంక్ మాజీ చైర్మన్ లువెదిరె హన్మంత్ రెడ్డి
మొద్దు సికిందర్ రెడ్డి మాజీ సర్పంచ్ లు కొంగర వి ష్ణువర్ధ న్ రెడ్డి అనంగళ్ల యాదయ్య మాజీ ఎంపీటీసీలు చీరాల రమేష్ కావలి శ్రీనివాస్ ముదిరాజ్ ఇబ్ర హీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్ మాజీ డైరెక్టర్ జానీపాషా మాజీ ఉపసర్పంచ్ పాండాల జంగయ్యగౌడ్.ప్రజాసంఘాల నాయకుడు కంబాలపల్లి భాస్కర్ కాంగ్రెస్ పార్టీ మంచాల మండలం కిసాన్ సెల్ అధ్యక్షుడు కావలి బుగ్గరాములు ముదిరాజ్ మండలం నాయకుడు రావు లభాష అంతటి రాజు గౌడ్ ఇందిరమ్మ



ఆరుట్ల గ్రామంలో వేణుగోపాల స్వా మి జాతర రథోత్సవంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ మానిపాటి శోభా కు మార్ ఉప సర్పంచ్ నూకరాజు ముదిరాజ్ వార్డుసభ్యులు



ఆరుట్ల వేణుగోపాల స్వామి జాతర రథోత్సవంలో మహిళల కోలాటం ఆటలు



ఆరుట్ల వేణుగోపాల స్వామి జాతర రథోత్సవంలో పాల్గొన్న గ్రామస్తులు

కమిటీ సభ్యుడు కంబాలపల్లి బుగ్గరాములు జిల్లానాయ కుడువెదిరె వెంకట రమణారెడ్డి వైయస్సార్ మాధగోని జంగయ్యగౌడ్ గ్రామపెద్దలు మాడుగుల కృష్ణగౌడ్.కొంగర వెంకట్ రెడ్డి లొంగరీ మారయ్య దంటు మధుసూదన్ రెడ్డి వెదిరే రమణారెడ్డి ప్రజాప్రతినిధులు మాజీప్రజా ప్రతినిధులు భక్తులు తదితరులు పాల్గొన్నారు

# ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు విద్యపై అవగాహన

**- ప్రముఖ న్యాయవాది ఎంఏ రహీం**






**గుండాల ఫిబ్రవరి 2 (వెలుతురు):** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రం లోని ఆదర్శ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు ఉన్నత విద్య పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ హైకోర్టు న్యాయవాది ఎంఏ రహీం ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలంటే గొప్ప చదువులు చదివి చదువుకునే సమయంలో వారి యొక్క టైం టేబుల్ ను నిర్వహించుకుని చదవాలని అన్నారు. ఉన్నత చదువులు చదివిన వారు ఉద్యోగాలు చేయాలంటే గ్రామీణ ప్రాంతాల్లో చదివిన వారే ఐఏఎస్ ఐపీఎస్ ఆఫీసర్లుగా ఉద్యోగాలు చేస్తున్నారని గుర్తు చేశారు. నీ చదువు నీపై ఆధారపడి ఉంటుందని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రాములు, వైస్ ప్రిన్సిపల్ రమేష్, ఉపాధ్యాయులు దశరథ, రాజేష్, రమేష్, శ్రీమాన్, రాజు, మహేష్, పి ఈ టి మహేష్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# వెలుతురు నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

**- అనతి కాలంలోనే ప్రజాధరణ పొందిన వెలుతురు దినపత్రిక**



**గుండాల ఫిబ్రవరి 2(వెలుతురు):**
పత్రికలు ప్రజా సమస్యల పరిష్కారానికి వారధిగా నిలవాలని మరిపడిగా గ్రామ సర్పంచ్ గూడెపు కుమార్ అన్నారు. సోమవారం రోజున వెలుతురు దినపత్రిక రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..నిర్భయంగా నిజాలను నిరూపిస్తూ అక్రమాలను వెలుగులోకి తీసుకువచ్చే పత్రికలకే ఎల్లప్పుడూ ప్రజాదరణ ఉంటుందన్నారు.కొద్ది కాలంలోనే వెలుతురు పత్రిక ప్రజల్లో మంచి గుర్తింపు సాధించిందని ప్రశంసించారు.ఇదే విధంగా ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి,అధికారులను మరియు ప్రజాప్రతినిధులను అప్రమత్తం చేస్తూ ప్రజల ఆదరణను మరింతగా పొందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మరిపడిగా గ్రామం సర్పంచ్ గూడెపు కుమార్, వార్డు నెంబర్లు అనంతుల సోమయ్య, యాదండ్ల ఆండాలు, గ్రామ ప్రజలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# దంతూరి అంజమ్మకు నివాళులర్పించిన రామన్నపేట బార్ అసోసియేషన్ సభ్యులు



**వలిగొండ వెలుతురు న్యూస్ ఫిబ్రవరి 02:** మండలం దాసిరెడ్డిగూడెం గ్రామంలో రామన్నపేట సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ దంతూరి సత్తయ్య తల్లి దంతూరి అంజమ్మ దశదినకర్మకు హాజరై నివాళు లర్పించిన రామన్నపేట బార్ ఆసోసియేషన్ అధ్యక్షులు ఎండి.మజీద్, ఆలిండియా లాయర్స్ యూనియన్(ఐలు) రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి. అనంతరం వారు మాట్లాడుతూ అంజమ్మ మృతి కుటుంబానికి తీరని లోటని తెలిపారు,వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు యాపాల కృష్ణారెడ్డి,ఏజీపీ సుక్కశ్రవణ్ కుమార్,కేమ రామదాసు,బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు యాదాసు యాదయ్య,పాల్వంచ జగతయ్య,కొండూరు బాలరాజు, కూనూరు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# చిట్యాల మున్సిపాలిటీలో రాజకీయాల్లో నూతన ఒరవడి

**- చదువుకున్న యువత చూపు బిఆర్ఎస్ పార్టీ వైపు**



**నార్కట్ పల్లి వెలుతురు ఫిబ్రవరి 02:** మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న చిట్యాల మున్సిపాలిటీలో రాజకీయ వాతావరణం వేడెక్కుతోంది. ప్రజలతో పాటు చదువుకున్న యువత కూడా స్పష్టమైన నిర్ణయం తీసుకుంటూ బిఆర్ఎస్ పార్టీ వైపు అడుగులు వేస్తున్నారు, ఇటీవలే కాలంలో బీటెక్ పూర్తి చేసి ప్రస్తుతం వివిధ కాంపిటీటివ్ పరీక్షలకు సిద్ధమవుతున్న మున్సిపాలిటీలోని 11వ వార్డుకు చెందిన మారగోని రమేష్ కుమార్తె మారగోని తేజస్విని ఈ రోజు నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి చిరుమర్తి లింగయ్య సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి, పదేళ్ల పాలనలో యువతకు విద్య, ఉద్యోగాలు, సంక్షేమ పథకాల ద్వారా బలమైన భవిష్యత్తు చూపిన పార్టీ బిఆర్ఎస్ మాత్రమేనని యువత గ్రహించి బిఆర్ఎస్ లో చేరుతున్నారని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. మాటలకే పరిమితమైన రాజకీయాలకు కాకుండా, పనితీరుతో నమ్మకం సంపాదించి పదేళ్ల కాలంలో హైదరాబాద్ లాంటి మహా నగరాన్ని విశ్వవ్యాప్తం చేసి తెలంగాణ కీర్తిని దేశమంతా చాటిన కేసీఆర్ పార్టీని ఎంచుకున్నానని తేజస్విని తెలిపింది. చదువుకున్న యువత బిఆర్ఎస్ వైపు రావడం పార్టీ విధానాలకు లభిస్తున్న ప్రజా మద్దతుకు స్పష్టమైన నిదర్శనమని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి అన్నారు. చిట్యాల మున్సిపాలిటీలో కేసీఆర్ హయంలో తాము చేసిన అభివృద్ధి ద్వారానే ప్రజలు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు, అబద్ధపు హామీలు, అమలుకాని ఆరు గ్యారెంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజా సమస్యల పరిష్కారంలో విఫలమై, ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకొని, పాలకులపై అసంతృప్తి పెరుగుతున్న తరుణంలో బిఆర్ఎస్ పార్టీపై ప్రజలు, యువత చూపుతున్న ఆదరణ విశ్వాసం రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో మాకు వెయ్యి ఏనుగుల బలాన్ని ఇచ్చిందని ఆయన అన్నారు..

# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం ఎమ్మెల్యే వేముల వీరేశం





**నార్కట్ పల్లి వెలుతురు ఫిబ్రవరి 02** :చిట్యాల మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా 01, 04, 05, 06 వార్డుల్లో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రజా సంక్షేమ పాలనకు నాంది పలికింది కాంగ్రెస్ పార్టీయేనని స్పష్టం చేశారు. చిట్యాల పట్టణ అభివృద్ధి, మౌలిక సదుపాయాల విస్తరణ, పేదల సంక్షేమం, యువతకు ఉపాధి అవకాశాలు, మహిళల ఆర్థిక భద్రత వంటి అంశాల్లో కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన కార్యాచరణతో ముందుకు సాగుతుందని తెలిపారు. రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు, మహిళలు, పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొని ప్రచారాన్ని విజయవంతం చేశారు.

# ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తే ఊరుకోం

**- పేదలకు ఉపాధిని దూరం చేస్తున్న మోడీ ప్రభుత్వం పై గ్రామీణ ప్రజలు తిరగబడాలి.**

**- వ్యకాస జిల్లా ఉపాధ్యక్షులు జలల పెంటయ్యకాస జిల్లా ఉపాధ్యక్షులు జలల పెంటయ్య.**





**రామన్నపేట వెలుతురు న్యూస్ ఫిబ్రవరి 02:** గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ గ్రామీణ పేదలకు ఉపాధిని దూరం చేస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాన్ని గ్రామీణ స్థాయిలో ప్రజలు తిప్పికొట్టాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జల్లెల పెంటయ్య పిలుపునిచ్చారు. వ్య.కా.స-సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక సుభాష్ సెంటర్ లో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వికసిత్ భారత్-జి-రామ్-జి చట్టాన్ని వ్యతిరేకిస్తూ నిరసన తెలపడం జరిగింది. ఈ సందర్బంగా మాట్లాడు వామపక్ష పార్టీల పోరాట ఫలితంగా యుఎపి-1 ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని పేరు మార్చి రాష్ట్రాలకు 40 శాతం వాటా పెంచడంతో ఉపాధి కూలీలకు చేసిన పనికి ఇప్పటికే సకాలంలో వేతనం రాక ఇబ్బంది పడుతున్నారు.మూలిగే నక్కపై తాటికాయ చందంగా ఇప్పుడు మోడీ ప్రభుత్వ తీరుతో ఉపాధి హామీ పథకం పూర్తిగా ధ్వంసం అయ్యే ప్రమాదం ఉందన్నారు.కొమ్మాయిగూడెం గ్రామంలో ఉపాధి కూలీలతో నిరసన తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా కార్యదర్శి వనం ఉపేందర్,సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు గొరిగే సోములు,మాజీ వైస్ ఎంపిపి నాగటి ఉపేందర్,మండల కమిటి సభ్యులు భావండ్లపల్లి బాలరాజు, శానకొండ వెంకటేశ్వర్లు,తాళ్లపల్లి జితేందర్,గోగులింగస్వామి,నాగు నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

# మోత్కూర్ మున్సిపాలిటీని బిఆర్ఎస్ కైవసం చేసుకోవాలి

**- తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్.**



**మోత్కూర్ ఫిబ్రవరి 02 (వెలుతురు న్యూస్):** మోత్కూరు మున్సిపాలిటీపై బీ.ఆర్.ఎస్ జెండాను ఎగరవేయడమే తమ లక్ష్యమని తుంగతుర్తి మాజ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ అన్నారు.సోమవారం మోత్కూరు మున్సిపాలిటీలోని 12 వార్డులకు సంబంధించిన అభ్యర్థుల జాబితాను అధికారికంగా ప్రకటిస్తూ, వారికి బి-ఫారాలను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ నాయకులు కేటీఆర్, హరీష్ రావు, కెసిఆర్, ప్రజల్లోకి వెళితే మున్సిపల్ ఎన్నికల్లో ఓటమి తప్పదని భయపడి, కాంగ్రెస్ ప్రభుత్వం ఫోన్ టాపింగ్ పేరుతో నోటీసులు జారీ చేసి ఇబ్బందులకు గురిచేస్తోందని మండిపడ్డారు.కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో రోజురోజుకు అసంతృప్తి పెరుగుతుందని, ఈ పరిస్థితులను అనుకూలంగా మార్చుకుని, కారు గుర్తుపై ఓట్లు వేసేలా చేయగలిగితే విజయం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ హయాంలో ప్రారంభమైన అభివృద్ధి పనులు కూడ గత రెండు సంవత్సరాలుగా పూర్తి చేయలేదని ఆరోపించారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో అమలైన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేరవేసే బాధ్యతను నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో నిర్వర్తించాలని సూచించారు. ప్రకటించిన అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించి, మున్సిపాలిటీపై బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరవేయాలని పిలుపునిచ్చారు. అనంతరం బుజిలాపురం గ్రామానికి చెందిన కొందరు కాంగ్రెస్ కార్యకర్తలు టిఆర్ఎస్ పార్టీ లో చేరారు. ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థుల్లారా రండి చదవండి విజేతగా నిలవండి బహుమతి పొందండి

**- శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్**





**తిరుమలగిరి (సాగర్) వెలుతురు న్యూస్. ఫిబ్రవరి 2:** శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ మిషన్ 10వ తరగతిలో భాగంగా తిరుమలగిరి పీఎం శ్రీ జిల్లా పరిషత్ పాఠశాల లో సోమవారం చదువుకో తెలంగాణా బాగా చదవండి 2. 2కోట్లు నగదు బహుమతి పొందండి అనే కార్యక్రమం ఏర్పాటు చేసారు. ఇందులో భాగంగా తెలంగాణ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ప్రతిభవంతులైన విద్యార్థులను గుర్తించి వారిని చదువుపై మరింత శ్రద్ధ పెట్టేలా ప్రోతహించి మరియు లక్ష్యాలను సాధించే దిశగా మార్గానిర్దేశం చేసే గొప్ప కార్యక్రమం. ఇది లిశ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్లి వారు తలపెట్టిన గొప్ప యజ్ఞం విద్యార్థులరా రండి బాగా చదవండి విజేతగా నిలవండి. తెలంగాణ రాష్టంలో ప్రభుత్వ పాఠశాలలో అత్యునత మార్కులతో స్టేట్ ఫస్ట్ వచ్చిన వారికీ 5ఐదు లక్షల నగదు బహుమానం రెండవ స్థానం పొందిన వారికీ 3మూడు లక్షల బహుమానం ప్రతి జిల్లా టాపర్ కి 2రెండు లక్షల నగదు బహుమానం 119 నియోజక వర్గాలల్లో ప్రతి నియోజకవర్గం టాపర్ కి 1లక్ష నగదు బహుమానం 612 మండలాల్లో ప్రథమ స్టానికి పొందిన విద్యార్థికి 10వేల నగదు బహుమానం ఈ కార్యక్రమంలో మండల విద్య అధికారి కొనమంచిలి శ్రీనివాస్ శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ మేనేజర్ భాస్కర్ వారి సహాయకులు పాఠశాల ఉపాధ్యాయులు లక్ష్మి రం వినయ్ కుమార్ సరోజినీ దేవి పద్మ కేజీబీవీ సిబంది బీవ్లారాణి విమల కొర్ర శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# నాయి బ్రాహ్మణులు అన్ని రంగాల్లో రాణించాలి

**- నోపా క్యాలెండర్ ఆవిష్కరణకు అపూర్వ స్పందన**

**- ఇల్లందు ,కొత్తగూడెం, పాల్వంచ ,భద్రాద్రి లో ఆవిష్కరణ**







**వెలుతురు భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి/ పాల్వంచ ఫిబ్రవరి 02:**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పాల్వంచ, ఇల్లందు, భద్రాచలంలో ఆవిష్కరణలు నోపా అధ్యక్షులు ఎలమందల కృష్ణ ప్రసాద్ నేతృత్వంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి పలు ప్రాంతాల్లో నోపా క్యాలెండరు ఆవిష్కరణలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పాల్వంచలో తూముల సదానందం అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన శ్రీ భ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామి అన్నపురెడ్డి ఆలయ చైర్మన్ మల్లెల నరసింహారావు మాట్లాడుతూ, నాయి బ్రాహ్మణులు, విద్య, ఆర్థిక, రాజకీయ పరంగా ఎదగాలని ఈ అంశాలపై కృషి చేస్తున్న నోపా ను కొనియాడారు, విశిష్టతిథిగా హాజరైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గౌరవ అధ్యక్షులు కొమరవెల్లి రవీందర్ మాట్లాడుతూ నాయి బ్రాహ్మణులకు విద్య, ఉద్యోగ రంగాలలో ఉపాధి అవకాశాలు మెండుగా ప్రభుత్వాలు అందించాలని ఫెడరేషన్ ఏర్పాటు చేసి సంక్షేమం కోసం కృషి చేయాలని కోరారు, నోపా ఉపాధ్యక్షులు లింగంపల్లి దయానంద్ మాట్లాడుతూ గత 13 సంవత్సరాలుగా నాయి బ్రాహ్మణుల ఆత్మగౌరవ ప్రతీకగా క్యాలెండర్ ని తీస్తున్నామని దీని ద్వారా అన్ని రంగాలలో నిష్ణాతులైన వారితో సమన్వయ సంబంధాలు ఏర్పడుతూ జాతి పురోభివృద్ధికి తోడ్పడుతుందన్నారు. ఇల్లెందులో ఆవిష్కరణ పట్టణ అధ్యక్షులు అవుదుర్తి నవీన్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా సీనియర్ నాయకులు జి వి భద్రం మాట్లాడుతూ వివిధ రంగాలలో స్థిరపడిన యువకులు నాయి బ్రాహ్మణ సమాజ అభివృద్ధి కోసం నో పా ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. భద్రాచలంలో టౌన్ అధ్యక్షులు వల్లోజు కుమారస్వామి అధ్యక్షతన భద్రాద్రి ఆలయ సమీపంలో ఆవిష్కరించడం జరిగింది. ఆవిష్కరణ అనంతరం నాయి బ్రాహ్మణ సమాజంలో వివిధ రంగాల్లో ప్రతిభ సాధించిన వారిని ఘనంగా సన్మానించి, భవిష్యత్ తరాలకు మీ సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నోపా బాధ్యులు జంపాల యాకయ్య, తక్కెళ్ళపల్లి వీరభద్రం,నేలపోగుల దుర్గయ్య, మరియు నాయి బ్రాహ్మణ సేవా సంఘ నాయకులు మాదారపు వెంకటేశ్వర్లు, పుల్లారావు, చందర్లపాటి సైదులు, స్వరాజ్యం, మంత్రి, మణికుమార్,మహేష్, గుడివాడ శ్రీనివాస్, ఉదయ్, శ్రీకాంత్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# కేక్ తినిపించి పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్పిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య





**నార్కట్ పల్లి వెలుతురు ఫిబ్రవరి 02:** నకిరేకల్ పట్టణ కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకుడు ఆవిరెండ్ల జనార్ధన్ మరియు నార్కట్ పల్లి మండలంలోని మాండ్ర గ్రామానికి చెందిన పంగ గోపి గారి జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

# సీనియర్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయించాలి

**- TSUTF మండల అధ్యక్షుడు దర్శనం వెంకన్న**



**మోత్కూర్, ఫిబ్రవరి 2,(వెలుతురు న్యూస్):** సీనియర్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని కోరుతూ ఈనెల 5న చలో ఢిల్లీలో జరిగే జంతర్ మంతర్ మార్చ్ టు పార్లమెంట్ కార్యక్రమం విజయవంతం చేయాలని యుటిఎఫ్ మండల అధ్యక్షుడు దర్శనం వెంకన్న ఆదివారం ప్రాంతీయ కార్యాలయం నందు జరిగిన విలేకరుల సమావేశంలో కోరారు. ప్రధాన కార్యదర్శి అన్నారం సత్తయ్య మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయులకు సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఓటు హక్కు కల్పించాలని, పిఆర్సి కమిటీతో చర్చించి నివేదికలను పరిశీలించి మెరుగైన పిఆర్సిని ప్రకటించాలని, సకాలంలో డి.ఎల్ ఇవ్వక 5 డి ఏ లు పెండింగ్ లో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పలయ్య బుగ్గయ్య మల్లేశం రవికుమార్ శ్రీను క్రాంతి ఉమేష్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# మునుగోడు మండల కేంద్రంలో వెలుతురు తెలుగు దినపత్రిక నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

**మునుగోడు ఫిబ్రవరి 02 ( వెలుతురు):** మునుగోడు మండల కేంద్రంలో గ్రామపంచాయతీ, విద్యుత్ కార్యాలయం మరియు వివిధ పాఠశాలల్లో వెలుతురు తెలుగు దినపత్రిక నూతన క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది.











## ఆది జాంబవ ధర్మ సమాజం ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా తాళ్లపల్లి లింగం ఎన్నిక



**హైదరాబాద్ ఫిబ్రవరి 2,వెలుతురు:** ఆది జాంబవ ధర్మ సమాజం ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా తాళ్లపల్లి లింగం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు కిన్నర సిద్ధార్థ చేతుల మీదుగా ఆయనకు నియామక పత్రాలను అధికారికంగా అందజేశారు. ఈ సందర్భంగా తాళ్లపల్లి లింగం మాట్లాడుతూ, ఆది జాంబవ ధర్మ సమాజం అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఆది జాంబవంతుడి మహనీయమైన జీవితం, త్యాగాలు, ధర్మ మార్గాన్ని ప్రతి గ్రామానికి, ప్రతి కుటుంబానికి చేరవేయడానికి నిరంతరం కృషి చేస్తామని స్పష్టం చేశారు. ముఖ్యంగా ఆది జాంబవ జీవిత చరిత్రను యువతకు పరిచయం చేయడం ద్వారా సమాజంలో ఆత్మగౌరవం, ఐక్యతను పెంపొందించడమే తమ సంకల్పమని అన్నారు. అదేవిధంగా ప్రతి ప్రాంతంలో ఆది జాంబవంతుడి ఆలయాల నిర్మాణం కోసం పోరాటం చేస్తామని, అవసరమైతే ప్రభుత్వ స్థాయిలోనూ, ప్రజా ఉద్యమాల రూపంలోనూ తమ స్వరం వినిపిస్తామని తెలిపారు. సమాజానికి సంబంధించిన సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర, జిల్లా నాయకులతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు, ఆది జాంబవ ధర్మ సమాజ సభ్యులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని తాళ్లపల్లి లింగానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన నాయకత్వంలో సమాజం మరింత బలోపేతం అవుతుందని పలువురు ఆశాభావం వ్యక్తం చేశారు.



## హయత్ నగర్ నారాయణ విద్యార్థిని విద్యార్థులు నాసా 2025-26 లో ప్రపంచ వ్యాప్తంగా ప్రతిభ చాటారు




**హయత్నగర్ వెలుతురు ఫిబ్రవరి 02:** హయత్నగర్ నారాయణ పాఠశాల విద్యార్థులు అన్ని రంగాలలో ప్రతిభను చాటుతూ నారాయణ విద్యాసంస్థల కీర్తి ప్రతిష్ఠలను విశ్వ-వ్యాప్తం చేస్తున్నారు. 2025-26 లో లైవ్ ఇన్ ఏ హెల్త్ స్పేస్ పోటీ పరీక్షకుగాను ప్రపంచవ్యాప్తంగా నిర్వహించగా అందులో బంగ్లాదేశ్, బల్గేరియా, కెనడా, ఐస్లాండ్, ఇండియా, ఇండోనే-షియా, పాకిస్థాన్, పేరూ, రామేనియా, టర్కీ, యునైటెడ్ స్టేట్స్ వంటి - దేశాలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. ఈ వీటిలో సృజనాత్మకత వినూత్న పని ఎన్.ఎస్.ఎస్. (నాసా) (ప్రాజెక్టులో) హయత్నగర్ బ్రాంచ్ నారాయణ స్కూల్ 6వ తరగతి. సిరివెన్నెల, అక్షయ, కీసరి అక్షర , శ్రీజ, సాయిధన్య, లక్షిత, త్రివేద, ఉమశ్రీవిద్యలు ప్లాంటింగ్ ద రెడ్ డెసర్ట్స్ పేరుతో, బి. క్రితిరెడ్డి, జెస్సిక, కందుల అక్షథ యశశ్రీ సౌమిక, ఆరాధ్య, పల్లవి, సాన్వికలు తానా హార్వెస్ట్ పేరుతో బి-చైత్ర, సెలస్టియల్ గ్రీన్స్ అనే ప్రాజెక్టులను రూపొందించారు. ఇందుకు గాను నారాయణ పాఠశాల విద్యార్థులకు 2025-26లో లైవ్ ఇన్ ఏహెల్త్ ప్లేస్ డిజైన్ పోటిల్లో ద్వితీయ బహుమతులు సాదించారు. ఈ సందర్భంగా అత్యద్భుత ప్రతిభ చాటిన విద్యార్థులను ఉపాధ్యాయులను హయత్ నగర్ నారాయణ పాఠశాలల జీఎం. గోపాల్ రెడ్డి , ఏజీఎం రవీంద్రబాబు ఘనంగా సత్కరించి అభినంధించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థిలోను ప్రతిభ దాగి ఉంటుందని, వారి నైపుణ్యాన్ని బయటికి తీస్తే వారు ప్రతిభావంతులుగా మారుతారని చెప్పారు. ఈ కార్యక్రమంలో నారాయణ పాఠశాలలోని హయత్నగర్ బ్రాంచ్ ప్రిన్సిపాల్ లావణ్యరెడ్డి, అకాడమిక్ డీన్ శ్రీనివాస్, మంజుల R&D శివరంజని, జూ సుజన్ రాథోడ్ , ప్రసాద్,NASA ఇంచార్జ్ జిపోరా, A.O చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మంచాల తెలంగాణ పబ్లిక్ స్కూల్ ని సందర్శించిన విద్యాకమిషన్ సభ్యురాలు జోష్ణరెడ్డి



**మంచాల వెలుతురు ఫిబ్రవరి 2:** మంచాల మండలం కేంద్రంలోతెలంగాణ పబ్లిక్ పాఠశాలలో జూనియర్ కళాశాలలో టీపీఎస్ ని ర్మాణంపనులను పరిశీలించినవిద్యా కమిషన్ సభ్యురాలు జోష్నారెడ్డి ఎంఎస్ డిఎంసి సభ్యులు అనంతరం సమావేశం సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో సూచనలు సలహాలు ఇవ్వ డంజరిగింది ఈ కార్యక్రమంలోటిపిఎస్ ప్రధానోపాధ్యాయులు ఆర్ నారాయణ రెడ్డి జూనియర్ కాలేజ్ బాధ్యులు మరి యుజెడ్పిహెచ్ఎస్ గర్ల్స్ ప్రధానోపాధ్యాయురాలు ఝాన్సీరాణి ప్రాథమిక పాఠశాలప్రధానోపాధ్యాయురాలు రుబియానా ఉపాధ్యాయులుసుజన నారాయణరెడ్డి ఎస్ఎంసి సభ్యులు అశ్వాలబాల్ రాజ్ గడ్డంసుధాకర్ విజయ కోడూరు వెంకటేష్ బెల్లంపల్లి శ్రీనివాసరెడ్డి జక్కాచంద్రశేఖర్ ఏర్పుల సురేష్ ఎలమోని గీత గుంటిరాధిక ఓరుగంటి లావణ్య ఓరుగంటి మ మత గ్యార సంకీర్తన ఇస్లావత్ సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడు మండలంలోని 18 గ్రామాలలో కుమ్మరి గ్రామశాఖ కమిటీలు ఏకగ్రీవంగా ఎన్నిక



**మునుగోడు ఫిబ్రవరి 02 వెలుతురు:** మునుగోడు మండలంలోని మార్కెట్ యార్డ్ నందు మునుగోడు నియోజకవర్గ కుమ్మరి సంఘం కన్వీనర్ సిలువేరు సత్తయ్య అధ్యక్షతన,మండల కన్వీనర్ భూపాల్ మరియు కో-కన్వీనర్ల కొరుపోలు అశోక్, సైదులు, ఎరుకొండ అంజయ్య ఆధ్వర్యంలో మునుగోడు మండలంలోని వివిధ గ్రామాలకు సంబంధించిన కుమ్మరి గ్రామ కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏడుకొండల వెంకటేశం,యువత విభాగం రాష్ట్ర అధ్యక్షులు ఏరుకొండ శ్రీనివాసులు, విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు ఖమ్మంపాటి సత్యనారాయణ,జిల్లా కో-కన్వీనర్ గంగాధర్ వెంకటేశ్వర్లు,రాజకీయ కన్వీనర్ చిలివేరు దుర్గయ్య హాజరయ్యారు. అలాగే జిల్లా కమిటీ సభ్యులు ఆమంచి వెంకటేశ్వర్లు, చిట్టిమల్లు ఆంజనేయులు, బత్తుల కృష్ణయ్య,సాగర్ నియోజకవర్గ అధ్యక్షులు ఎలిజాల వెంకన్న,నకరికల్ నియోజకవర్గ అధ్యక్షులు నిమ్మనగోటివెంకన్న,మునుగోడు మండలం యువత విభాగం కన్వీనర్ ఏడుకొండల రవితేజ,పులిపల్పుల గ్రామ సర్పంచ్ ఖమ్మంపాటి జ్యోతి వెంకటేశ్వర్లుతో పాటు గ్రామాల నుండి అధిక సంఖ్యలో కుమ్మరి సంఘ సభ్యులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో మునుగోడు మండలంలోని గ్రామ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర, జిల్లా నాయకులు మాట్లాడుతూ త్వరలోనే మునుగోడు మండల పూర్తి కమిటీని ఏర్పాటు చేస్తామని తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన జర్నలిస్టు కుమారుడు

- పరామర్శించిన టిడబ్ల్యూజేఫ్ రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య మరియు ఖమ్మం జిల్లా కార్యదర్శి నాన బాల రామకృష్ణ, జిల్లా కోశాధికారి ఆర్వపల్లి నగేష్
- భరోసాను కల్పించిన టి.డబ్ల్యూ.జె.ఎఫ్ హెచ్ -2843 నాయకత్వం సభ్యులు





**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 02:** గత నెల 28 వ తారీఖున సిద్దిపేట జిల్లా, చిన్న కోడూరు రహదారిపై జరిగిన కారు యాక్సిడెంట్ లో, టీబీజేఏ ఖమ్మం జిల్లా అధ్యక్షులు సామ్రాట్ గుప్తా తనయుడు తర్షిత్ తేజ కు, తొడ బొక్క విరిగి అత్యవసర సర్జరీ జరిగింది. సర్జరీ అనంతరం రాష్ట్ర వ్యవస్థాపకులు కన్వీనర్ మామిడి సోమయ్య మరియు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి నానబాల రామకృష్ణ, కోశాధికారి అర్వపల్లి నగేష్, టీబీజేఏ నగర అధ్యక్షులు వి.ఆర్.ఎం ఛానల్ వెంకట్, హైదరాబాద్ నాగోల్ లోనీ పవన్ సాయి ఆర్థోపెడిక్ హాస్పిటల్ లో తర్షిత్ తేజను పరామర్శించడం జరిగింది. మామిడి సోమయ్య, ఖమ్మం జిల్లా నాయకులు డాక్టర్ శ్రీనివాస్ గౌడ్ నీ సంప్రదించి, ఆపరేషన్ జరిగిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆపరేషన్ విజయవంతం చేయటానికి తాము ఎంతో శ్రమపడినాము అని డాక్టర్ తెలిపారు. డాక్టర్ శ్రీనివాస్ గౌడ్ కి టిడబ్ల్యూజేఎఫ్ జర్నలిస్ట్ యూనియన్ తరుపున కృతజ్ఞతలు తెలియజేశారు. మామిడి సోమయ్య మాట్లాడుతూ, భవిష్యత్తులో మన యూనియన్ సభ్యులకు ఎవరికైనా అనుకోని సంఘటనలు జరిగిన ఎడల ఇప్పుడు తర్షిత్ తేజకు ఏ విధంగా అయితే ఆర్థికంగా మనోధైర్యాన్ని కల్పించామో, అదే విధంగా ప్రతి యూనియన్ సభ్యునికి అండగా ఉంటామని వారు భరోసాను కల్పించారు. తర్షిత్ తేజ త్వరగా కోలుకోవాలని యధావిధిగా మళ్లీ తిరిగి పాఠశాలకు వెళ్లాలని వారు ఆకాంక్షించారు. ఇదే సమయంలో ఆపదలో ఉన్నటువంటి మన కుటుంబ సభ్యుడు సామ్రాట్ గుప్తా కుటుంబానికి ఆర్థికంగా, మన యూనియన్ తరుపున సహకారం అందించిన సభ్యులందరికీ మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలిపారు.

## తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధినేత ఎమ్మెల్సీ శ్రీ తీన్మార్ మల్లన్న గారి చేతుల మీదుగా బీఫారం అందుకున్న కౌన్సిలర్ అభ్యర్థి గట్టు మొగలయ్య ముదిరాజ్

- 5 వ వార్డ్ లో కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలి



**చౌటుప్పల్ వెలుతురు న్యూస్ ఫిబ్రవరి 2 :** చౌటుప్పల్ మున్సిపాలిటీ (తంగడపల్లి) పరిధిలోని 5 వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా గట్టు మొగలయ్య ముదిరాజ్ తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టీఆర్పీ) తరపున నామినేషన్లు దాఖలు చేసి సోమవారం రోజున నేడు పార్టీ అధినేత ఎమ్మెల్సీ శ్రీ తీన్మార్ మల్లన్న గారి చేతుల మీదుగా బి ఫారం అందుకోవడం జరిగింది ఈ సందర్భంగా శాసనమండలి సభ్యులు శ్రీ తీన్మార్ మల్లన్న గారు మాట్లాడుతూ ప్రజా సమస్యలపై పోరాటానికి సిద్ధంగా ఉన్న అభ్యర్థులతో చౌటుప్పల్ మున్సిపాలిటీలో బలమైన పోటీకి టీఆర్పీ సిద్ధమైందని అన్నారు మల్లన్న అవినీతికి వ్యతిరేకంగా, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ఈ ఎన్నికల్లో పార్టీ ముందుకు సాగనుందని చౌటుప్పల్ మున్సిపాలిటీలో మార్పు కోరుకునే ప్రజల ఆశలకు ప్రతినిధిగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఈ ఎన్నికల్లో బలమైన పాత్ర పోషించబోతోందనీ పేర్కొంటూ వార్డు ప్రజలు కత్తెర గుర్తుపై ఓటు వేసి తెలంగాణ రాజ్యాధికార పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఆర్పి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సుధాగాని హరి శంకర్ గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఉమ్మడి నల్గొండ ఇంచార్జ్ వట్టే జానయ్య యాదవ్, రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ బంధారపు నరసయ్య గౌడ్, రాష్ట్ర నాయకులు తిరుమణి నాగరాజు గౌడ్, జెట్ట కృష్ణ , వేణు కుమార్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు .

## సకాలంలో ఓ పాజిటివ్ రక్త కణాలు అందజేసిన ఓరుగంటి మల్లేష్ గుప్త



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (వెలుతురు) జనవరి 2** కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన మంజీర(45) కు అత్యవసరంగా ఓ పాజిటివ్ తెల్ల రక్త కణాలు అవసరమని యశోద వైద్యశాల వైద్యులు సూచించడంతో వారి కుటుంబ సభ్యులు ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు కు తెలియజేయడంతో వెంటనే స్పందించి ఐవిఎఫ్ నాయకులు ఓరుగంటి మల్లేష్ సహకారంతో తెల్ల రక్త కణాలను సకాలంలో అందజేయడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ రక్తదాత ఓరుగంటి మల్లేష్ ఇప్పటివరకు 26 సార్లు రక్తదానం చేయడం జరిగిందని, ఆపదలో ఉన్నవారికి సకాలంలో రక్తాన్ని అందజేయడం కోసం ఎంత దూరమైనా వెళ్తూ సొంత ఖర్చులతో సకాలంలో రక్తాన్ని అందజేస్తూ నేటి సమాజానికి ఆదర్శంగా నిలుస్తూ ప్రాణాలను కాపాడడం అభినందనీయమని, మానవత్వానికి మించిన మతం లేదనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తురగాలన్నారు. ఆపదలో ఉన్నవారికి సహాయంగా నిలువ వలసిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉన్నదని అన్నారు. రక్తదాత మల్లేష్ కి అభినందనలు తెలియజేశారు.

## ప్రజావాణి కి 81 దరఖాస్తులు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి(వెలుతురు)ఫిబ్రవరి 2** ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ లోని 25 వ నెంబర్ లో అర్జీదారుల నుండి కలెక్టరేట్ ఏ ఓ సయీద్ అహ్మద్ మస్రూర్, అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయా శాఖలకు సంబంధించిన వివిధ సమస్యల పై 81 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈ గ్రీవెన్స్ లో జిల్లా అధికారులు, ఆర్. స్వప్న, సూపరింటెండెంట్ (సి-సెక్షన్), వి. అనిల్, సూపరింటెండెంట్ (ఎఫ్-సెక్షన్)తదితరులు పాల్గొన్నారు.

## లంక బిందెల పేరుతో లక్షల దోపిడి, ఒకరి అరెస్ట్ - ఎస్పి యం రాజేష్ చంద్ర

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (వెలుతురు)ఫిబ్రవరి 2** మృత్యు భయం" చూపి ముంచేశారు.. లంకె బిందెల పేరుతో లక్షల దోపిడీ చేసిన అంతర్ జిల్లా మాయగాడిని కామారెడ్డి పోలీసులు అరెస్ట్ చేశారు. 7 లక్షల నగదు, విలాసవంతమైన కార్లు స్వాధీనం చేసుకున్నారు. ప్రాణాలు పోతాయని భయం.. క్షుద్ర పూజల పేరిట లక్షల దోపిడీ చేస్తున్న దొంగ బాబా గుట్టురట్టు చేశారు. నిందితుడు పోలీసుల పంజాలో అమాయకత్వమే పెట్టుబడి.. మూఢనమ్మకాలే ఆయుధంగా లక్షల దోపిడీ చేస్తున్న ముగ్గురిలో ఒకరిని అరెస్టు చేశారు. జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో సోమవారం పాత్రికేయుల సమావేశంలో ఎస్పి యం రాజేష్ చంద్ర వివరాలు వెల్లడించారు. తేదీ 26.01.2026 న హెన్నజిపేట్ గ్రామం ధర్పల్లి మండలం నిజామాబాద్ జిల్లా కు చెందిన దుమ్మల్ల బీరవ్వ ఒక వ్యక్తి వాస్తు, క్షుద్ర పూజలు, అతీంద్రియ శక్తులున్నాయని నటిస్తూ, ఇంట్లో "లంకె బిందెలు" ఉన్నాయని, అవి తీసివేయకపోతే కుటుంబంలో మరణం సంభవిస్తుందని భయపెట్టి, పూజల పేరుతో బెదిరించి మొత్తంర రూపాయలు 8,20,000/- తీసుకొని మోసం చేశారు అని డబ్బులు తీసుకున్న అనంతరం నిందితులు ఫోన్లకు స్పందించకుండా తప్పించుకున్నారు. అని ఫిర్యాదు మేరకు కామారెడ్డి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు.

పిర్యాదురాలు ఇచ్చిన సమాచారం మేరకు సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి సిరిసిల్ల జిల్లా వేములవాడ మండలంకి చెందిన కడమంచి నర్సింలు,నర్సారెడ్డితో పాటుగా మరో ఇద్దరు వ్యక్తులు కలిసి అమాయక ప్రజలను మూఢనమ్మకాల పూజలు ద్వారా భాదలు తొలుగుతాయని




నమ్మించి బంగారం నిధులు తీసి దానికి లక్షలు నగదు మరియు ఆన్లైన్ ద్వారా డబ్బులు లాగుతున్నారని నిర్ధారణకు వచ్చారు. వీరు గత సంవత్సరములో అక్టోబర్ నెలలో భిక్షాటన పేరుతో చిన్న మల్లారెడ్డి గ్రామానికివెళ్లీ అక్కడ లాస్య అనే వారి కుటుంబంలో ఆరోగ్య సమస్యలు ఉన్నట్టు ముందుగా తెలుసుకొని లాస్య సోదరుడు సురేష్కు కిడ్నీ వ్యాధి, తల్లికి కూడా అనారోగ్య సమస్యలు ఉన్నట్టు వారికి ముందుగానే చెప్పడం ద్వారా వారి వద్ద నమ్మకం సంపాదించాడు. అనంతరం, వారి ఇంట్లో "లంకె బిందెలు"ఉన్నాయని, వాటి కారణంగా అనారోగ్యాలు వస్తున్నాయని అవి తీసివేయకపోతే కుటుంబంలో ఎవరో ఒకరు చనిపోతారనిభయపెట్టి రుపాయలు 14,00,000/- వరకు ఖర్చు అవుతుందని చెప్పి 2,93,000/- తీసుకున్నారు.

నిందితుడు వివరాలు:

కడమంచి నర్సింలు అలియస్ నర్సారెడ్డి తండ్రి దుర్గయ్య( 30), కులం ఎస్సీ బుడగ జంగం, వృత్తి భిక్షాటన నివాసం చిర్ల వంచ గ్రామం వేములవాడ మండలం సిరిసిల్ల జిల్లా.

స్వాధీన పరచుకున్న వస్తువులు:

నగదు:7,00,000/-

వాహనాలు: మారుతి స్విఫ్ట్ డిజైర్ TS02FL0625, హ్యుందాయ్ క్రెటా TG23 9853

ఒక మొబైల్ ఫోన్

వీరు ముగ్గురు కలిసి సదాశివనగర్ జనగామ జిల్లా కోడకండ్ల పోలీసు స్టేషన్ పరిదిలో నేరాలు చేసినట్లు. పరరారీలో ఉన్న ఇద్దరినీ కూడా త్వరలో పట్టుకుంటామనారు. ప్రజలు



మూఢనమ్మకాల మాటలు నమ్మవద్దని ఎవరైనా ఈ విధంగా భయపెడితే వెంటనే సమీప పోలీస్ స్టేషన్కు గాని లేదా డయల్ 100 కి గాని సమాచారం ఇవ్వాలని సుచించారు. జిల్లాలో ఇలాంటి మోసాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని యస్పి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ పి చైతన్య రెడ్డి, కామారెడ్డి పట్టణ సీఐ నరహరి, సి సి ఎస్ సీఐ శ్రీనివాస్ పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు

## పూరి లో జరిగిబోయే బి ఎం ఎస్ జాతీయ మహా సభలను విజవంతం చేయండి

- బి ఎం ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పప్పుల సురేష్.

**కరీంనగర్ వెలుతురు ఫిబ్రవరి 02:** ఒడిస్సా రాష్ట్రం పూరి లో ఈనెల 6 నుండి 8 వరకు జరగబోయే బి ఎం ఎస్ జాతీయ మహా సభలను విజవంతం చేయాలని బి ఎం ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పప్పుల సురేష్ పిలుపునిచ్చారు. కరీంనగర్ లో బి ఎం ఎస్ ఆర్ ఏ కార్యాలయం లో సోమవారం రోజున బి ఎం.ఎస్ నేతల ముఖ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథి గా హాజరైన పప్పుల సురేష్ మాట్లాడుతూ భారతీయ మజ్దూర్ సంఘ్ జాతీయ మహా సభలను విజవంతం చేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.



దేశ నలు మూలల నుండి 2500 మంది ప్రతినిధులు , వివిధ దేశాల నుండి విదేశీ ప్రతినిధులు హాజరుకానున్నారని తెలిపారు.. బిఎంఎస్ ప్రపంచం లో అతి పెద్ద స్వతంత్ర కార్మిక సంఘం కాబట్టి కార్మికుల శ్రేయస్సు




కోసం మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా కార్మికుల సంస్కరణల గురించి పలు చర్చలు జరిపి తీర్మాణాలు చేసే అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఎం ఎస్ జిల్లా అధ్యక్షులు పసుల శ్రవణ్, నాయకులు ఆముదుర్తి రవి, శ్రీనివాస్, రంజిత్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు. సమావేశం అనంతరం భారతీయ మెడికల్ అండ్ సేల్స్ రిప్రెసెంటేటివ్స్ అసోసియేషన్ కరీంనగర్ జిల్లా కన్వీనర్ గా బొప్పరాతి రవితేజ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రవితేజ మాట్లాడుతూ మెడికల్ రిప్రెసెంటేటివ్స్ సమస్యల సాధన కోసం కృషి చేస్తానన్నారు. నా ఎన్నిక కు సహకరించిన బి ఎం ఎస్ నాయకులకు ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలిపారు.

## చంద్రబాబు నాయుడు పై అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన రామన్నపేట టిడిపి నేతలు

- రామన్నపేట టిడిపి మండల అధ్యక్షుడు ఎం. ఫజల్



**రామన్నపేట వెలుతురు న్యూస్ ఫిబ్రవరి 02:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు చంద్రబాబునాయుడు పైన వైఎస్ఆర్సిపి నాయకుడు అంబటి రాంబాబు చేసిన అనుచిత వ్యాఖ్యలనీ తీవ్రంగా ఖండించిన రామన్నపేట మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు ఎం. ఫజల్ ఈ కార్యక్రమంలో పోచబోయిన మల్లేష్ యాదవ్, బత్తుల సత్తయ్య, కట్ట మహేందర్ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు సేఫ్టీ మంత్ కార్యక్రమం విజయవంతం

**- అదిలాబాద్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ (ఎంవిఐ) గట్టు ప్రదీప్ కుమార్ గౌడ్**



**ఆదిలాబాద్ వెలుతురు ఫిబ్రవరి 02:** ఈ సంవత్సరం నిర్వహించిన రోడ్ సేఫ్టీ మంత్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించి, మండలాలు, గ్రామాలు అన్నిటికీ విస్తృతంగా తీసుకెళ్లి ప్రజలలో మంచి జ్ఞాపకాలు, విలువైన అవగాహన కల్పించిన అందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు అదిలాబాద్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ (ఎం వి ఐ)గట్టు. ప్రదీప్ కుమార్ గౌడ్ తెలిపారు. అందరి సమిష్టి కృషి వల్ల రహదారి భద్రతపై ప్రజల్లో చైతన్యం పెరిగిందని, ట్రాఫిక్ నియమాలు పాటించడం, సురక్షిత ప్రయాణం ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరూ గుర్తించేలా ఈ కార్యక్రమాలు ప్రభావవంతంగా నిలిచాయన్నారు. ఇవి కేవలం ఒక నెలకే పరిమితం కాకుండా, ప్రతి రోజూ మన జీవితాల్లో అమలయ్యే అలవాట్లుగా మారాలని ఆకాంక్షిస్తున్నానన్నారు.మన ప్రయాణాలు ఎప్పుడూ సురక్షితంగా ఉండాలని, రహదారులపై ప్రతి ప్రాణం విలువైనదని గుర్తుంచుకుంటూ ాఖుటవ =శ్రీుసం, ాఖుటవ ాాఅజవం అనే సందేశం ప్రతి ఇంటికి చేరాలని కోరుకుంటున్నట్టు చెప్పారు.ఈ గొప్ప కార్యక్రమంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికీ మరోసారి ధన్యవాదాలు. మనందరి ప్రయాణాలు ఇకపై మరింత సురక్షితంగా మారాలని ఆశిస్తున్నట్టు అదిలాబాద్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ (ఎం వి ఐ)గట్టు. ప్రదీప్ కుమార్ గౌడ్ తెలిపారు.

# గెలిచిన తరువాత పార్టీ వీడను

**- బీజేపీలోనే ఉంటా ప్రజలకు అంకిత భావంతో సేవ చేస్తా**

**- బీజేపీ కార్పొరేటర్ అభ్యర్థుల ప్రతిజ**



**కరీంనగర్ వెలుతురు ఫిబ్రవరి 02:** అయారాం గయారాం సంస్కృతితో రాజకీయాలు కంపుకొడుతున్న ఈ తరుణంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న కార్పొరేటర్ అభ్యర్థులతో వినూత్న రీతిలో ప్రతిజ చేశారు. గెలిచిన తరువాత పార్టీని వీడనని, పార్టీకి అంకిత భావంతో పనిచేస్తానని, కరీంనగర్ అభివృద్ధితోపాటు దేశం కోసం, సమాజం కోసం పనిచేస్తానని ప్రతిజ చేయించారు. అభ్యర్థులు ప్రతిజ చేస్తున్నప్పుడు అక్కడున్న ప్రజలు చప్పట్లు కొడుతూ అభినందనలు తెలిపారు.

**ఏమని ప్రతిజ చేయించారంటే...**

అనే నేను నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం శక్తివంచన లేకుండా ప్రయత్నిస్తానని, దేశం కోసం, సమాజం కోసం, ధర్మం కోసం పనిచేస్తానని, గెలిచిన తరువాత భారతీయ జనతా పార్టీలోనే కొనసాగుతానే తప్ప ఇతర పార్టీల్లోకి వెళ్లే ప్రసక్తే లేదని, నిరంతరం పార్టీ కోసం నిబద్ధతతో నిజాయితీతో అంకిత భావంతో పనిచేస్తానని దైవ సాక్షిగా, నాకు జన్మనిచ్చిన నా తల్లిదండ్రుల సాక్షిగా ప్రమాణం చేస్తున్నా.

# యూరియా యాప్ ద్వారానే యూరియా అమ్మాలి

**- గ్రామస్థాయిలో రైతులకు యూరియా యాప్ వినియోగంపై వ్యవసాయ శాఖ సిబ్బంది అవగాహన...**



**జహీరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 02:** దేశంలోనే తొలిసారిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యూరియా విక్రయాలను పూర్తిగా డిజిటల్ విధానంలో నిర్వహించేందుకు 'యూరియా యాప్'ను ప్రవేశపెట్టింది. ఈ యాప్ ద్వారా రైతులు సులభంగా యూరియాను బుక్ చేసుకునే అవకాశం కల్పించారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ వ్యవసాయ డివిజన్ పరిధిలోని వ్యవసాయ శాఖ సిబ్బంది గ్రామస్థాయిలో రైతులకు యూరియా యాప్ వినియోగంపై అవగాహన కల్పిస్తున్నారు. రైతులు ప్లే స్టోర్ ద్వారా యూరియా యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని, రైతు పట్టా పాస్‌బుక్‌కు లింక్ అయిన మొబైల్ నంబర్‌కు వచ్చే ఓటీపీ ద్వారా లాగిన్ కావచ్చు. లాగిన్ అయిన వెంటనే జిల్లాలోని యూరియా డీలర్ల వద్ద అందుబాటులో ఉన్న స్టాక్ వివరాలు యాప్‌లో కనిపిస్తాయి. రైతులు తమకు అవసరమైన డీలర్‌ను ఎంపిక చేసుకుని, తాము వేసిన పంట వివరాలు నమోదు చేస్తే ఆ పంటకు అర్హత మేరకు విడతలవారీగా యూరియా అందించబడుతుంది. అనంతరం రైతులు కొనుగోలు చేయదలచిన యూరియా బస్తాల సంఖ్యను నమోదు చేసి సబ్మిట్ చేస్తే యూరియా బుక్ అవుతుంది. బుక్ చేసిన యూరియాను తప్పనిసరిగా 24 గంటల్లో సంబంధిత డీలర్ వద్ద తీసుకోవాలని అధికారులు సూచించారు. రైతు పట్టా పాస్‌బుక్‌కు లింక్ అయిన మొబైల్ నంబర్ లేనివారు లేదా మార్పు అవసరమైన రైతులు సంబంధిత ఏఈఓ కార్యాలయంలో మొబైల్ నంబర్‌ను అప్డేట్ చేసుకునే అవకాశం కల్పించారు. యూరియా యాప్ ద్వారా అక్రమ విక్రయాలు, నిల్వల దుర్వినియోగం నివారించి, అర్హులైన రైతులకు మాత్రమే యూరియా అందించడమే ప్రభుత్వ లక్ష్యమని వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక వ్యవసాయ సంచాలకులు బిక్షపతి జహీరాబాద్ ఇన్చార్జి వ్యవసాయ అధికారి వినోద్ కుమార్ వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రదీప్ కుమార్ వీరేందర్ శివప్రియ తదితరులు పాల్గొన్నారు.


# జహీరాబాద్‌లో బిఆర్ఎస్ లో చేరిన 40 మంది కాంగ్రెస్ నాయకులు



**జహీరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 02:** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని వార్డు నెం.02 (భరత్ నగర్‌పస్తాపూర్) ప్రాంతం నుంచి ఇంద్ర రెడ్డి ఆధ్వర్యంలో 40 మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ చేరికలు జహీరాబాద్ శాసనసభ్యులు కొణింటి మాణిక్ రావు, ఉమ్మడి మెదక్ జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, ఎన్నికల పరిశీలకులు పి. దేవి ప్రసాద్ సమక్షంలో నిర్వాహించబడ్డాయి. వారికి నాయకులు బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో కేతాకీ ఆలయ మాజీ చైర్మన్ నర్సింహా గౌడ్, పస్తాపూర్ పురుషోత్తం రెడ్డి, రాజా రమేష్, చంద్రశేఖర్, శ్రీనివాస్ గౌడ్ తదితర ప్రముఖులు కార్యక్రమంలో పాల్గొన్నారు

# లేబర్ కోడ్స్ రద్దు చేయాలి దేశ వ్యాప్త సమ్మెతో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి

**- సిఐటియు క్లస్టర్ కన్వీనర్ ఎస్. మహిపాల్...**




**జహీరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 02:** కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్‌ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 12న సిఐటియు సహా ఇతర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరుగనున్న దేశ వ్యాప్త సమ్మెతో కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర ఒత్తిడి తేవనున్నట్లు సిఐటియు జహీరాబాద్ క్లస్టర్ కన్వీనర్ ఎస్. మహిపాల్ తెలిపారు. దేశ వ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలనే ఉద్దేశంతో సిఐటియు ఆధ్వర్యంలో జహీరాబాద్ పరిధిలోని పలు పరిశ్రమల వద్ద బుక్‌లెట్లు, కరపత్రాలను విడుదల చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహిపాల్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పెట్టుబడిదారులకు, పారిశ్రామిక వేత్తలకు అనుకూలంగా వ్యవహరిస్తూ కార్మికుల హక్కులను కాలరాస్తోందని విమర్శించారు. కార్మిక వర్గం ఎన్నో త్యాగాలు, పోరాటాల ఫలితంగా సాధించుకున్న చట్టాలను ఒక్క కలం పోటుతో రద్దు చేయడం బీజేపీ ప్రభుత్వానికి తగదన్నారు. నాలుగు లేబర్ కోడ్స్ పేరుతో కార్మికులను మళ్లీ బానిస వ్యవస్థ వైపు నెట్టే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. తక్షణమే లేబర్ కోడ్స్‌ను రద్దు చేసి, పాత కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కిరణ్ కుమార్, శ్రీకాంత్, రామ్ శెట్టి, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలకే కమలం పెద్ద పీట

**- 80 శాతం మంది కార్యకర్తలకే కార్పొరేటర్ టిక్కెట్లు**

**- గెలిచే అవకాశం లేని చోట మాత్రమే ప్రత్యామ్నాయ టిక్కెట్లు**

**- సర్వే నివేదికల ఆధారంగా టిక్కెట్లు ఖరారు చేసిన త్రిసభ్య కమిటీ**

**- 66 మంది అభ్యర్థుల జాబితాను విడుదల చేసిన బీజేపీ రాష్ట్ర నాయకత్వం**

**కరీంనగర్ వెలుతురు ఫిబ్రవరి 02:** కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ పోటీ చేసే అభ్యర్థుల పేర్లు ఖరారయ్యాయి. మొత్తం 66 మంది అభ్యర్థుల జాబితాను బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచంద్రరావు కొద్దిసేపటి క్రితం మీడియాకు విడుదల చేశారు. అభ్యర్థుల జాబితాను విశ్లేషిస్తే 80 శాతం మంది కార్యకర్తలకే టిక్కెట్లు దక్కాయి. ఇతర పార్టీల నుండి వచ్చిన వారికే ప్రాధాన్యం ఇస్తున్నారని జరుగుతున్న ప్రచారమంతా ఒట్టిదేనని తేలిపోయింది. పార్టీని నమ్ముకుని ఏళ్ల తరబడి కష్టపడి పనిచేస్తున్న కార్యకర్తలకే ఈ సారి పెద్ద పీట వేయడం గమనార్హం. గెలిచే అవకాశం లేని డివిజన్లలో మాత్రమే ఇతర పార్టీల నుండి వచ్చిన మాజీ కార్పొరేటర్లకు, ప్రజల్లో పలుకుబడి ఉన్న నాయకులకు టిక్కెట్లను కేటాయించారు. టిక్కెట్ల కేటాయింపులో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఎక్కడా జోక్యం చేసుకోలేదు.

జిల్లా మాజీ అధ్యక్షులు బాస సత్యనారాయణ, కోమాల ఆంజనేయులు, ఓదేలు ఆధ్వర్యంలో త్రిసభ్య కమిటీని నియమించారు. అదే సమయంలో ఎవరికి టిక్కెట్లు కేటాయించాలనే అంశంపై డివిజన్ల వారీగా సర్వేలు నిర్వహించారు. వివిధ సర్వే ఏజన్సీల ద్వారా వచ్చిన నివేదికలతోపాటు కార్యకర్తల పనితీరును పరిగణలోకి తీసుకుని గత వారం రోజుల నుండి డివిజన్ల వారీగా వచ్చిన దరఖాస్తులను స్క్రూటినీ చేసిన త్రిసభ్య కమిటీ అభ్యర్థుల పేర్లను ఖరారు చేసి బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి పంపింది.



ఆ జాబితాను పరిశీలించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచంద్రరావు ఈరోజు ఆ జాబితాను అధికారికంగా విడుదల చేశారు.

# జహీరాబాద్, నారాయణ్ ఖేడ్ కాంగ్రెస్ అభ్యర్థుల బి-ఫారాలు పంపిణీ...





**జహీరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 02:** జహీరాబాద్, నారాయణ్ ఖేడ్ మున్సిపాలిటీలలో జరుగనున్న ఎన్నికల్లో పోటీ చేస్తున్న కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థులకు సంగారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షురాలు, టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి బీఫారాలు అందజేశారు. అభ్యర్థులు తమ నామినేషన్లు సమర్పించేందుకు మంగళవారం చివరి తేదీ కావడంతో, సోమవారం బీఫారాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి అజారుద్దీన్ సమక్షంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా నిర్మలా జగ్గారెడ్డి నారాయణ్ ఖేడ్, జహీరాబాద్ మున్సిపాలిటీలకు సంబంధించిన కాంగ్రెస్ అభ్యర్థుల బీఫారాలను అధికారికంగా అందజేశారు. నారాయణ్ ఖేడ్ మున్సిపాలిటీకి సంబంధించిన బీఫారాలను ఎమ్మెల్యే సంజీవ రెడ్డి, జహీరాబాద్ ఎంపీ సురేష్ శెట్కార్‌లకు ఆమె అందజేశారు. అలాగే జహీరాబాద్ మున్సిపాలిటీకి సంబంధించిన బీఫారాలను నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ ఏ. చంద్రశేఖర్, సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ గిరిధర్ రెడ్డిలకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, ప్రతి వార్డులో పార్టీ బలంగా ఉందని పేర్కొన్నారు.

# సోషల్ మీడియాకు విద్యార్థులు దూరంగా ఉండాలి

**- మెదక్ జిల్లా విద్యాధికారిణి విజయ**



**మెదక్ వెలుతురు ఫిబ్రవరి 2:** మెదక్ పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో తెలంగాణ సోషల్ స్టడీస్ టీచర్స్ ఫోరం ఆధ్వర్యంలో మెదక్ జిల్లాస్థాయిలో సాంఘిక శాస్త్ర టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరిగింది. ఇంగ్లీష్ మీడియం లో ప్రథమ స్థానం వసంత్ మోడల్ స్కూల్ జక్కపల్లి,ద్వితీయ స్థానం సందీప్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బూరుపల్లి,తృతీయ స్థానం సుకిత్ మహాత్మా గాంధీ జ్యోతిరావుపూలే పాఠశాల హవెలి ఘన్ పూర్, తెలుగు మీడియంలో ప్రథమ స్థానం జయంతిక కేజీబీవీ శివంపేట్, ద్వితీయ స్థానం వైష్ణవి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కుకునూర్, తృతీయ స్థానం త్రిష జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బూరుగుపల్లి గెలుపొందిన విద్యార్థులకు మెదక్ జిల్లా విద్యాధికాణి విజయ,మెదక్ డైట్ ప్రిన్సిపాల్ డాక్టర్ రాధా కిషన్ చేతులమీదుగా బహుమతులు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మెదక్ జిల్లా విద్యాధికాణి విజయ మాట్లాడుతూ విద్యార్థులు సోషల్ మీడియా గా దూరంగా ఉండాలని, శ్రద్ధగా చదువుకొని పదవ తరగతిలో మంచి ఫలితాలు సాధించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆసియా, సోషల్ ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, గౌరవ అధ్యక్షులు వేముల శ్రీనివాస్, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు పద్మారావు, కొండల్ రెడ్డి, సోషల్ ఫోరమ్ పూర్వ అధ్యక్షులు చల్లా లక్ష్మణ్, దేవి సింగ్, సత్యనారాయణ, ప్రసాద్ రెడ్డి, వీరేశం, దేవయ్య, రఫిక్, భాగ్యలక్ష్మి, విజయ, సంగీత, బులి భాయ్, స్వరూప రాణి,లక్ష్మి,పోచయ్య, కిషన్ ప్రసాద్ , పెంట గౌడ్, లింగం తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 25వ తేదీ నుండి ప్రారంభమయ్యే ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

**- జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి**

**రంగారెడ్డి జిల్లా వెలుతురు ఫిబ్రవరి 02:** ఫిబ్రవరి 25వ తేదీ నుండి ప్రారంభమయ్యే ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ అన్ని ఏర్పాట్లు



పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో ఇంటర్ పరీక్షలపై జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫిబ్రవరి 25వ తేదీ నుండి ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు నిర్వహించే ఇంటర్మీడియట్ పరీక్షలకు చేపట్టవలసిన పనులను సమన్వయంతో ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఇంటర్మీడియట్ పరీక్షలకు నిర్వహణకు సరైన యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని, పరీక్ష విధులు నిర్వహించే ప్రతి అధికారి బాధ్యతగా పని చేయాలన్నారు. పరీక్ష కేంద్రాలలో ఎటువంటి తప్పిదాలు జరగకుండా నిర్వహించాలన్నారు. జిల్లాలో 200 పరీక్షా కేంద్రాల ద్వారా 84,301 మంది మొదటి సంవత్సరం విద్యార్థులు, 70,171 మంది రెండవ సంవత్సరం విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని, 31 ప్రశ్న పత్రాల స్టోరేజ్ పాయింట్లు ఉంటాయని తెలిపారు. పోలీస్ శాఖ వారు పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాట్లు నిర్వహించాలని, పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించాలని, పరీక్షా సమయంలో జీరాక్స్ సెంటర్లు మూసివేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు హాజరయ్యేలా ఆర్టీసీ అధికారులు బస్సులను నడపాలని, పరీక్షా కేంద్రాల వద్ద ఫస్ట్ ఎయిడ్ కిట్స్, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మందులతో మెడికల్ పాయింట్ ఏర్పాటు చేసి సిబ్బంది కేంద్రాల వద్ద అందుబాటులో ఉండేలా వైద్య అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. పరీక్ష కేంద్రాలలో అవసరమైన ఫర్నీచర్ ఉండేలా చూడాలని, సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని, విద్యుత్ శాఖ అధికారులు పరీక్షా కేంద్రాలలో ఎటువంటి విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పోస్టల్ శాఖ వారు జవాబు పత్రాలను సరిగా రిసీవ్ చేసుకోవాలని సూచించారు. పరీక్షా కేంద్రాలలో అవసరమైన మంచినీరు, ఫాన్స్, టాయిలెట్స్ ఏర్పాట్లు మౌలిక సదుపాయాలు సరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి పరీక్ష కేంద్రంలో సిట్టింగ్ స్క్వాడ్ ను నియమించి పరీక్ష కేంద్రంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంక్యా నాయక్, విద్యాశాఖ అధికారి సుసిందర్ రావు, పోలీస్ అధికారులు, పోస్టల్ శాఖ అధికారులు, ఆర్టీసీ అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు, మెడికల్ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నల్లూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరిక



**జిన్నారం వెలుతురు ఫిబ్రవరి 02:** జిన్నారం మున్సిపాలిటీ పరిధిలోని నల్లూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ మాజీ వార్డ్ సభ్యులు కవేలి పద్మారావు, యట మల్లయ్య, నాయకులు వడ్ల నాగభూషణం, కవేలి నాగభూషణం, జానకంపేట అనిల్, కవేలి పోచయ్య, దప్పు రామెష్ బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా లిపటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి శ్రీ కాట శ్రీనివాస్ గౌడ్‌లి పార్టీలో చేరిన నాయకులకు కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి, సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.



సోమవారం తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయూస్ సర్వీసెస్ అసోసియేషన్ (ట్రెసా)కు సంబంధించిన కాలెండర్, డైరీని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.చంద్రా రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత గార్లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఫస్ట్ స్టేట్ జనరల్ సెక్రటరీ గౌతమ్ కుమార్, డిస్టిక్ ప్రెసిడెంట్ జనార్దన్ రావు, తాసిల్దార్లు రాములు వేణుగోపాల్ కలెక్టరేట్ సూపర్నెంట్లు రాజిరెడ్డి, రాజేశ్వర్ నాగమణి, నాయబ్ తాసిల్దార్లు రామకృష్ణ జంగయ్య వాణి సత్యనారాయణ రాజు నారాయణరెడ్డి నరసింహారెడ్డి, సీనియర్ అసిస్టెంట్లు మాధవి ఝాన్సీ వెన్నెల శ్రీనివాస్ మహేష్ కుమార్ రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

**రంగారెడ్డి జిల్లా వెలుతురు ఫిబ్రవరి 02:**

# సంగారెడ్డి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

**- ప్రయాణికుల ఆటోను ఢీకొన్న భారీ ట్రక్కు**

**- ఇద్దరు మృతి..పలువురికి గాయాలు**

**సంగారెడ్డి,ఫిబ్రవరి 2( వెలుతురు):** సంగారెడ్డి జిల్లాలో సోమవారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. జహీరాబాద్-బీదర్ ప్రధాన రహదారిపై జరిగిన ఈ దుర్ఘటనలో ఇద్దరు ప్రాణాలు కోల్పోగా, ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదం గురించి సమాచారం అందిన వెంటనే న్యాల్‌కల్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేశారు. ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించి, చనిపోయిన వారి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం జహీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మామిడిగి సమీపంలోని జహీరాబాద్-బీదర్ రహదారిపై ఈ దుర్ఘటన జరిగింది. ప్రయాణికులతో నిండిన ఆటోను ఎదురుగా వస్తున్న ఒక భారీ ట్రక్కు ఢీకొట్టింది. ఢీకొట్టిన ధాటికి ఆటో నుజ్జునుజ్జయ్యింది. ఈ ప్రమాదంలో ఇద్దరు అక్కడికక్కడే మరణించారు. వీరిలో కమల (40) వడ్డీ గ్రామానికి చెందిన అంగన్వాడీ టీచర్ కాగా, అంబ్యానాయక్ (55) భోజ్యానాయక్ తండాకు చెందిన వ్యక్తి. ప్రమాద వార్త విని హుటాహుటీన ఘటనా స్థలానికి వచ్చిన మృతుల కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. విధి నిర్వహణకు వెళ్తున్న అంగన్వాడీ టీచర్ కమల మృతి చెందడం ఆ గ్రామంలో విషాద ఛాయలు నింపింది. ప్రమాద సమయంలో ఆటోలో ఉన్న మరో ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. వీరి పరిస్థితి విషమంగా ఉండటంతో స్థానికులు, పోలీసులు వెంటనే స్పందించి జహీరాబాద్, బీదర్ ఆసుపత్రులకు తరలించారు. ప్రాథమిక సమాచారం ప్రకారం, అతివేగమే ఈ ప్రమాదానికి ప్రధాన కారణంగా తెలుస్తోంది. రహదారిపై వాహనాల రద్దీ ఎక్కువగా ఉండే ఈ ప్రాంతంలో ట్రక్కు అదుపు తప్పి ఆటోపైకి దూసుకెళ్లినట్లు చెబుతున్నారు.

# కేసీఆర్ భావోద్వేగం... అప్పుడు అస్థిత్వం... ఇప్పుడు విచారణలా

**హైదరాబాద్, ఫిబ్రవరి2( వెలుతురు):**
తెలంగాణ రాజకీయ ముఖచిత్రం ఒక్కసారిగా వేడెక్కింది. గత పదేళ్లు రాష్ట్రాన్ని శాసించిన మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నందినగర్ నివాసంలో సిట్ అధికారుల విచారణను ఎదుర్కొన్నారు. కేవలం విచారణే కాదు, అక్కడ చోటుచేసుకున్న పరిణామాలు, కేసీఆర్ వ్యక్తం చేసిన భావోద్వేగాలు ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమయ్యాయి. విచారణ ప్రారంభానికి ముందు కేసీఆర్ తీవ్ర భావోద్వేగానికి లోనైనట్లు తెలుస్తోంది. మధ్యాహ్న భోజన సమయంలో తన సన్నిహితుల వద్ద ఆయన చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చకు దారితీశాయి. నందినగర్‌లోని కేసీఆర్ నివాసం తెలంగాణ ఉద్యమ కాలంలో కీలక నిర్ణయాలకు వేదిక. "స్వరాష్ట్ర సాధన కోసం ఇదే గదిలో ఎన్నో నిద్రలేని రాత్రులు గడిపాను. వ్యూహాలు రచించాను. అలాంటి పవిత్రమైన చోట నేడు నేరారోపణలపై విచారణ ఎదుర్కోవాల్సి రావడం బాధాకరం" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. "తెలంగాణ అస్థిత్వం కోసం పోరాడిన గదిలో.. ఇప్పుడు అదే రాష్ట్రంలో విచారణ ఎదుర్కోవడం కాలం చేసిన వింత క్రీడ." అని రాజకీయ విశ్లేషకుల అభిప్రాయ పడుతున్నారు. ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభమైన ఈ విచారణలో సిట్ అధికారులు అత్యంత వ్యూహాత్మకంగా వ్యవహరించినట్లు సమాచారం. సాధారణంగా విచారణ సమయంలో న్యాయవాదులను అనుమతించాలని కోరుతుంటారు, కానీ సిట్ అధికారులు ఇందుకు నిరాకరించారు. నిబంధనల ప్రకారం కేవలం కేసీఆర్‌ను మాత్రమే ప్రశ్నించారు. విచారణ మొదలవ్వగానే



మాజీ మంత్రి హరీష్ రావుతో పాటు ఇతర కీలక నేతలను అధికారులు బయటకు పంపేశారు. లోపల కేసీఆర్, సిట్ బృందం మాత్రమే ఉన్నారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కీలక అధికారుల వాంగ్మూలాలు, రికార్డైన ఆధారాల ప్రాతిపదికన కేసీఆర్‌పై ప్రశ్నల వర్షం కురిపించినట్లు తెలుస్తోంది.కేసీఆర్ విచారణ నేపథ్యంలో హైదరాబాద్‌లో ఉద్రిక్తత నెలకొంది. నందినగర్ నివాసం చుట్టూ భారీగా పోలీసు బలగాలను మోహరించారు. బారికేడ్లు ఏర్పాటు చేసి రాకపోకలను నియంత్రించారు. తమ నాయకుడిని విచారించడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ శ్రేణులు అక్కడక్కడా నిరసనలకు దిగుతుండటంతో పోలీసులు అప్రమత్తమయ్యారు.ఈ పరిణామం తెలంగాణ రాజకీయాల్లో పెను మార్పులకు సంకేతంగా కనిపిస్తోంది. కేసీఆర్ భావోద్వంతో కేడర్ లో సెంటిమెంట్ పెరిగే అవకాశం ఉంటుంది. ప్రభుత్వం మాత్రం చట్టం తన పని తాను చేసుకుపోతోందని సమర్థించుకుంటోంది. అయితే బీఆర్ఎస్ హయాంలో ఫోన్ ట్యాపింగ్ దుమారం ఏ స్థాయిలో రచ్చకు కారణమయ్యాయో తెలుసు. కానీ ఉద్యమనేత కేసీఆర్ నే విచారించడాన్ని మాత్రం బీఆర్ఎస్ జీర్ణించుకోలేకపోతోంది. తెలంగాణ సాధించిన నేతగా, దశాబ్ద కాలం ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తి ఇలాంటి విచారణ ఎదుర్కోవాల్సి రావడం విశేషమే.!

## సర్పంచ్ ఎన్నిక కోసం కన్నకూతురు బలి

**- ముగ్గురు సంతానం నిబంధనతో ఒకరిని చంపేసిన తండ్రి**

**- బాలిక హత్యను ఛేదించిన నిజామాబాద్ పోలీసులు**



**నిజామాబాద్, ఫిబ్రవరి2( వెలుతురు):**
పంచాయితీ ఎన్నికల కోసం ఓ తండ్రి కన్నకూతురునే బలితీసుకున్నాడు. కంటికి రెప్పలా చూసుకోవాల్సిన కన్న తండ్రి తన స్వార్థం కోసం అభం శుభం తెలియని ఆరేళ్ల కూతురిని హత్య చేసిన సంఘటన కలకలం రేపుతోంది. ఈ సంఘటన నిజామాబాద్‌లో వెలుగు చూసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మహారాష్ట్ర నాందేడ్ జిల్లా ముఖేడ్ తాలూకా కేరూర్‌కు చెందిన పాండురంగ, త్వరలో జరగబోయే పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేయడానికి సన్నాహాలు చేసుకుంటున్నాడు. అయితే, ముగ్గురు పిల్లలు ఉంటే పోటీకి అనర్హత ఉందని పాండురంగ దారుణమైన నిర్ణయం తీసుకున్నాడు. తన ఆరేళ్ల పెద్ద కూతురు ప్రాచీని బైక్‌పై తీసుకొచ్చి నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం ఎఆర్‌పి శివారులో కాలువలో పడేసి చంపేశాడు. కెనాల్‌లో మృతదేహాన్ని చూసిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు పాప మృతదేహాన్ని బయటకు తీసి.. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు. విచారణలో కన్న తండ్రే హంతకుడని తేలింది. పాండురంగ్‌తో పాటు అతనికి సహకరించిన గణెళిష్ షిండేను అరెస్ట్ చేశారు. బాలికను తీసుకువచ్చేందుకు ఉపయోగించిన బైక్, మూడు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు నిజామాబాద్ సీపీ సాయి చైతన్య తెలిపారు. ఈ కేసులో మృతురాలు తండ్రి పాండురంగతో పాటు కేరూరు సర్పంచ్ గణెళిష్ ను పోలీసులు అరెస్ట్ చేశారు.

## రెవెన్యూ క్లినిక్ అర్జీలపై ప్రత్యేక దృష్టిపెట్టండి..

**- అర్జీదారుల సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరించండి..**

**- జిల్లాస్థాయి పీజీఆర్ఎస్ కార్యక్రమానికి 211 అర్జీలు..**

**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ.**



**విజయవాడ, ఫిబ్రవరి2( వెలుతురు):**
రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం జిల్లాస్థాయిలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక సందర్భంగా ప్రతి సోమవారం నిర్వహిస్తున్న రెవెన్యూ క్లినిక్ ద్వారా అందుతున్న అర్జీలపై ప్రత్యేకంగా దృష్టిసారించాలని, వీలైనంత త్వరగా సమస్యల పరిష్కారానికి కృషిచేయాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ లక్ష్మీశ.. జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహంతో కలిసి రెవెన్యూ క్లినిక్, పీజీఆర్ఎస్ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి, వాటి సత్వర పరిష్కారానికి ఆదేశాలిచ్చారు. నాన్ రెవెన్యూ కింద మొత్తం 136 అర్జీలు రాగా వీటిలో పురపాలక శాఖకు 36, పోలీసు శాఖకు 21, పంచాయతీరాజ్‌కు 20 అర్జీలు ఉన్నాయి. డీఆర్డీఏకు 10, గృహ నిర్మాణానికి 6 అర్జీలు రాగా విభిన్న ప్రతిభావంతుల సంక్షేమం, ఆరోగ్య శాఖకు అయిదు చొప్పున, పౌర సరఫరాలు, ఉపాధికల్పన, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్‌కు మూడు చొప్పున అర్జీలు వచ్చాయి. వ్యవసాయం, విద్యుత్, అడవులు, ఇరిగేషన్, మైన్స్, టూరిజం, ఖజానా శాఖలకు రెండు చొప్పున, సీపీవో, విద్య, గ్రౌండ్ వాటర్, ఐసీడీఎస్, మార్కెటింగ్, గ్రామీణ నీటి సరఫరా, నైపుణ్యాభివృద్ధి, సాంఘిక సంక్షేమం, సాంకేతిక విద్య, గ్రంథాలయ శాఖలకు ఒకటి చొప్పున అర్జీలు ఉన్నాయి. రెవెన్యూ క్లినిక్ ద్వారా 75 అర్జీలు వచ్చాయి. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ పీజీఆర్ఎస్ ద్వారా వచ్చే ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, నిర్దిష్ట గడువులోగా పరిష్కరించాలని, ఈ కార్యక్రమం అమల్లో జిల్లాను ముందు వరుసలో నిలపాలని పేర్కొన్నారు.ఃార్యక్రమంలో విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య, నందిగామ ఆర్డీవో కె.బాలకృష్ణ, తిరువూరు ఆర్డీవో కె.మాధురి, గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి.జ్యోతి, ఏసీపీ కె.వెంకటేశ్వరరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## బాల్య వివాహ రహిత సమాజ నిర్మాణానికి కృషి

**- పిల్లల బంగారు భవిష్యత్తుకు చేయీచేయీ కలుపుదాం**

**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

**విజయవాడ, ఫిబ్రవరి2( వెలుతురు):**




బాల్య వివాహ రహిత జిల్లాగా ఎన్‌టీఆర్ జిల్లాను తీర్చిదిద్ది, ఆదర్శంగా నిలపడంలో ప్రతిఒక్కరూ చేయీచేయీ కలపాలని, పిల్లలకు బంగారు భవిష్యత్తు అందించేందుకు నిబద్ధతతో కృషిచేయాల్సిన అవసరముందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. వాసవ్య మహిళా మండలి బాల్య వివాహ విముక్తి రథాన్ని కలెక్టర్ లక్ష్మీశ సోమవారం కలెక్టరేట్‌లో జెండా ఊపి ప్రారంభించారు. బాల్య వివాహాలకు వ్యతిరేకంగా సంతకం చేసి విస్తృత ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ సామాజిక బాధ్యతగా వాసవ్య మహిళా మండలి ఓ మంచి కార్యక్రమాన్ని చేపడుతోందన్నారు. వసుధైవ కుటుంబంలో భాగమైన మనందరం బాల్య వివాహాల వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించి, బాల్య వివాహాలు జరక్కుండా కలిసికట్టుగా కృషిచేయాల్సి ఉందన్నారు. చట్టాలను గౌరవిస్తూ, నిబంధనలు పాటిస్తూ బాల్య వివాహాలకు వ్యతిరేకంగా గళమెత్తాల్సిన అవసరముందన్నారు. ఈ ప్రచార రథం ద్వారా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో బాల్య వివాహాల దుష్పరిణామాలు, చట్టాలుపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. చైల్డ్ హెల్ప్‌లైన్ (1098), ఉమెన్ హెల్ప్‌లైన్ (181) కూడా అందుబాటులో ఉన్నాయని.. ఎవరైనా ఈ నంబర్లకు ఫోన్ చేసి సమాచారం అందించవచ్చన్నారు. ఈ ప్రచార రథం ద్వారా బాల్య వివాహాలపై అవగాహన కల్పించడంతో పాటు లక్ష మందికి పైగా ప్రజల నుంచి సంతకాలు సేకరించాలని ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ వాసవ్య మహిళా మండలి బృందానికి సూచించారు.కార్యక్రమంలో వాసవ్య మహిళా మండలి ప్రెసిడెంట్ డా. బి.కీర్తి, ప్రాజెక్టు డైరెక్టర్ రామానుజయ, జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ అధికారి రుక్సానా సుల్తానా బేగం, డీసీపీయూ ఎం.రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆదానీ గ్రూప్ కు టోకరా...




**హైదరాబాద్, ఫిబ్రవరి2( వెలుతురు):**
వైట్‌కాలర్ నేరాలు రోజురోజుకూ సరికొత్త పుంతలు తొక్కుతున్నాయి. సామాన్యులను ముంచే చిన్నపాటి చీటింగ్‌ల నుంచి ఏకంగా అగ్రశ్రేణి కార్పొరేట్ సంస్థలనే బురిడీ కొట్టించే స్థాయికి నేరగాళ్లు ఎదిగారు. తాజాగా ఆదానీ గ్రూప్‌కు చెందిన ప్రముఖ సిమెంట్ తయారీ సంస్థ ఏసీసీ లిమిడెట్‌ను టార్గెట్ చేస్తూ జరిగిన ఒక భారీ మోసం వెలుగులోకి వచ్చింది. కేవలం నకిలీ పత్రాలతో ఒక సినిమా లెవల్‌లో ప్లాన్ చేసి, సుమారు రెండు కోట్ల విలువైన సిమెంట్‌ను కాజేసిన ఈ ఘటన ఇప్పుడు పారిశ్రామిక వర్గాల్లో సంచలనం సృష్టిస్తోంది.లక్కీ భాస్కర్ సినిమాలో బ్యాంకింగ్ లొసుగులను వాడుకుని ఎలా మోసాలు పాల్పడతారో చూశాం. సరిగా అదే తరహాలో బ్యాంక్ గ్యారంటీ అనే ఆయుధాన్ని వాడుకొని నిందితులు అదానీ గ్రూప్‌కు భారీ కుచ్చు టోపీ వేశారు.హైదరాబాద్‌లోని పంజాగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన వివరాల ప్రకారం జేపీ ఇన్‌ఫ్రా అండ్ ఇంజనీరింగ్ అనే సంస్థ యజమాని జ ప్రకాష్ ఇన్నార్తి , అతని సహచరుడు మన్మోహన్ కలిసి ఈ కుట్రకు తెరలేపారు. వీరు పంజాబ్ నేషనల్ బ్యాంకు పేరుతో ఒక నకిలీ బ్యాంకు గ్యారంటీ పత్రాన్ని సృష్టించారు. ఈ పత్రం విలువ అక్షరాల 2 కోట్లు. ఈ నకిలీ బ్యాంకు గ్యారంటీని అసలైనదిగా నమ్మించి, నిందితులు ఏసీసీ లిమిటెడ్, అంబుజా సిమెంట్స్ సంస్థలను సంప్రదించారు. భారీ ప్రాజెక్టుల పేరుతో తమకు సిమెంట్ సరఫరా చేయాలని కోరారు. సదరు బ్యాంక్ గ్యారంటీ నిజమేనని నమ్మిన కంపెనీ యాజమాన్యం, నిందితులకు వివిధ విడతల్లో సిమెంట్‌ను సరఫరా చేసింది.దర్యాప్తులో వెల్లడైన వివరాల ప్రకారం సరఫరా చేసిన సిమెంట్ విలువ 2,02,05,368 రూపాయలు అయితే, నిందితులు చెల్లించిన మొత్తం 5,60,000 రూపాయలు, మోసం చేసిన మిగిలిన మొత్తం 1,96,45,368 రూపాయలు. అంటే రెండు కోట్లకుపైగా విలువైన సరకును తీసుకొని కేవలం నామమాత్రపు సొమ్మును మాత్రమే చెల్లించి, మిగిలిన రూ.1.96 కోట్లను నిందితులు ఉద్దేశపూర్వకంగా ఎగ్గొట్టారు. నిందితుల నుంచి బకాయిలు రాకపోవడంతో ఏసీసీ సంస్థ ఆందోళన చెందింది. చివరికి తమ వద్ద ఉన్న రెండు కోట్ల బ్యాంక్ గ్యారంటీని నగదుగా మార్చుకోవాలని నిర్ణయించుకుంది. ఈ క్రమంలో ఏసీసీ ప్రతినిధులు పంజాబ్ నేషనల్ బ్యాంక్‌ను సంప్రదించగా, అక్కడ వారికి పెద్ద షాక్ తగిలింది. నిందితులు సంప్రదించగా అక్కడ వారికి పెద్ద షాక్ తగిలింది. నిందితులు సమర్పించిన ఆ బ్యాంక్ గ్యారంటీ పత్రం తమ బ్యాంక్ నుంచి జారీ కాలేదని, అది పూర్తిగా ఫోర్జరీ చేసిన నకిలీ పత్రమని బ్యాంక్ అధికారులు స్పష్టం చేశారు. దీంతో తాము నిలువునా మోసపోయామని గ్రహించిన అదానీ గ్రూ? ప్రతినిధులు పోలీసులను ఆశ్రయించారు. ఏసీసీ లిమిటెడ్ రీజినల్ సేల్స్ మేనేజర్ పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదును అత్యంత సీరియస్‌గా తీసుకున్న పంజాగుట్ట పోలీసులు, జనవరి 24న కేసు నమోదు చేశారు. జయప్రకాష్ ఇన్నార్తి, మన్మోహన్, ఇతరులపై బీఎన్ఎస్‌లోని సెక్షన్ 406, 420 కింద ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. నిందితులు ప్రస్తుతం పరారీలో ఉన్నట్టు సమాచారం.

## రిజిస్ట్రేషన్లతో భారీగా ఆదాయం

**హైదరాబాద్, ఫిబ్రవరి2( వెలుతురు):**
తెలంగాణలో భూముల ధరలు భారీగా పెరిగాయి. దీంతో స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖకు రికార్డు స్థాయిలో ఆదాయం వచ్చింది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో జనవరి 15 నాటికి రూ.11,957.30 కోట్ల రాబడి వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఒక్క డిసెంబర్ నెలలోనే రిజిస్ట్రేషన్ల ద్వారా ప్రభుత్వ ఖజానాకు రూ.1,391.30 కోట్ల ఆదాయం వచ్చి చేరినట్లు అధికారులు వెల్లడించారు.తెలంగాణలో రియల్ ఎస్టేట్ రంగం మరోసారి పుంజుకుంటోంది. హైదరాబాద్ పట్టణంతో పాటు శివారు ప్రాంతాలు, జిల్లాల్లోనూ ఇళ్ల స్థలాలు, ఫ్లాట్ల కొనుగోళ్లు పెరుగుతున్నాయి. 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఒక్క డిసెంబరు నెలలోనే రిజిస్ట్రేషన్ల ద్వారా ప్రభుత్వానికి రూ.1,391.30 కోట్ల ఆదాయం వచ్చింది. ఇప్పటివరకు నమోదైన రాబడిలో మే నెలలో వచ్చిన రూ.1,390 కోట్లు అధికం. తాజాగా డిసెంబరులో ఆ రికార్డును అధిగమించింది. దీంతో స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ వార్షిక రికార్డులను కూడా అధిగమించి అత్యధిక రాబడిని నమోదు చేసింది.ఈ ఆర్థిక సంవత్సరంలో జనవరి 15 నాటికే రూ.11,957.30 కోట్ల రాబడి వచ్చినట్లు అధికారులు తెలిపారు. గతంలో అత్యధిక రాబడి 2022-23లో రూ.11,806.34 కోట్లు కాగా.. ఆ రికార్డు తుడిచిపెట్టుకుపోయింది. ఈ ఆర్థిక సంవత్సరంలో జనవరి



15 నాటికి స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ పరిధిలోని 144 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో 13.42 లక్షల దస్తావేజులు రిజిస్ట్రేషన్ అయినట్లు అధికారులు తెలిపారు. 2022-23లో 16.12 లక్షల దస్తావేజుల రిజిస్ట్రేషన్లు జరిగినప్పటికీ ఈ ఆర్థిక సంవత్సరం వచ్చినంత రాబడి అప్పుడు రాలేదు.దానికి కారణం భూముల ధరలు తక్కువగా ఉండటం. ప్రస్తుతం భూముల ధరలు భారీగా పెరగడంతోపాటు హైదరాబాద్ శివారు, చుట్టు పక్కల జిల్లాల్లో ఖరీదైన భూముల రిజిస్ట్రేషన్లు అధికమవడమే ఆదాయం పెరగటానికి కారణమని రిజిస్ట్రేషన్ల వర్గాలు చెబుతున్నాయి. నివాస గృహాలు, విల్లాలు, ఫ్లాట్ల రిజిస్ట్రేషన్లతోపాటు ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో ఇటీవల జరిగిన ఖరీదైన డాక్యుమెంట్ల రిజిస్ట్రేషన్ల కారణంగా రాబడి గతం కంటే పెరిగి ఉండొచ్చని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. రానున్న రోజుల్లోనూ రియల్ ఎస్టేట్ రంగం పుంజుకునే అవకాశం ఉందని చెబుతున్నారు.ఇక తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు మెరుగైన సేవలను అందించడానికి ఆధునిక మౌలిక సదుపాయాలు, ప్రజా సౌకర్యాలతో కూడిన అత్యాధునిక ఇంటిగ్రేటెడ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాలను నిర్మిస్తుంది. కొత్త సమీకృత రిజిస్ట్రేషన్ ఆఫీసు భవనాల్లో భూముల రిజిస్ట్రేషన్‌తో పాటుగా.. వివాహ రిజిస్ట్రేషన్ల కోసం మినీ మ్యారేజ్ హాల్స్, గర్భిణులు, పిల్లలు, సీనియర్ సిటిజన్లకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించారు. త్వరలోనే అన్ని జిల్లాల్లో ఇవి అందుబాటులోకి రానున్నాయి.

## వెనిజులాతో ఆయిల్ ఒప్పందం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి2( వెలుతురు):**
పంచంలో చమురు దిగుమతుల్లో భారత్ రెండో స్థానంలో ఉంది. చైనా తర్వాత ఎక్కువ మార్కెట్ ఉన్న దేశం భారతే. అందుకే పెట్రోలియం ఉత్పత్తి దేశాలు భారత్‌కు ఎగుమతి చేయడానికి చూస్తుంటాయి. భారత్ కూడా ఒకే దేశంపై ఆధారపడకుండా వివిధ దేశాలతో అగ్రిమెంట్ చేసుకుంది. ప్రస్తుతం రష్యా నుంచి ఎక్కువ మొత్తంలో చమురు దిగుమతి చేసుకుని యురోపియన్ యూనియన్, ఆఫ్రికా దేశాలకు ఎగుమతి చేస్తోంది. ఫలితంగా భారత్ లాభపడుతోంది. అయితే రష్యానుంచి భారత్ చమురు దిగుమతికి చెక్ పెట్టేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనేక ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటికే చమురు దిగుమతిని సాకుగా చూపి 25 శాతం సుంకాలు విధించారు. తాజాగా వెనెజువెలా చమురు డీల్‌లో భారత్ పాత్రపై అనూహ్య వ్యాఖ్యలు చేశారు. ఎయిర్‌ఫోర్స్ వన్‌లో విలేకరులతో మాట్లాడుతూ, భారత్ ఆ చమురు దిగుమతులు పెంచనుందని





ప్రకటించారు. అయితే దీనిపై భారత్ స్పందించలేదు. వెనెజువెలాలోని భారీగా ఉన్న చమురు నిల్వల కోసమే ట్రంప్ సైలెంట్ ఆపరేషన్ నిర్వహించి అధ్యక్షుడు నికోలస్ మదురో, ఆయన భార్యను ఎత్తుకొచ్చారు. ప్రస్తుతం ఉపాధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్జ్ తాత్కాలిక అధ్యక్ష బాధ్యతలు స్వీకరించారు. ట్రంప్ మాత్రం 'ఆమె నా కోరికల ప్రకారం పాలిస్తోంది. చమురు మొత్తం మాకు చేరే వరకు కొనసాగుతారు' అని ట్రంప్ స్పష్టం చేశారు. 'మేము వెనెజువెలాతో ఒప్పందం కుదుర్చుకున్నాం. భారత్ కూడా చేరనుంది' అని ట్రంప్ తెలిపారు. చైనా కూడా చర్చల్లో ఉందని, దాన్ని స్వాగతిస్తామని చెప్పారు. వెనెజువెలా చమురు నిల్వలు పూర్తిగా అమెరికా నియంత్రణలో ఉన్నాయని స్పష్టం చేశారు.ఇదిలా ఉంటే.. ఇటీవల భారత ప్రధాని మోదీ, రోడ్రిగ్జ్ ఫోన్‌లో మాట్లాడుకున్నారు. ఇంధనం, వాణిజ్యం, పెట్టుబడులపై ద్వైపాక్షిక చర్చలు జరిగాయి. ఈ నేపథ్యంలోనే ట్రంప్ తన ఆధిపత్యం చాటుకునేందుకు భారత్‌ను బద్నాం చేస్తున్నట్లు తెలుస్తోంది.వెనెజువెలా చమురు కొనుగోలుతో భారత్‌కు చమురు దిగుమతులు సులభమవుతాయి. కానీ అమెరికాకు తొలొగ్గాల్సి ఉంటుంది. చైనా పాల్గొంటే గ్లోబల్ ఎనర్జీ డైనమిక్స్ మారవచ్చు. ట్రంప్ వ్యాఖ్యలపై భారత్ అధికారికంగా స్పందించలేదు.

# రాష్ట్రపతి పాలన విధించాలనడం రాజకీయ కుట్రే

**- ప్రతీకారం, గూండాయిజంతో నేరపూరిత కుట్రలు**

**- టీడీపీ పోలిట్‌బ్యూరో సభ్యులు యనమల తీవ్ర విమర్శలు**



**అమరావతి, ఫిబ్రవరి2( వెలుతురు):**
వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగన్.. రాజకీయ ఆయుధాలుగా ప్రతీకారం, గూండాయిజం, నేరపూరిత కుట్రలనే ఉపయోగిస్తున్నారని టీడీపీ పోలిట్‌బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు తీవ్ర విమర్శలు చేశారు. కూటమి ప్రభుత్వ హయాంలో శాంతిభద్రతలు విఫలమయ్యాయని చెబుతున్న జగన్, ఆయన అనుచరులు.. రాష్ట్రంలో ఆర్టికల్ 356 ప్రకారం రాష్ట్రపతి పాలన విధించాలని మాట్లాడటం పూర్తిగా రాజకీయ కుట్రేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో జరుగుతున్న అశాంతి, నేర కార్యకలాపాలకు జగన్, ఆయన అనుచరులే ప్రధాన సృష్టికర్తలని యనమల ఆరోపించారు. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో ప్రతీకార రాజకీయాలతో ప్రత్యర్థులను అణచివేసేందుకు ఇలాంటి చర్యలే చేపట్టిందని గుర్తు చేశారు. అధికారం కోల్పోయాక కూడా అదే విధమైన నేర రాజకీయాలను కొనసాగిస్తున్నారని మండిపడ్డారు. ప్రజాస్వామ్య వ్యవస్థపై జగన్‌కు ఎప్పుడూ నమ్మకం లేదని, విధ్వంసకర రాజకీయాలకు ఆయనే మూల కారణమని వ్యాఖ్యానించారు. శాసనసభ లోపల, వెలుపల.. సీఎం చంద్రబాబుపై జగన్ అనుచరులు అసభ్యకరమైన భాషను ఉపయోగిస్తున్నారని ÷ర్ అయ్యారు. ప్రజలచే ఎన్నికోబడిన నాయకుడిగా ప్రజా సమస్యలను సభలో ప్రస్తావించే ధైర్యం జగన్‌కు లేదని యనమల ఎద్దేవా చేశారు. శాంతిభద్రతలు విఫలమయ్యాయని తప్పుడు ప్రచారం చేస్తూ, బలవంతంగా అధికార పీఠాన్ని చేజిక్కించుకోవాలని జగన్ ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు యనమల. వైసీపీ వర్గ రాజకీయ ప్రవర్తన.. రాష్టాన్ని మాఫియా కార్యకలాపాలకు కేంద్రంగా మార్చే ప్రమాదముం దన్నారు. జగన్ రాజకీయాల్లోని నీచత్వాన్ని ప్రజలు గమనించాలని యనమల రామకృష్ణుడు సూచించారు.

## కాణిపాకంలో అంతరాలయ దర్శనాలు ప్రారంభం



**చిత్తూరు,ఫిబ్రవరి2( వెలుతురు):**
శ్రీకాణిపాకం వరసిద్ధి వినాయకస్వామి అంతరాలయ దర్శనాన్ని ఆదివారం పాలకమండలి, అధికారులు ప్రారంభించారు. ఇటీవల జరిగిన పాలకమండలి సమావేశంలో సామాన్యులకు ప్రాధాన్యమిస్తూ రూ.500 టికెట్‌తో అంతరాలయ దర్శనం కల్పించాలని తీసుకున్న నిర్ణయం మేరకు దీనిని ప్రారంభించారు. ఉదయం 10-11, సాయంత్రం 3-4 గంటల మధ్య అంతరాలయ దర్శనం ఉంటుంది. మొదటి రోజున 438 మంది స్వామివారిని దర్శించుకున్నారు. వారికి ఉచితంగా అభిషేకం లడ్డూ అందించారు. మొదటి టికెట్‌ను ఆలయ ఈవో కొనుగోలు చేసి స్వామిని దర్శించుకున్నారు.


## భద్రత కల్పించాలంటూ హైకోర్టులో జోగి పిటిషన్



**విజయవాడ,ఫిబ్రవరి2( వెలుతురు):**
వైసిపి సీనియర్ నేత, మాజీ మంత్రి జోగి రమేష్ తన భద్రత విషయమై ఎపి హైకోర్టును ఆశ్రయించారు. కృష్ణా జిల్లా ఇబ్రహీంపట్నంలోని తన నివాసంపై టిడిపి కార్యకర్తలు దాడి చేశారని ఆరోపిస్తూ తనకు భద్రత కల్పించాలని కోరుతూ ఆయన లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. మరోవైపు ఆయన కుమారుడు జోగి రోహిత్ కుమార్ కూడా హైకోర్టులో మరో లంచ్ మోషన్ పిటిషన్ వేశారు. తమ ఇంటిపై దాడి జరిగే అవకాశం ఉందని పోలీసులకు ముందుగానే సమాచారం ఇచ్చినా వారు స్పందించలేదని రోహిత్ తన పిటిషన్‌లో ఆరోపించారు. గుంపులుగా వచ్చిన వ్యక్తులు దాడి చేస్తుంటే, అక్కడే ఉన్న పోలీసులు నిలువరించకుండా కేవలం ప్రేక్షకపాత్ర పోషించారని పేర్కొన్నారు. తమకు, తమ కుటుంబ సభ్యులకు ప్రాణహాని ఉందని, వెంటనే భద్రత కల్పించేలా ఆదేశాలు జారీ చేయాలని కోరారు. దాడికి సంబంధించిన ఫొటోలు, వీడియోలను ఆధారాలుగా కోర్టుకు సమర్పిస్తున్నట్లు పిటిషన్‌లో తెలిపారు. ఈ రెండు పిటిషన్లపై ఉన్నత న్యాయస్థానం కాసేపట్లో విచారణ జరపనుంది.

## ముఖ్యమంత్రిని దూషించడం క్షంతవ్యం కాదు

**- అంబటి వ్యాఖ్యలపై మండిపడ్డ కేంద్రమంత్రి వర్మ**



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి2( వెలుతురు):**
ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిపై వైసీపీ నేత అంబటి రాంబాబు చేసిన అసభ్య వ్యాఖ్యలను కేంద్ర సహాయ మంత్రి శ్రీనివాస్ వర్మ తీవ్రంగా ఖండించారు. రాష్ట్ర ముఖ్యమంత్రిని తిట్టడం ప్రజాస్వామ్య విరుద్ధమని, రాజకీయాల్లో నైతిక విలువలకు పూర్తి వ్యతిరేకమని విమర్శించారు. అంబటి రాంబాబు వ్యాఖ్యలు సభ్య సమాజం సిగ్గుపడేలా ఉన్నాయని సోమావరం నాడిక్కడ మండిపడ్డారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాలు కేంద్ర హోంమంత్రిని కలవవచ్చున్నారు. రాష్ట్రంలో వైసీపీ నేత చేసిన అసభ్య వ్యాఖ్యల కారణంగా రాష్ట్ర కూటమి నేతలు వ్యతిరేకత వ్యక్తం చేశారని ఆయన తెలిపారు. రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిందని రాష్ట్రపతి, హోంమంత్రిని కలవాలనుకోవడం వైసీపీ రాజకీయ అజ్ఞానానికి నిదర్శనమని శ్రీనివాస్ వర్మ అన్నారు. గత ఎన్నికల్లో కేవలం 11 సీట్లకు పరిమితమైన వైసీపీకి.. ప్రతిపక్ష హోదా లేదని, ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబించడం మంచిది కాదన్నారు. గౌరవప్రదమైన రాజకీయాలు చేయాలని ఆయన సూచించారు. ఏపీలో వైసీపీ ఆవిర్భావం కావడం రాష్ట్ర ప్రజల కర్మ అని కేంద్రమంత్రి వ్యాఖ్యానించారు. వ్యక్తిగత దూషణలు, కుటుంబ సభ్యులను దూషించడం మంచిది కాదన్నారు శ్రీనివాస్ వర్మ. కొడాలి నాని, అప్పలరాజు, అంబటి రాంబాబు లాంటివారు దూషణలు చేస్తున్నా.. పార్టీ అధ్యక్షుడిగా ఉన్న జగన్ ఇలా మాట్లాడొద్దని చెప్పిన సందర్భాలు లేవని పేర్కొన్నారు. భార్యాబిడ్డలను తిడుతుంటే జగన్ మోహన్ రెడ్డి ఆనందపడిన తీరును అందరూ చూశారని మంత్రి శ్రీనివాస్ వర్మ చెప్పుకొచ్చారు.

## పొరుగుదేశాలకు నిధులు...




**న్యూఢిల్లీ, ఫిబ్రవరి2( వెలుతురు):**
కేంద్ర ప్రభుత్వం తాజాగా ప్రవేశపెట్టిన బడ్జెట్ 2026లో వివిధ దేశాలకు సహాయం చేసేందుకు నిధులు కేటాయించింది. ఆయా దేశాలకు మొత్తంగా నిధుల కేటాయింపు ఈసారి పెరిగినా.. ఆర్థిక ప్రాధాన్యతలను దృష్టిలో పెట్టుకుని టైట్‌గా కేటాయింపులు చేసింది కేంద్రం. అధిక సాయం పొందిన దేశాల్లో ఈసారి కూడా భూటాన్ టాప్‌లో నిలిచింది. ఈ పొరుగు దేశానికి ఈసారి బడ్జెట్‌లో రూ. 2,289 కోట్లు దక్కాయి. ఆ తర్వాత నేపాల్ రూ.800 కోట్లు దక్కించుకుంది. ప్రతి ఏటా బడ్జెట్‌లో మిత్ర దేశాలు, పొరుగు దేశాలకు ఆర్థిక సహాయం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కొన్ని కేటాయింపులు చేస్తుంది. 'నైబర్‌హుడ్ ఫస్ట్' విధానంలో భాగంగా కేంద్రం ఈ నిధులను కేటాయిస్తోంది. ఈ క్రమంలోనే 2026 బడ్జెట్‌లో విదేశీ వ్యవహారాల శాఖకు మొత్తంగా రూ. 22,119 కోట్లు కేటాయించింది. అందులో వివిధ దేశాలకు సహాయం చేసేందుకు రూ. 5,686 కోట్లు కేటాయిస్తున్నట్లు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. కాగా, గతేడాదితో (రూ. 5,483 కోట్లు) పోలిస్తే ఈసారి 4 శాతం నిధులు పెరిగాయి. అయితే ఈ బడ్జెట్‌లో ఆర్థిక సహాయం పొందిన లిస్టులో భారత్ పొరుగు దేశమైన భూటాన్ తొలి స్థానంలో నిలిచింది. ఇక బంగ్లాదేశ్‌తో సంబంధాలకు బీటలు వారుతున్నా.. ఆ దేశానికి కూడా కేటాయింపులు చేయడం విశేషం.భారత్‌కు అత్యంత సన్నిహిత మిత్రదేశం అయిన భూటాన్‌కు.. సాయంలో కేంద్రం అధిక నిధులు కేటాయించింది. 2026-2027 సంవత్సరానికిగానూ భూటాన్‌కు రూ. 2,289 కోట్లు కేటాయించింది. అయితే గతేడాది భూటాన్‌కు రూ. 2,150 కోట్లు ఇవ్వగా.. ఈసారి 6 శాతం నిధులు ఎక్కువగా కేటాయించారు. భూటాన్‌లో మౌలిక సదుపాయాలు, జలవిద్యుత్ ప్రాజెక్టులు, ఆర్థిక సహకారానికి భారత్ ఈ నిధులు కేటాయిస్తోంది.కాగా, నేపాల్, శ్రీలంకకు కూడా నిధులు కేటాయింపులు పెరిగాయి. నేపాల్‌కు గతేడాది కంటే 14 శాతం పెంపుతో రూ. 800 కోట్లు ఇచ్చింది. శ్రీలంకు రూ. 400 కోట్లు ఇచ్చింది. మారిషస్‌కు 10 శాతం పెంపుతో రూ. 550 కోట్లు కేటాయించింది. కాగా, మల్దీవులుకు గతేడాది కంటే 8 శాతం నిధులు తగ్గాయి. ఈ ద్వీప దేశానికి కేంద్రం రూ.550 కోట్లు కేటాయించింది. మరో పొరుగు దేశం అఫ్గానిస్తాన్‌కు నిధుల కేటాయింపుల్లో తేడాలేదు. గతేడాది లాగే ఈసారి కూడా రూ. 150 కోట్లు ఇచ్చింది భారత ప్రభుత్వం. మయన్మార్‌కు 10 శాతం పెంచి రూ. 300 కోట్ల నిధులు కేటాయించింది.ఇవే కాకుండా ఆఫ్రికా ఖండంలోని పలు దేశాలకు మొత్తంగా రూ.225 కోట్లు, లాటిన్ అమెరికా దేశాలకు రూ.120 కోట్లు, యూరేసియన్ దేశాలకు రూ.38 కోట్లు కేటాయింపులు చేసింది కేంద్ర ప్రభుత్వం.

వివిధ దేశాలకు బడ్జెట్‌లో కేటాయించిన నిధుల వివరాలు :
భూటాన్ - రూ. 2288.55 కోట్లు
నేపాల్ - రూ. 800 (గతేడాది కంటే రూ. 100 కోట్లు అదనం)
మాల్దీవులు - రూ. 550 (రూ. 50 కోట్లు తగ్గుదల)
మారిషస్ - రూ. 550 (రూ. 50 అదనం)
శ్రీలంక - రూ. 400 (రూ. 100 కోట్లు అదనం)
మయన్మార్ - రూ. 300 కోట్లు (రూ. 50 కోట్లు తగ్గుదల)
ఆఫ్ఘనిస్తాన్ - రూ. 150 కోట్లు (రూ. 50 కోట్లు అదనం)
బంగ్లాదేశ్ - రూ. 60 కోట్లు ( రూ. 60 కోట్లు తగ్గుదల)
మంగోలియా - రూ. 25 (రూ. 20 కోట్లు అదనం)
సీషెల్స్ - రూ. 19 కోట్లు

# నిజాం నగలు తరలింపుపై ప్రతిష్టంబన





**హైదరాబాద్, ఫిబ్రవరి2( వెలుతురు):**
హైదరాబాద్ రాజ్య చరిత్ర అంటేనే అంతులేని వైభవం. ఆ వైభవానికి తలమానికం 'నిజాం ఆభరణాలు'. ఈ నగలు కేవలం రాచరికపు అలంకరణలు మాత్రమే కావు, అవి దక్కన్ సంస్కృతికి, మొఘలాయిల కాలపు కళా చాతుర్యానికి, గోల్కొండ వజ్రాల స్వచ్ఛతకు నిదర్శనాలు. తాజాగా పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వం చేసిన ప్రకటనతో ఈ నిధికి సంబంధించిన లోతైన విషయాలు మరోసారి వెలుగులోకి వచ్చాయి.ఏడో నిజాం నవాబ్ మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ కాలంలో ఈ నగలు అత్యున్నత దశకు చేరుకున్నాయి. 1948లో హైదరాబాద్ విలీనం తర్వాత, తన వారసుల ఆర్థిక భద్రత కోసం నిజాం రెండు ప్రధాన ట్రస్టులను ఏర్పాటు చేశారు. ఒకటి 1951లో ఏర్పాటు చేసిన నిజాం జ్యువెలరీ ట్రస్ట్ కాగా రెండోది 1952లో ఏర్పాటు చేసిన నిజాం సప్లిమెంటరీ జ్యువెలరీ ట్రస్ట్. ఈ ట్రస్టులలోని 173 ఆభరణాలను విక్రయించకుండా, కేవలం నిజాం కుటుంబ వారసుల హక్కులను కాపాడేలా నిబంధనలు రూపొందించారు. అయితే, కాలక్రమేణా వారసుల మధ్య తలెత్తిన వివాదాలు, పన్ను సమస్యల వల్ల ఈ నిధిని విక్రయించాల్సిన పరిస్థితి ఏర్పడింది.1970వ దశకంలో నిజాం వారసులు ఈ నగల వేలానికి ప్రయత్నించగా, భారత ప్రభుత్వం జోక్యం చేసుకుంది. "ఇవి దేశం గర్వించదగ్గ జాతీయ సంపద, వీటిని విదేశీయులకు విక్రయించకూడదు" అని కేంద్రం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. సుదీర్ఘ కాలం పాటు జరిగిన ఈ న్యాయపోరాటం 1995లో ముగిసింది. అప్పట్లో ఈ నగల విలువపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. అంతర్జాతీయ మార్కెట్లో వీటి విలువ వేల కోట్లు ఉంటుందని అంచనా వేసినప్పటికీ, నిజాం వారసులతో కుదిరిన ఒప్పందం ప్రకారం రూ. 218 కోట్లకు భారత ప్రభుత్వం వీటిని దక్కించుకుంది. ఒప్పందం ప్రకారం, అప్పటి నుంచి ఈ నగలు ముంబైలోని ఆర్‌బీఐ ప్రధాన కార్యాలయంలోని అత్యంత సురక్షితమైన రహస్య గదుల్లో భద్రపరిచారు.ఈ 173 నగల సేకరణలో కొన్ని ప్రపంచ ప్రసిద్ధి గాంచినవి ఉన్నాయి. అందులో జాకబ్ డైమండ్ ఒకటి. ఇది ప్రపంచంలోనే ఐదో అతిపెద్ద వజ్రం. ఇది 184.75 క్యారెట్ల బరువు కలిగి ఉంటుంది. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, నిజాం తన టేబుల్‌పై దీనిని ఒక పేపర్ వెయిట్‌గా వాడేవారు. విక్టోరియా వజ్రం కంటే ఇది పెద్దది. ఇంకో ముఖ్యమైన ఆభరణం సత్లదా. ఏడు వరుసల ముత్యాల హారం ఇది. ఇందులో ఉపయోగించిన ముత్యాలు ప్రపంచంలోనే అత్యుత్తమమైన 'బస్రా' ముత్యాలు. ఇక నిజాం ఖిల్వత్ అలంకరణలు కూడా పేరెన్నికగన్నవి. రాజులు ధరించే దస్తార్ (తలపాగా)పై అలంకరించే 'సర్ పేంచ్'లు ఇవి. వీటిలో వజ్రాలు, పచ్చలు, కెంపులు అత్యంత నైపుణ్యంతో పొదగబడ్డాయి. ఇవేకాక కేవలం పురుషులకే కాకుండా, అంతఃపుర స్త్రీల కోసం రూపొందించిన భారీ కమ్మలు, పట్టీలు, ఉంగరాలు ఇందులో ఉన్నాయి. ఒక్కో ఆభరణం వెనుక నెలల తరబడి శ్రమించిన కళాకారుల ప్రతిభ కనిపిస్తుంది.హైదరాబాద్ పౌరులు, చరిత్రకారులు ఈ నగలను శాశ్వతంగా హైదరాబాద్‌లోని సాలార్‌జంగ్ మ్యూజియంలో లేదా చౌమహల్లా ప్యాలెస్‌లో ఉంచాలని కోరుతున్నారు. నిజాం నగలు ఇక్కడ ఉంటే, హైదరాబాద్ అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా మరింత అభివృద్ధి చెందుతుంది. ఇవి హైదరాబాద్ గడ్డపై పుట్టినవి. స్థానిక ప్రజలకు తమ పూర్వీకుల సంపదను చూసుకునే హక్కు ఉందని భావిస్తారు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం కూడా వీటి తరలింపుపై కేంద్రానికి లేఖలు రాశాయి.అయితే వీటి తరలింపులో అనేక చిక్కుముళ్లు ఉన్నట్టి కేంద్ర మంత్రి పార్లమెంటులో ప్రకటించారు. వీటిని తరలించడం కేవలం ఒక రాజకీయ నిర్ణయం కాదన్నారు. 1995లో రూ. 218 కోట్లకు కొన్న ఈ నిధి ప్రస్తుత మార్కెట్ విలువ రూ. 50,000 కోట్లకు పైగానే ఉంటుందని అంచనా. ఇంతటి విలువైన సొత్తును రోడ్డు లేదా విమాన మార్గంలో తరలించడం అత్యంత సాహసోపేతమైన ప్రక్రియ. ఈ నగలను ప్రదర్శించే మ్యూజియంకు గాలి చొరబడని బుల్లెట్ ప్రూఫ్ గ్లాసులు, లేజర్ సెక్యూరిటీ సిస్టమ్స్, ఆర్మ్డ్ ఫోర్సెస్ రక్షణ అవసరం. అంతేకాక ఆర్‌బీఐ, భారత ప్రభుత్వాల మధ్య ఉన్న పాత ఒప్పందాలను సవరించాల్సి ఉంటుంది.అయితే నిజాం నగల చారిత్రక, సాంస్కృతిక ప్రాధాన్యతను గుర్తిస్తున్నామని కేంద్రం చెప్పడం ఒక ముందడుగు. అయితే, భద్రతా కారణాల దృష్ట్యా హైదరాబాద్‌కు శాశ్వతంగా తరలించలేకపోతున్నామని చెప్పడం పట్ల చరిత్రకారుల్లో కొంత అసంతృప్తి వ్యక్తమవుతోంది. భవిష్యత్తులో సాంకేతికత మరింత అభివృద్ధి చెంది, పటిష్టమైన భద్రతతో ఈ నిధి మళ్లీ

# మంత్రుల ఇళ్ల రిపేర్ కోసం కోటి రూపాయిలా..

## అజారుద్దీన్ ఇంటి రిపేర్ కోసం రూ. 76 లక్షలా...



**హైదరాబాద్, ఫిబ్రవరి2( వెలుతురు):**
తెలంగాణ రాజకీయాల్లో ఇప్పుడు మంత్రి మహ్మద్ అజారుద్దీన్ అధికారిక నివాసం మరమ్మతుల వ్యవహారం సెంటర్ ఆఫ్ ఎట్రాక్షన్‌గా మారింది. ఒకవైపు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ఆందోళన వ్యక్తం చేస్తూనే, మరోవైపు మంత్రుల నివాసాల కోసం భారీగా నిధులు వెచ్చించడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.తెలంగాణ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి, మాజీ క్రికెటర్ మహ్మద్ అజారుద్దీన్‌కు బంజారాహిల్స్ లోని క్వార్టర్ 29 ను ప్రభుత్వం కేటాయించింది. ఈ ఇంటి పునరుద్ధరణ, మరమ్మతుల కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ. 76 లక్షలు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడం వివాదాస్పదమవుతోంది. దీనిపై ప్రతిపక్షాలు మండిపడుతున్నాయి.ప్రభుత్వం విడుదల చేసిన వివరాల ప్రకారం, ఈ భవనం గత 15 ఏళ్లుగా నిరుపయోగంగా ఉంది. దీనివల్ల పైకప్పులు కారడం, ఫ్లోరింగ్ దెబ్బతినడం, విద్యుత్ వైరింగ్ పాడైపోవడం వంటి సమస్యలు ఉన్నాయి. వీటిని చక్కదిద్దడానికి వాటర్ ప్రూఫింగ్, టైల్స్ మార్పు, యూపీవీసీ కిటికీలు, ఆధునిక మాడ్యులర్ కిచెన్, పెయింటింగ్ వంటి పనుల కోసం ఈ భారీ మొత్తాన్ని కేటాయించారు. అయితే, ఇదే సమయంలో ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ నివాసానికి కూడా మరో రూ. 30 లక్షలు కేటాయించడంతో, గత రెండు వారాల్లో మంత్రుల క్వార్టర్ల కోసమే ప్రభుత్వం కోటి రూపాయలకు పైగా ఖర్చు చేస్తోందని స్పష్టమవుతోంది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక సందర్భాల్లో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దారుణంగా ఉందని, గత ప్రభుత్వ హయాంలో చేసిన అప్పుల వల్ల ఖజానా ఖాళీ అయిందని బహిరంగంగానే ప్రకటిస్తూ వస్తున్నారు. రైతు భరోసా, పింఛన్లు, ఇతర సంక్షేమ పథకాలకు నిధుల సర్దుబాటు చేయడం సవాలుగా మారిన తరుణంలో, మంత్రుల నివాసాల కోసం లక్షలాది రూపాయలు కుమ్మరించడం ప్రభుత్వ ద్వంద్వ వైఖరిని సూచిస్తోందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.ప్రభుత్వ నిర్ణయంపై ప్రజల్లోనూ అసహనం వ్యక్తం అవుతోంది. సామాన్యుడు పన్నుల రూపంలో చెల్లించే సొమ్మును ప్రజా ప్రయోజనాల కంటే కూడా పాలకుల విలాసాలకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. రాష్ట్రంలో రోడ్ల మరమ్మతులు, పాఠశాలల మౌలిక సదుపాయాల కంటే మంత్రుల కిచెన్‌లు, వార్డ్‌రోబ్‌లు ముఖ్యమా? అనే ప్రశ్న తలెత్తుతోంది. బీఆర్ఎస్, బీజేపీ నేతలు ఈ అంశాన్ని ప్రభుత్వ వైఫల్యంగా చిత్రీకరిస్తున్నారు. నిధుల కొరత సాకులు చెప్పే ప్రభుత్వం, మంత్రుల విషయంలో మాత్రం ఎందుకు ఉదారంగా వ్యవహరిస్తోందని వారు ప్రశ్నిస్తున్నారు. 15 ఏళ్లుగా ఒక భవనాన్ని గాలికి వదిలేసి, ఇప్పుడు దానిపై భారీగా వెచ్చించడం ప్రభుత్వ భవనాల నిర్వహణలోని వైఫల్యాన్ని ఎత్తి చూపుతోంది.అయితే ప్రభుత్వం ఈ విమర్శలను కొట్టిపారేస్తోంది. మంత్రులు గౌరవప్రదమైన, సురక్షితమైన నివాసాల్లో ఉండటం కనీస అవసరమని, అవి వ్యక్తిగత ఆస్తులు కావు కాబట్టి ప్రభుత్వ ఆస్తులను కాపాడుకోవాల్సిన బాధ్యత తమపై ఉందని నేతలు సమర్థించుకుంటున్నారు. ఎలుకల బెడద, డ్రైనేజీ సమస్యలు, శిథిలావస్థలో ఉన్న భవనాలను నివాస యోగ్యంగా మార్చడానికే ఈ నిధులు ఖర్చు చేస్తున్నామని అధికారులు చెబుతున్నారు.రాజకీయం అంటేనే ప్రజల మనోభావాలతో ముడిపడి ఉన్న అంశం. ముఖ్యంగా రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పుడు పాలకుల జీవనశైలి, ఖర్చులు మరింత పారదర్శకంగా, మితంగా ఉండాలి. ఆడంబరం కంటే అవసరానికే ప్రాధాన్యతనిచ్చినప్పుడే ప్రజల్లో ప్రభుత్వంపై విశ్వాసం పెరుగుతుంది. అజారుద్దీన్ ఇంటి రిపేర్ల వివాదం కేవలం ఒక ఇంటి సమస్య మాత్రమే కాదు.. అది రాష్ట్ర బడ్జెట్ ప్రాధాన్యతలపై జరుగుతున్న పెద్ద చర్చకు సంకేతం. ప్రభుత్వం ఈ విషయంలో ప్రజలకు ఆమోదయోగ్యమైన వివరణ ఇవ్వాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది.

## కింగ్ మేకర్ గా విజయ్...

**చెన్నై, ఫిబ్రవరి2( వెలుతురు):**
తమిళనాడులో మరో మూడు నెలల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ప్రాంతీయ పార్టీలతోపాటు బీజేపీ కూడా తమిళనాడులో అధికారంలోకి రావాలని ప్రయత్నిస్తున్నాయి. ఈమేరకు ఇప్పటికే కసరత్తు ప్రారంభించాయి. ఇక ఈసారి ఎన్నికల్లో సినీ స్టార్ విజయ్ పార్టీ ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. ఇప్పటికే చివరి సినిమా విడుదల విషయంలో ఇబ్బందులు పడుతుండగా, తాజాగా వచ్చిన సర్వే ఫలితాలు విజయ్ పార్టీకి పెద్ద ఊరటనిచ్చాయి. ఇండియా టుడే, సీ ఓటర్ సర్వే ఫలితాలు వెల్లడయ్యాయి.తాజా సర్వేలో ఇండీ+ కూటమి 45% ఓటర్ల మద్దతు సాధించగా, ఎన్డీఏకు 33% లభించింది. కొత్తగా రాజకీయాల్లోకి వచ్చిన టీవీకే 15% ఓటర్లను ఆకర్షించింది. మిగిలిన 7% ఇతర పార్టీలకు విభజించబడింది. ఈ శాతం టీవీకేను గణనీయ శక్తిగా నిలబెట్టింది.విజయ్ మాస్ అప్పీల్, క్లీన్ ఇమేజ్ వల్ల పార్టీ పాపులారిటీ పెరిగింది. పట్టణ, యువత ప్రాంతాల్లో టీవీకే బలం కనిపిస్తోంది. ఇది సంప్రదాయ పార్టీలకు ప్రత్యామ్నాయంగా యువత ఎంపిక చేసుకుంటున్నట్టు సూచిస్తోందితాజా సర్వే ఫలితాలు టీవీకే క్యాడర్‌కు ఎనర్జీ ఇస్తాయి. ప్రస్తుత ట్రెండ్ కొనసాగితే, కూటములు, ప్రభుత్వ ఏర్పాటులో టీవీకే కీలక పాత్ర పోషిస్తుంది. రాజకీయ విశ్లేషకులు టీవీకేను అతీతంగా చూస్తున్నారు. తమిళనాడు రాజకీయాల్లో కొత్త ఆకాంక్షకు టీవీకే సిద్ధమవుతోంది.


# పౌరాణిక పాత్రల్లో ఒదిగిపోవాలి

## పాత్రల్లో పరకాయ ప్రవేశం చేయాల్సిందే

## రామాయణ మూవీపై అరుణ్ గోవిల్







బాలీవుడ్‌లో అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతోన్న చిత్రం 'రామాయణ' సినిమాలోని పాత్రల గురించి నటుడు అరుణ్ గోవిల్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. ఇలాంటి చిత్రాల్లో నటీనటుల లుక్స్‌పై ప్రేక్షకులు ఎక్కువగా ఫోకస్ చేస్తారని తెలిపారు. వారిని జీవితమంతా అదే పాత్రలో గుర్తుంచుకుంటారని అన్నారు. రామానంద్ సాగర్ తెరకెక్కించిన 'రామాయణ్'లో అరుణ్ రాముడిగా కనిపించారు. అప్పటినుంచి రాముడి పాత్ర అనగానే ఆయనే గుర్తుండిపోయేలా అందులో కనిపించి ఆకట్టుకున్నారు. నితేశ్ తివారీ దర్శకత్వంలో రానున్న 'రామాయణ'లో అరుణ్ గోవిల్ దశరథుడి పాత్రలో కనిపించనున్నారు. దీని గురించి మాట్లాడుతూ.. 'ఏదైనా సినిమా వస్తుందంటే దానిని పోల్చడానికి ప్రేక్షకులు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారు. మనం దేవుడి పాత్ర పోషించేటప్పుడు చూడగానే అలానే కనిపించాలని. లుక్స్ చాలా ముఖ్యం. ఆడియన్స్ తెరపై మనల్ని చూడరు.. మన పాత్రలో ఉన్న దేవుడిని చూస్తారు. బహుశా దేవుడు నిజంగా ఇలానే ఉండటాడేమో అనుకోవాలి. అంతలా మనం ప్రభావితం చేయాలని చెప్పారు. ఇక ఈ చిత్రాన్ని 'ఆదిపురుష్'తో పోల్చవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రతి చిత్రం దేనికదే ప్రత్యేకమన్నారు. రణ్‌బీర్ కపూర్ రాముడిగా రానున్న ఈ సినిమాలో సీతగా సాయిపల్లవి కనిపించనున్నారు. రెండు భాగాలుగా రానున్న ఈ చిత్రాన్ని సుమారు రూ.4,000 కోట్లతో రూపొందించనున్నారు. ప్రపంచమంతా ఈ ఇతిహాసాన్ని చూడాలన్న లక్ష్యంతోనే దీన్ని భారీస్థాయిలో రూపొందిస్తున్నట్లు నిర్మాత తెలిపారు. ఇందులో రావణుడిగా యశ్, హనుమంతుడి పాత్రలో సన్నీదేవోల్ నటిస్తున్నారు. కైకేయిగా లారాదత్తా, శూర్పణఖగా రకుల్‌ప్రీత్‌సింగ్ కనిపించనున్నట్లు తెలుస్తోంది. మొదటి పార్ట్ ఈ ఏడాది దీపావళికి, రెండోది 2027 దీపావళికి విడుదల కానున్నాయి.

# అతడి ప్రవర్తన చూసి దూరం పెట్టాను

## మాజీ ప్రియుడి గురించి మృణాల్ కామెంట్స్

కొన్ని రోజులుగా ప్రేమ, పెళ్లి అంశాల్లో వరుసగా వార్తల్లో ఉంటున్నారు నటి మృణాల్ ఠాకూర్. తాజాగా ఆమె తన మాజీ ప్రేమికుడి గురించి చెప్పి మరోసారి నెట్టింట వైరల్‌గా మారారు. అతడితో బంధం ముగిసిపోయినందుకు తానేమీ బాధ పడలేదని తెలిపారు. ఆమె నటించిన తాజా చిత్రం 'దో దీవానే శహర్ మే' ఫిబ్రవరి 20న ప్రేక్షకుల ముందుకురానుంది. దీని ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో తన మాజీ ప్రేమికుడి గురించి ప్రస్తావించారు. నాకు దూకుడు ఎక్కువని నాతో ఉండలేనని బ్రేకప్ చెప్పాడు. నేను యాక్టింగ్ చేయడం కూడా తనకు నచ్చలేదు. విడిపోవడానికి అది కూడా ఓ కారణం. బ్రేకప్ చెప్పినందుకు నేనేం బాధపడలేదు. తన మనస్తత్వం గురించి జాలి పడ్డాను. అలాంటి వాళ్లతో కొనసాగడం కూడా కష్టమే. అందుకే విడిపోయాం. అలాంటివాళ్లతో ఉంటే భవిష్యత్తులో పిల్లలు కూడా అదే భావనలతో పెరుగుతారు. అది నాకు ఇష్టం లేదని మృణాల్ తెలిపారు.కొన్ని నెలలుగా మృణాల్ డేటింగ్ వార్తలు సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే. నటుడు ధనుష్ తో ఆమె రిలేషన్‌లో ఉన్నట్లు ప్రచారం జరిగింది. ధనుష్ తనకు మంచి స్నేహితుడంటూ ఆ ప్రచారాన్ని మృణాల్ ఖండించారు. తర్వాత టీమ్‌ఇండియా స్టార్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ తో ఆమె డేటింగ్‌లో ఉన్నట్లు వార్తలు వచ్చాయి. వీటిపై స్పందిస్తూ.. 'ఇలాంటి రూమర్స్ వినడానికి కూడా హాస్యాస్పదంగా ఉంటాయి. వాళ్లు వార్తలు సృష్టిస్తుంటారు. వాటిని చూసి నేను నవ్వుకుంటాను. ఫ్రీ పీఆర్ స్టంట్స్ ఇవి' అంటూ వాటికి చెక్ పెట్టారు.





# మూవీగా వస్తోన్న మిర్జాపూర్ వెబ్ సీరిస్

యాక్షన్ క్రైం థ్రిల్లర్‌గా ప్రేక్షకుల ముందుకొచ్చి టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలిచిన ఫ్రాంచైజీ సిరీస్ మిర్జాపూర్. ఈ సిరీస్‌లో ఇప్పటికే మూడు సీజన్లు సందడి చేశాయి. పవర్ ఫుల్ క్యారెక్టర్లతో సాగే మూడు సీజన్లకు ప్రేక్షకుల వద్ద నుంచి అదిరిపోయే స్పందన వచ్చింది. కాగా ఈ యూనివర్స్‌ను మరింత ఎక్కువ మంది ప్రేక్షకులకు అందించేందుకు మేకర్స్ సరికొత్త ప్లాన్‌తో వస్తున్నారు. మిర్జాపూర్ ఇక ఫీచర్ ఫిల్మ్‌గా రానుంది. ఈ సినిమా కథను థియేటర్లలో అద్భుతమైన థియాట్రికల్ ఎక్స్‌పీరియన్స్ అందించేలా డిజైన్ చేశారని ఇన్‌సైడ్ టాక్. మిర్జాపూర్ ది ఫిల్మ్ అధికారికంగా షూటింగ్ పూర్తి చేసుకుంది. ప్రొడక్షన్ పనులు పూర్తి చేసుకున్న ఈ మూవీ పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉందని తెలియజేశారు. క్రైం సాగాను బిగ్ స్క్రీన్‌పై ఎలా చూపించబోతున్నారని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు మూవీ లవర్స్. ఈ చిత్రంలో పాపులర్ యాక్టర్లు పంకజ్ త్రిపాఠి, అలీ ఫజల్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. గుర్మీత్ సింగ్ డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రానికి పునీత్ కృష్ణ కథనందిస్తున్నారు. ఎక్సెల్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై రితేశ్ సిధ్వానీ, ఫర్హాన్ అక్తర్ నిర్మిస్తున్నారు. విడుదలకు సంబంధించిన వివరాలపై త్వరలోనే క్లారిటీ ఇవ్వనున్నారు మేకర్స్. గుర్మీత్‌సింగ్, ఆనంద్ అయ్యర్ సంయుక్తంగా దర్శకత్వం వహించిన మిర్జాపూర్ వెబ్ సిరీస్‌లో పంకజ్ త్రిపాఠి, శ్వేతా త్రిపాఠి, అలీ ఫజల్, హర్షిత గౌర్, విజయవర్మ తదితరులు నటించారు.


# ఓటిటిలో ట్రెండ్ అవుతున్న శంబాలా

ఆది సాయికుమార్ నటించిన మిస్టిక్ థ్రిల్లర్ మూవీ 'శంబాల'. గతేడాది చివర్లో విడుదలైన ఈ సినిమా జనవరి 22న ఆహా వేదికగా ఓటీటీలోకి అందుబాటులోకి వచ్చింది. తాజాగా ఈ చిత్రం ఓటీటీలో రికార్డు సృష్టించింది. 10 రోజుల్లో 100 మిలియన్ స్ట్రీమింగ్ మినిట్స్ దాటి అత్యధికంగా వీక్షించిన చిత్రాల్లో ఒకటిగా నిలిచింది. ఈ విషయాన్ని తెలియజేస్తూ.. ప్రేక్షకులకు చిత్రబృందం కృతజ్ఞతలు తెలిపింది. యుగంధర్ ముని దర్శకత్వం వహించిన ఈ సినిమాలో అర్చన అయ్యర్ హీరోయిన్. కథేంటంటే..: 1980వ దశకం నేపథ్యంలో సాగే కథ ఇది. వెయ్యేళ్ల చరిత్ర ఉన్న ఓ ఊరు శంబాల. అక్కడ ఆకాశం నుంచి ఓ ఉల్క పడుతుంది. అప్పటినుంచి ఊరిలో అనూహ్యమైన సంఘటనలు జరగడం మొదలవుతాయి. ఉన్నట్టుండి ఎవరో ఒకరు విచిత్రంగా ప్రవర్తిస్తూ హత్యలు చేస్తారు, ఆత్మహత్యలకు పాల్పడతారు. దాంతో బండ భూతం ఆవహించిందంటూ ఊరి జనం భయంతో వణికిపోతుంటారు. మూఢ నమ్మకాలు రాజ్యమేలుతాయి. ఆ రహస్యాలను ఛేదించేందుకు ప్రభుత్వం విక్రమ్ (ఆది సాయి కుమార్) అనే యువ శాస్త్రవేత్తని ఆ గ్రామానికి పంపిస్తుంది. సైన్స్‌నే నమ్ముకుని విధులు నిర్వర్తించే విక్రమ్ ఆ ఊళ్లో జరుగుతున్న సంఘటనల వెనక రహస్యాల్ని ఛేదించాడా? ఆ ఊరిలో కనిపించిన దేవి (అర్చన అయ్యర్) ఎవరు? విక్రమ్ నమ్ముకున్న సైన్స్‌కీ, ఊరి చరిత్ర వెనకున్న శాస్త్రానికి మధ్య సంఘర్షణ ఎలా సాగిందన్నది మిగతా కథ.





# కొత్త తారలతో మ్యాడ్-3 చిత్రీకరణ

టాలీవుడ్‌లో యూత్‌ఫుల్ కామెడీ ఎంటర్‌టైనర్‌లుగా భారీ విజయాలను అందుకున్న 'మ్యాడ్', 'మ్యాడ్ 2' చిత్రాలు బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్లుగా నిలిచిన విషయం తెలిసిందే. దర్శకుడు కళ్యాణ్ శంకర్ తెరకెక్కించిన ఈ రెండు చిత్రాలు యువతను విపరీతంగా ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా ఫన్, ఫ్రెండ్‌షిప్, కాలేజ్ బ్యాక్‌డ్రాప్‌తో సాగిన ఈ సిరీస్‌కు ప్రత్యేకమైన ఫ్యాన్ బేస్ ఏర్పడింది. నార్నె నవీన్, రామ్ నితిన్, సంగీత్ శోభన్ హీరోలుగా నటించి మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ఇప్పుడు ఈ సక్సెస్‌ఫుల్ ఫ్రాంచైజీకి కొనసాగింపుగా 'మ్యాడ్ 3' ను తెరపైకి తీసుకురావడానికి మేకర్స్ సిద్ధమవుతున్నారు. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్‌ను అధికారికంగా ప్రకటించిన నిర్మాతలు, ఈసారి కొత్త కాన్సెప్ట్‌తో పాటు కొత్త కాస్టింగ్‌ను కూడా పరిచయం చేయాలని భావిస్తున్నట్లు ఇండస్ట్రీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. గత చిత్రాల్లో కనిపించిన హీరోల స్థానంలో ఈసారి కొత్త యువ నటులను తీసుకొస్తున్నట్లు సమాచారం. ఈ కొత్త కాస్టింగ్‌లో భాగంగా 'లిటిల్ హార్ట్స్' ఫేమ్ జేయ్ కృష్ణ, 'కోర్ట్' ఫేమ్ హర్ష్ రోషన్ పేర్లు వినిపిస్తున్నాయి. యంగ్ టాలెంట్‌ను ప్రోత్సహిస్తూ ఫ్రెష్ ఫేస్‌లతో ఈ చిత్రాన్ని రూపొందించాలన్న ఆలోచనలో మేకర్స్ ఉన్నట్లు తెలుస్తోంది. ఇదే సమయంలో సినిమాకు 'మ్యాడ్ జూనియర్స్' అనే టైటిల్‌ను ఫిక్స్ చేయాలనే నిర్ణయానికి వచ్చినట్లు ఫిల్మ్‌నగర్‌లో ప్రచారం జరుగుతోంది. టైటిల్ ద్వారా కూడా ఈ చిత్రం కొత్త తరం యువత కథగా ఉండబోతుందనే సంకేతాలు ఇస్తున్నట్లు తెలుస్తోంది. ఇక ఈ మూవీ షూటింగ్ ఇప్పటికే ప్రారంభమైనట్లు సమాచారం. త్వరలోనే ఫస్ట్ లుక్, టీజర్ వంటి అప్డేట్స్ విడుదల చేసే అవకాశముంది. హాస్యం, ఫ్రెండ్‌షిప్, కాలేజ్ లైఫ్ ఎలిమెంట్స్‌తో ఈ చిత్రం రూపొందనుందని అంచనా వేస్తున్నారు. ఈ ప్రాజెక్ట్‌ను ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు.




# జైలర్-2లో షారూఖ్ ఖాన్





తమిళ సూపర్ స్టార్ రజినీకాంత్ కాంపౌండ్ నుంచి రాబోతున్న మోస్ట్ అవెయిటెడ్ క్రేజీ సీక్వెల్ జైలర్ 2. తలైవా టైటిల్ రోల్‌లో నటిస్తోన్న ఈ చిత్రానికి కోలీవుడ్ డైరెక్టర్ నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వం వహిస్తున్నాడు. సీక్వెల్‌లో శివరాజ్‌కుమార్, మోహన్ లాల్ పాత్రలు రిపీట్ కానున్నాయని ఇప్పటికే వార్తలు వచ్చాయి. మరోవైపు తాజాగా బాలీవుడ్ బాద్ షా షారుక్ ఖాన్ ఇందులో కీలక పాత్రలో నటిస్తున్నాడని అప్‌డేట్ కూడా వచ్చింది. కాగా దీనిపై అఫీషియల్ న్యూస్ అభిమానుల్లో జోష్ నింపుతోంది. జైలర్ 2 నెక్ట్స్ షెడ్యూల్ ముంబైలో జరుగనుంది. తాజా సమాచారం ప్రకారం వచ్చే వారం షురూ కానున్న ఈ షెడ్యూల్‌లో షారుక్ ఖాన్ జాయిన్ అవ్వబోతున్నాడు. ఈ షెడ్యూల్‌లో షారుక్‌ఖాన్‌పై వచ్చే కీలక సన్నివేశాలను చిత్రీకరించనున్నట్టు ఇన్‌సైడ్ టాక్. మొత్తానికి నెల్సన్ దిలీప్ కుమార్ షారుక్ ఖాన్‌ను ఎలాంటి స్పెషల్ రోల్‌లో చూపించబోతున్నాడు.. తలైవా, షారుక్ ఖాన్ కాంబోలో సీన్లుంటాయా..? అన్నది తెలియాల్సి ఉంది. సిల్వర్ స్క్రీన్‌పై ఇద్దరు స్టార్ యాక్టర్లను చూసేందుకు ఎక్జయిటింగ్‌గా ఎదురుచూస్తున్నారు మూవీ లవర్స్, అభిమానులు. జైలర్ 2ను 2026 జూన్ 12న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నామని ఇప్పటికే రజినీకాంత్ క్లారిటీ కూడా ఇచ్చాడని తెలిసిందే. సీక్వెల్‌లో బాలీవుడ్ భామ విద్యాబాలన్‌తోపాటు కోలీవుడ యాక్టర్ సంతానం కీలక పాత్రల్లో నటిస్తున్నారని తెలుస్తుండగా.. మరి రాబోయే రోజుల్లో ఈ స్టార్ యాక్టర్లపై అఫీషియల్ అప్‌డేట్ ఏమైనా ఇస్తారేమో చూడాలి. జైలర్ ఫస్ట్ పార్టులో రమ్యకృష్ణ, వినాయకన్, వసంత్ రవి, మోహన్ లాల్, శివరాజ్ కుమార్, తమన్నా కీలక పాత్రల్లో నటించారని తెలిసిందే. సీక్వెల్‌లో ఎవరెవరుండబోతున్నారన్నదానిపై మేకర్స్ అధికారికంగా ప్రకటించాల్సి ఉంది.

## చెత్తకుప్పలో వ్యక్తి మృతదేహం లభ్యం

**కామారెడ్డి,ఫిబ్రవరి2( వెలుతురు):**
కామారెడ్డిలో దారుణం చోటుచేసుకుంది. గుర్తుతెలియని వ్యక్తిని దుండగులు అతి కిరాతకంగా హతమార్చారు. పట్టణంలోని ఓ ప్రార్థనా మందిరం సమీపంలో ఉన్న చెత్తకుప్పలో మృతదేహం లభ్యమైంది. మృతదేహాన్ని ముక్కలు చేసి సంచిలో పెట్టి అక్కడ పడేశారు. కాళ్లు, మొండెం అందులో ఉన్నాయి. కనిపించని తల, చేతుల కోసం పోలీసులు గాలింపు చేపట్టారు. దుండగులు ఎక్కడో హత్య చేసి మృతదేహం సగభాగాన్ని ఇక్కడ పడేసినట్లు అనుమానిస్తున్నారు.

## చెట్టును బలంగా ఢీకొన్న టూవీలర్

**- ఇద్దరి ప్రాణాలను మింగిన అతివేగం**

**తిరుపతి,ఫిబ్రవరి2( వెలుతురు):**
తిరుపతి జిల్లా నాగలాపురం మండలం కృష్ణాపురం వద్ద సోమవారం రోడ్డు ప్రమాదం జరిగింది. చెన్నై నుంచి తిరుపతికి వ్యక్తిగత పనుల నిమిత్తం వెళ్తున్న ఇద్దరు యువకులు ప్రమాదానికి గురయ్యారు. కృష్ణాపురం వద్ద ఉన్న ప్రమాదకరమైన మలుపులో వేగంగా వస్తున్న బైక్.. ఒక్కసారిగా అదుపుతప్పి హైవే పక్కనే ఉన్న చింత చెట్టును బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో ఇద్దరు యువకులు అక్కడిక్కడే ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను పరిశీలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈ ప్రమాదంలో బైక్‌పై ప్రయాణిస్తున్న ఇద్దరు యువకులకు తల భాగంలో తీవ్ర గాయాలు కావడంతో ఘటనా స్థలంలోనే మృతిచెందారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను సమీపంలోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించే ఏర్పాట్లు చేస్తున్నారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## ఆదోని గ్రానైట్ ఫ్యాక్టరీలో ఘోరం

**- గ్రానైట్ బండ తగిలి కార్మికుడు మృతి**

**కర్నూలు,ఫిబ్రవరి2( వెలుతురు):**
కర్నూలు జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. ఆదోని డివిజన్ కపటి గ్రామ శివారులోని ఒక గ్రానైట్ ఫ్యాక్టరీలో జరిగిన ప్రమాదం.. ఓ వలస కూలీ ప్రాణాన్ని బలిగొంది. గ్రానైట్ ఫ్యాక్టరీలో పనులు జరుగుతున్న సమయంలో అనుకోని రీతిలో ఈ ఘటన చోటుచేసుకుంది.ఫ్యాక్టరీలో గ్రానైట్ రాళ్లను ప్రాసెస్ చేస్తున్న సమయంలో ప్రమాదవశాత్తూ భారీ రాతి బండ ఒక్కసారిగా ఎగిరి కార్మికుడిపై పడింది. బండరాయి బలంగా తగలడంతో ఆ కార్మికుడు తీవ్ర గాయాలపాలై ఘటనా స్థలంలోనే ప్రాణాలు వదిలాడు. మృతిచెందిన కార్మికుడిని రాజమాల్‌గా గుర్తించారు. ఆయన ఉపాధి కోసం పశ్చిమ బెంగాల్ నుంచి వచ్చిన వలస కార్మికుడని సహచర కార్మికులు తెలిపారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న ఆదోని రూరల్ పోలీసులు.. తక్షణమే ఫ్యాక్టరీకి చేరుకున్నారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఫ్యాక్టరీలో రక్షణ చర్యలు లోపించాయా లేదా అనే కోణంలో కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడి కుటుంబ సభ్యులకు ఈ సమాచారాన్ని అందించారు. ఫ్యాక్టరీలు, మైనింగ్ ప్రాంతాల్లో కనీస భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం వల్ల ప్రాణాలు పోతున్నాయని కార్మిక సంఘాలు ఆందోళన వ్యక్తం చేశాయి.

## బంగ్లా చెరనుంచి బయటపడ్డ మత్స్యకారులు

**విశాఖపట్టణం,ఫిబ్రవరి2( వెలుతురు):**
సముద్రంలో వేటకు వెళ్లి బంగ్లాదేశ్ తీర ప్రాంతంలో పొరపాటున ప్రవేశించి గత ఏడాది అక్టోబర్‌లో అరెస్ట్ కాబడి, దాదాపు నాలుగు మాసాల పాటు బంగ్లాదేశ్ జైలులో ఉన్న 9 మంది మత్స్యకారులు విడుదలయ్యారు. సోమవారం తెల్లవారుజామున 5 గంటల సమయంలో స్థానిక ఫిషింగ్ హార్బర్ కు వీరంతా చేరుకున్నారు. ఈ మత్స్యకారులంతా విజయనగరం జిల్లాకు చెందినవారు. ఆర్డీవో ఎస్.సుధాకర్, ఫిషరీస్ డిపా÷-టం÷-మెంట్ జాయింట్ డైరెక్టర్ ఎస్. లక్ష్మణరావు, ఎపి మేకనైజ్డ్ బోటు అసోసియేషన్ అధ్యక్షులు మైలపల్లి లక్ష్మణరావు, చీకటి రమేష్, గరికిన రవి, తదితరులు కలిసి తీర ప్రాంతానికి చేరుకున్న మత్స్యకారులకు స్వాగతం పలికి వారందరికీ స్వీట్లు పంపిణీ చేశారు.

## 8న కృష్ణానదిలో...కృష్ణాతీరం కవితాహారం

**విజయవాడ,ఫిబ్రవరి2( వెలుతురు):**
తెలుగు సాహిత్యాన్ని మరింతగా ప్రోత్సహించేందుకు, నేటితరం సాహిత్యాన్ని రికార్డు చేసి ముందుతరాలకు దాచి వుంచేందుకు మల్లెతీగ సాహిత్య సేవాసంస్థ-ఎన్టీఆర్ జిల్లా యంత్రాంగం సహకారంతో ఫిబ్రవరి 8న ఆదివారం కష్ణానదిలో బోధిసిరి పడవపై వినూత్నంగా 'కృష్ణాతీరం- కవితాహారం' కవి సమ్మేళనం నిర్వహిస్తోంది. లబ్ద ప్రతిష్టులైన నాటితరం కవులతోపాటు నేటితరం కవుల నుండి ఎంపిక చేసుకున్న 50 మంది కవులు ఈ కవి సమ్మేళనంలో తమ కవితల్ని వినిపిస్తారు. ఈ కార్యక్రమం ఉదయం 10 గంటలకు మొదలై సాయంత్రం 4 గంటలకు ముగుస్తుంది. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ ముఖ్యఅతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. ఆంధ్రప్రదేశ్ సజనాత్మకత, సంస్కృతి సమితి సంచాలకులు రేగుళ్ళ మల్లికార్జునరావు, పర్యాటక శాఖ అధికారులు హాజరవుతారు.

## వైకాపా గుర్తింపు రద్ద చేయాల్సిందే

**- ఎన్నికల సంఘానికి లేఖ రాస్తానన్న గంటా**



**విశాఖపట్నం,ఫిబ్రవరి2( వెలుతురు):**
భవిష్యత్ తరాలు ఆందోళన చెందేలా వైకాపా నేతలు వ్యవహరిస్తున్నారని టిడిపి భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు విమర్శించారు. ఆ పార్టీ గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ అంశంపై కేంద్ర ఎన్నికల సంఘానికి లేఖ రాయనున్నట్లు తెలిపారు. సీఎం చంద్రబాబుపై మాజీ మంత్రులు అంబటి రాంబాబు అసభ్య వ్యాఖ్యల నేపథ్యంలో విశాఖలో గంటా శ్రీనివాసరావు మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా మాజీ సీఎం జగన్‌తో పాటు వైకాపా నేతలు అంబటి రాంబాబు, కొడాలి నాని, పేర్ని నాని, జోగి రమేశ్, రోజా చేసిన మురికి వ్యాఖ్యల వీడియోలను ఆయన ప్రదర్శించారు. నాలుగు సార్లు సీఎంగా ఉన్న చంద్రబాబును ఉద్దేశించి ఇష్టానుసారంగా మాట్లాడితే ప్రజల్లో ఆగ్రహం ఉంటుందని గంటా శ్రీనివాసరావు అన్నారు. వైకాపా హయాంలో ఆయన్ను విశాఖ ఎయిర్‌పోర్ట్‌లో ఘోరంగా అడ్డుకున్నారని చెప్పారు. ఉనికిని కాపాడుకునేందుకు ఆ పార్టీ యత్నిస్తోందని.. పైగా కులాలను ఆపాదిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే.. అసెంబ్లీలో వైఎస్ఆర్ సైతం క్షమాపణ చెప్పిన ఘటనలు చూశామన్నారు.

## కావాలనే ఏపిలో అల్లర్లకు వైసిపి కుట్ర

**- శాంతిభద్రతలు సమస్య సృష్టించే పన్నాగం**

**- బీజేపీ ఎంపీలు సీఎం రమేశ్, పురందేశ్వరిల ఆగ్రహం**



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి2( వెలుతురు):**
ఏపీలో కావాలనే జగన్ అండ్ కో అల్లర్లు సృష్టించారని బీజేపీ ఎంపీలు సీఎం రమేశ్, పురంధేశ్వరిలు మండిపడ్డారు. రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్య సృష్టించాలన్న కుట్రలు బయటపడ్డాయని అన్నారు. జగన్ కనుసన్నల్లోనే జోగి రమేశ్ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారని ఎంపీ సీఎం రమేశ్ ధ్వజమెత్తారు.వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై బీజేపీ ఎంపీ సీఎం రమేశ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీలో శాంతిభద్రతలు ఉన్నాయా లేదా అనేది కేంద్ర ప్రభుత్వానికి తెలుసన్నారు. మూడు రోజుల నుంచి ఏపీలో జరుగుతున్న పరిణామాలు చూస్తున్నామన్నారు. అంబటి, జోగి రమేశ్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్టు తెలిపారు. సీఎం చంద్రబాబుది కన్‌స్ట్రక్టివ్ మోడ్.. జగన్‌ది డిస్ట్రక్టివ్ మోడ్ అని ఎంపీ రమేశ్ విమర్శించారు. కావాలనే వైసీపీ నేతలు రెచ్చగొట్టే విధంగా మాట్లాడుతున్నారని రమేశ్ ÷ర్ అయ్యారు. వైసీపీ ట్రాప్‌లో ఎవరూ పడొద్దని సూచించారు. కూటమి నేతలు ఎవరూ తప్పు చేయొద్దని కోరారు. సీఎం చంద్రబాబు ఏపీలో శాంతిభద్రతలను కాపాడుతున్నారని స్పష్టం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో సీఎం చంద్రబాబు ఏపీలో సుపరిపాలన అందిస్తున్నారని వెల్లడించారు. ఏపీలో ఉండే వైసీపీ నాయకులకు బ్జడెట్‌పై ఏ మాత్రం అవగాహన లేదని ఎంపీ రమేశ్ అన్నారు. మరోసారి వారు బ్జడెట్ పూర్తిగా చదువుకోవాలని సూచించారు. వైసీపీ నేతలకు ఎంతసేపూ దోచుకోవాలి, దాచుకోవాలనే ఆలోచనేనని ఎంపీ రమేశ్ విమర్శలు చేశారు. సీఎం చంద్రబాబుపై మాజీ మంత్రి అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలపై బీజేపీ రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి ఆగ్రహం వ్యక్తం చేశారు. సభ్య సమాజం తలదించుకునే విధంగా అంబటి వ్యాఖ్యలున్నాయని ధ్వజమెత్తారు. చంద్రబాబు తల్లిని అవమానించే విధంగా అంబటి మాట్లాడారని ఆగ్రహించారు. మహిళా లోకం కూడా ఆయన వ్యాఖ్యలను సహించదని తెలిపారు. ఇలాంటి దుశ్చర్యలను సభ్యసమాజం గర్హిస్తుందన్నారు.

## 9,10 తేదీల్లో ఉస్మానిలో తెలుగు లిటరరీ కాంగ్రెస్



**హైదరాబాద్,ఫిబ్రవరి2( వెలుతురు):**
ఈనెల 9, 10 తేదీల్లో రూమ్ నెంబర్ 133, ఆర్ట్స్ కళాశాల, ఉస్మానియా విశ్వవిద్యాలయం రెండు రోజులపాటు రెండవ తెలుగు లిటరరీ కాంగ్రెస్ జరగబోతోంది. యువరచయితల సాహిత్య సజన కేంద్రంగా జరగబోతున్న ఈ కాంగ్రెస్లో మొత్తం పది సెషన్లు ఉంటాయి. దాదాపు 55 మంది యువ కవులు, రచయితలు, నవలాకారులు, విమర్శకులు, సినిమా రచయితలు పాల్గొంటారని ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కాసిం తెలిపారు. ఈ రెండు రోజులూ ఆర్ట్స్ కళాశాల ముందు బహిరంగ ఆవరణలో కవితా దునియా, కవిత జిందగీ పేర్లతో కవితా పఠనం, గాన/కళా ప్రదర్శనలు జరుగుతాయి. దీంట్లో దాదాపు 40 మంది యువ కవిగాయకులు, జానపద వత్తికళా ప్రదర్శకులు పాల్గొంటారు. ఈ రెండవ కాంగ్రెస్ కు డైరెక్టర్‌గా ఉస్మానియా విశ్వవిద్యాలయ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్, ప్రొఫెసర్ చింతకింది కాశీం, కన్వీనర్‌గా తెలుగుశాఖ అధ్యక్షులు, ఆచార్య సాగి కమలాకర శర్మవ్యవహరిస్తారు.

## తెలుగు రాష్ట్రాల్లో పులి సంచారం కలకలం

**- కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న ప్రచారం**

**- తొర్రేడులో పులిజాడతో ప్రజల భయాందోళన**

**- అప్రమత్తంగా ఉండాలని అటవీ అధికారుల హెచ్చరిక**

**- పులిని పట్టుకునేందుకు బోను, సిసి కెమెరాల ఏర్పాటు**

**రాజమహేంద్రవరం,ఫిబ్రవరి2( వెలుతురు):**
రాజమహేంద్రవరం మండలంలోని తొర్రేడులో పెద్దపులి సంచరిస్తున్నట్లు అటవీశాఖ అధికారులు తెలిపారు. పెద్దపులి దాడిలో మృతి చెందిన రెండు ఆవులు, దూడ కళేబరాలను వారు గుర్తించారు. పెద్దపులిని పట్టుకునేందుకు తొర్రేడు తోటల్లో పులిబోను, ట్రాప్ కెమెరాలు ఏర్పాటు చేశారు. రాజమహేంద్రవరం రూరల్, కోరుకొండ, సీతానగరం మండలాల్లో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు డీఈవో సోమవారం సెలవు ప్రకటించారు. పోలవరం జిల్లా దేవీపట్నం మండలంలోని ప్రజల్ని, పర్యాటకుల్ని అధికారులు అప్రమత్తం చేశారు. ఛత్తీస్‌గఢ్ నుంచి రెండు పెద్ద పులులు జనారణ్యంలోకి వచ్చినట్టు అటవీ అధికారులు భావిస్తున్నారు. అయితే రెండు తెలుగు రాష్ట్రాల్లో పెద్ద పులుల సంచారం కలకలం రేపుతున్నాయి. తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్‌లోని పలు జిల్లాల్లో పులుల సంచారం ఎక్కువైపోయింది. మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలనుంచి తెలుగు రాష్ట్రాల్లోకి వచ్చిన పులులు అలజడి సృష్టిస్తున్నాయి. మొన్నటి వరకు ఏలూరు జిల్లా ఏజెన్సీని వణికించిన



పెద్దపులి ఇప్పుడు తూర్పు గోదావరిలోకి ప్రవేశించింది. నిన్న రాజమహేంద్రవరం రూరల్ తొర్రేడులో పశువులపై దాడి చేసి చంపేసింది. పులి దాడిపై స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు మీడియా సమావేశం నిర్వహిస్తుండగా.. వారి వెనకాలే పులి కనిపించింది. పులి సంచారం నేపథ్యంలో ప్రభుత్వం అప్రమత్తమైంది. ఈ మేరకు రాజమండ్రి రూరల్, కోరుకుంట్ల, సీతానగరం మండలాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు సెలవులు ప్రకటించింది. పిల్లల్ని బయటకు వెళ్లినీయకుండా జాగ్రత్త తీసుకోవాలని తల్లిదండ్రులకు సూచించింది. ఇక నెల్లూరు జిల్లా దత్తలూరు మండలం నందిపాడులోనూ పెద్దపులి కలకలం సృష్టిస్తోంది. రేమానుకుంట వద్ద స్థానికులకు పెద్దపులి కనిపించింది. దీంతో ఉదయగిరి పరిసర ప్రాంతాలవారు భయాందోళనలో బిక్కుబిక్కుమంటూ జీవిస్తున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో పెద్దపులి సంచారం.. జనాలతో పాటు ఫారెస్ట్ అధికారుల కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. 15 రోజులుగా ఫారెస్ట్ అధికారులు పెద్దపులిని పట్టుకోవటానికి ఎంతగానో ప్రయత్నిస్తున్నారు. అయినప్పటికీ లాభం లేకుండా పోయింది. మహారాష్ట్రలోని తిప్పేశ్వర్ అభయారణ్యం నుంచి ఆ పెద్దపులి వచ్చినట్లు ఫారెస్ట్ అధికారులు చెబుతున్నారు. ఈ పెద్దపులి యాదాద్రి భువనగిరితో పాటు సిద్ధిపేట జిల్లా సరిహద్దులోనూ సంచరిస్తోంది. ఇక హైదరాబాద్ శివారు ప్రాంతంలోనూ ఓ పెద్దపులి తిరుగుతున్నట్లు సమాచారం.

## కాంగ్రెస్ ప్రభుత్వానికి సుప్రీంలో ఎదురుదెబ్బ

**- సోషల్ మీడియా పోస్టులపై అప్పీల్ తిరస్కరణ**



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి2( వెలుతురు):**
కాంగ్రెస్ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో మరోసారి ఎదురుదెబ్బ తగలింది. సామాజిక మాధ్యమాల పోస్టులపై రాష్ట్ర ప్రభుత్వం అడ్డగోలుగా కేసులు పెట్టడం ఏ మాత్రం చెల్లదంటూ గతంలో హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం చేసిన అప్పీల్‌ను అత్యున్నత ధర్మాసనం తిరస్కరించింది. సోషల్ మీడియా పోస్టులపై అక్రమ కేసులు పెట్టడం ఏమాత్రం చెల్లదని గత ఏడాది సెప్టెంబర్‌లో హైకోర్టు సంచలన తీర్పును ఇచ్చింది. రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులతో పాటు చట్టాల స్ఫూర్తితోనే పోలీసులు పని చేయాలని హైకోర్టు స్పష్టం చేసింది. ఈ తీర్పు అప్రజాస్వామిక పద్ధతులతో సోషల్ మీడియా యాక్టివిస్టులను అణచివేయాలని చూస్తున్న ప్రభుత్వానికి ఒక హెచ్చరికగా మారింది. ఒక ట్వీట్ చేసినందుకు సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేసినందుకు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా పోస్టులు చేసినందుకు కేసులు పెడతామంటే చెల్లదని, కేసులు పెట్టే ప్రతి వ్యక్తి ఏ విధంగా తనకు వ్యక్తిగతంగా నష్టం జరిగిందో చెప్పాల్సిన అవసరం బాధ్యత ఉంటుందని అప్పుడే ఎఫ్ఐఆర్లు నమోదు చేయాలని కఠినమైన ఆదేశాలను మార్గదర్శకాలను జారీ చేసింది. ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా చేసిన పోస్టుల వలన మనోభావాలు దెబ్బతిన్నాయి, సామాజిక సమతుల్యత దెబ్బతింటుంది అంటూ అసత్యపు పునాదుల పైన ఆక్రమ కేసులు ఇప్పటిదాకా పెట్టిన ప్రభుత్వానికి ఈ తీర్పు ఒక గట్టి ఎదురు దెబ్బ అని చెప్పవచ్చు. హైకోర్టు తన తీర్పులో ఇచ్చిన మార్గదర్శకాలు చాలా స్పష్టంగా ఉన్నాయి. పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసే ముందు ఫిర్యాదుదారుడు స్వయంగా బాధితుడా కాదా అనేది నిర్ధారించుకోవాలి, మూడవ పక్షం చేసే ఫిర్యాదులు పరువు నష్టం కేసులలో చెల్లవు. ప్రాథమిక విచారణ లేకుండా ఎఫ్ఐఆర్ నమోదు చేయకూడదు. అంతేకాకుండా, కేవలం రాజకీయ విమర్శలు లేదా కఠినమైన వ్యాఖ్యలను నేరంగా పరిగణించకూడదు. హింసను ప్రేరేపిస్తేనే అలాంటి కేసులు నమోదు చేయాలి. పరువు నష్టం అనేది నాన్-కాగ్నిజబుల్ నేరం కాబట్టి, నేరుగా ఎఫ్ఐఆర్ నమోదు చేయకుండా, ఫిర్యాదుదారుడు మెజిస్ట్రేట్‌ను సంప్రదించాలని హైకోర్టు సూచించింది. చివరగా, పోలీసులు అరెస్టు చేసేటప్పుడు ఆర్నేష్ కుమార్ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలను తప్పనిసరిగా పాటించాలని, రాజకీయ ప్రేరేపితమైన లేదా నిరాధారమైన ఫిర్యాదులను తిరస్కరించాలని ఆదేశించింది. బీఆర్ఎస్ పార్టీ ట్వీట్లను రీట్వీట్ చేసినందుకు గానూ సోషల్ మీడియా వారియర్ శశిధర్ గౌడ్, అలియాస్ నల్ల బాలుపై పోలీసులు అక్రమంగా నమోదు చేసిన మూడు కేసులను హైకోర్టు కొట్టివేసింది.

## ప్రజాగ్రహంతోనే అంబటి రాంబాబుపై దాడి

**- వంగవీటి రంగాతో అంబటికి పోలికా**

**- మంత్రి కొల్లు రవీంద్ర విమర్శలు**

**విజయవాడ,ఫిబ్రవరి2( వెలుతురు):**
ప్రజాగ్రహంతోనే వైసీపీ నేత అంబటి రాంబాబుపై దాడి జరిగిందని ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. భ్రష్టుపట్టిన వైసీపీపై రోజు రోజుకూ ప్రజల్లో వ్యతిరేక పెరుగుతోందన్నారు. ప్రజాగ్రహాన్ని తట్టుకోలేక కుల, మతాలను రెచ్చగొడుతున్నారని విమర్శించారు. వంగవీటి మోహన రంగాతో అంబటి రాంబాబును పోల్చడం సిగ్గుచేటని మండిపడ్డారు. ప్రజల కోసం నిలబడిన రంగా స్థాయి ఏమిటి..? రోడ్డుపక్కన అంబోతులా మాట్లాడే అంబటి రాంబాబు స్థాయి ఏమిటి అంటూ ÷ర్ అయ్యారు. ప్రజలు ఆగ్రహంతో అంబటిపై దాడి చేస్తే దాన్ని కులానికి రుద్దే



ప్రయత్నం చేయడం సిగ్గుచేటని మంత్రి విమర్శించారు.కులానికి అంటగట్టి రాజకీయ లబ్ది పొందే వైసీపీ కుటిల ప్రయత్నాలను ప్రజలు గమనించాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్‌లపై విమర్శలు చేసే అర్హత వైసీపీ నేతలకు లేదన్నారు. అంబటి రాంబాబును ప్రతి ఒక్కరూ చీదరించుకుంటున్నారని తెలిపారు. తాము చాలా సంయమనంతో ఉన్నామన్నారు. సభ్య సమాజం సిగ్గుపడేలా వైసీపీ నేతలు వ్యవహరిస్తున్నారని వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో అశాంతిని నిలపాలన్నదే లక్ష్యంగా జగన్ కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. ఈ కుట్రలను ప్రజలందరూ గమనించాలని మంత్రి కోరారు. పేదల బియ్యం బొక్కేసిన పేర్ని నాని సిగ్గు లేకుండా మాట్లాడుతున్నాడంటూ మంత్రి కొల్లు రవీంద్ర ÷ర్ అయ్యారు. సొంత భార్య పేరు మీద వ్యాపారం చేసి ఆమెను కేసులో ఇరికించిన వ్యక్తి పేర్ని నాని అంటూ విమర్శించారు. కల్తీ మద్యంతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడిన వ్యక్తి జోగి రమేష్ అని అన్నారు. 'నా బీసీలు అంటూ జోగి రమేశ్ మాట్లాడుతుండటం హాస్యాస్పదం. గత వైసీపీ ప్రభుత్వంలో బీసీలమైన మాపై దాడులు, అరెస్ట్‌లు జరిగినప్పుడు జోగి రమేశ్ ఏమయ్యారు.. ఏం మేం బీసీలం కాదా' అని ప్రశ్నించారు. రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్య రాకుండా చూస్తున్నామన్నారు. తప్పు చేసిన ప్రతి ఒక్క వైసీపీ నేతపై కేసులు పెట్టి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు.


Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com